REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 26-12-39 మంగళవారము MADRAS, TUESDAY DECEMBER 26, 1939 { No. 233

313816

ఆంధ్రుల అద్వితీయమగు
మ్యూచుయల్ భీమా సంస్థ
ఏజన్సీ ఆర్గనైజరు మరియు లోకలు, భీమా ఏజంటు కమీషనులకు కే. నాగేశ్వర రావుగారి
ఇండియన్ స్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
నందు చేరుడి.

THE JUPITER GENERAL INSURANCE CO., LTD.,
MADRAS BRANCH.

INVITES APPLICATIONS FROM Telugu Candidates for the post of a Branch Manager for our *LIFE BRANCH* to be opened at Bezwada early next year. Persons with insurance experience capable of giving guaranteed business with necessary educational qualifications only need apply.

All applications must be addressed to the BRANCH MANAGER, Jupiter General Insurance Co., Ltd., Madras, before the end of this month.

Selected candidates must undertake to meet us at Madras at their own cost for personal discussion.

ప్రకటన

మదరాసు కార్పొరేషన్

జనరలు స్టోర్సు

1940-వ సంవత్సరము ఏప్రిల్ 1-వ తేది నుండి ఒక సంవత్సరము కాలము ఈ దిగువ ఉదహరించిన సామానులు సప్లయి చేయుటకు టెండర్లు మదరాసు కార్పొరేషన్ కమీషనరుచే 1940-వ సంవత్సరము జనవరినెల 15-వ తేది సోమవారము మధ్యాహ్నము 3 గంటలవరకు తీసుకొనబడును.

సెక్షన్ "ఎ" 1. హార్డువేర్ ఇంజనీరింగు
2. పనిముట్లు, ఇంజనీరింగు.
3. చిల్లరవస్తువులు.
4. ద్రావకములు, నూనెలు.
5. పెయింట్సు, వార్నిషు మున్నగునవి.
6. సోపు మున్నగునవి.

సెక్షన్ "బి" 1. లోహములు.
2. కలప (శాసీనవి, కొయ్యనివి, ముడివి)
3. ఇంగ్లీషు సామాగ్రి.
4. చిల్లర సామాగ్రి.
5. కోల్ (బొగ్గు)

టెండరు డిపాజిటు రూ. 500/- లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి పదవ రసీదు ప్రతి టెండరుతోను పంపవలెను. రొక్కము లేక నోట్లు, లేక చెక్కులు తీసుకొనబడవు.

టెండరు అన్ని ఫారము, షెడ్యూలు, అగ్రిమెంటు మొదలగు 3 ప్రతులు కలిగిన సెట్టు 1-కి రూ 12/- లు చెల్లించి స్టోర్సు ఆఫీసరు ఇన్-చార్జి, టెనిలియర్ బోర్డు వీధి, మదరాసు నందు బడయవచ్చును.

కిప్పన్ బిల్డింగ్సు, 10-12-1939. } ఆర్. సుబ్బయ్య, కమీషనరు.

ఆర్థరసాయనశాల,
ముక్త్యాల
ఆయుర్వేదౌషధములనిలయము.

శ్రేష్ఠమైన గడియారము

క్రొత్త ఫ్యాన్సీలఆకారము రు 3/8
మాదిరి గడియారమును చూచి మోసపోకుడు. రు 9/- విలువగలిగి ప్రస్తుతము మాచే రు 3/8 కు మాత్రమే అమ్మబడుచున్నది. వేలకొలది మంది ఈ గడియారమును మెచ్చుకొనిరి. 3 సం॥ ల గ్యారంటీ. 3 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజీ ఉచితము.
MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane.
Calcutta 23.

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకమయినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లస్రావము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.
2 డబ్బీలు చాలును.
30 తులముల డబ్బి రు 1-4-0 వి. పి. 0-7-0
(1) వి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం .. పెరిదేపి - నెల్లూరుజిల్లా.

అమృతాంజనము వారి

తామరతైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, కోష, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

పాకెట్

40 నం॥

డబ్బీ

దంతచూర్ణము
పంట్ల పోటును వాపుట్టి పోటు దుర్గంధమును పారదోలి పంట్లను తెల్లబరుచుటకు తొలుగుగామంచిది.

"వసంత విహార్"
భోజనవసతి సదుపాయము లున్న హోటలు
262-277, వాల్‌టాక్సు రోడ్డు, మదరాసు.
గాలి ధారాళముగా రాదగిన గదులు, సంతృప్తిని కలిగించు భోజనము, సకాలపు ఆరోగ్యనియమముల ననుసరించు సౌకర్యములు. సెలవుదినములకు ఆదర్శప్రాయమైన నిలయము.
మా ఏజంట్లు రైలు బండ్లన్నిటివద్దకు హాజరగుదురు.
Telephone : 4292. Telegrams : VIHAR

~ ప్రమోద ~
తులం 1-కి రు 5-0-0
ఇది మూర్ఛకు మందు నెలకొకతులము పట్టును. 3 మాసములు తినవలయును. 15 దినములకే గుణమిచ్చును; కాబట్టి ది 30-1-1940 లోపు ఆరతులము, రు 2-0-0 కే పంపబడును. పథ్యము లేదు. పోస్టేజి ప్రత్యేకము.
కందాళ సుబ్బారాయుడు అండ్ సన్సు,
అమలాపురం, తూ॥ గో॥

ఆంధ్ర దినపత్రిక చందా
6 నెలలకు .. రు. 12-0-0
12 నెలలకు ... రు. 24-0-0
ఆంధ్ర వారపత్రిక
సం. చందా రూ. 4-0-0
సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు
ఆంధ్రపత్రికా కార్యాలయము,
నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

స్వదేశీ, రక్షణ, పదిలము, సేవకు మీరు కోరతగినది
దిజనరల్ అష్యూరెన్సు సొసైటీ
లిమిటెడ్.
THE GENERAL ASSURANGE SOCIETY LIMITED,
హెడ్ ఆఫీసు:-అజ్మీరు. స్థాపితము : 1907.
ప్రఖ్యాతిగాంచిన భారత జీవితభీమా సంస్థ.
ఆస్తులు - - - 92 లక్షలు మించినవి.
చెల్లించిన క్లెయిములు - 52 లక్షలు మించినవి.
అత్యధిక బోనసు
భీమాకు ఉత్తమమైనది ప్రాతినిధ్యము వహించి పనిచేయుటకు శ్రేష్ఠమైనది.
దయచేసి ఈ దిగువ యడ్రెసుకు వ్రాయుడు:—
బ్రహ్మదత్త, బి. ఎస్‌సి, ఎల్. ఎల్. బి., ఎఫ్. ఎస్. ఎస్. (లండన్),
జనరల్ మేనేజరు, అజ్మీర్.
లేక
యం. మాధవరావు, బి. ఎ., ఏజన్సీ మేనేజరు, దక్షిణ ఇండియా.
ఎస్. వెంకటరాం, ఎఫ్. సి. ఐ., ఎఫ్. కాం. ఎస్ సి. ఎ, బ్రాంచి మేనేజరు.
160, మౌంటు రోడ్డు, మదరాసు.
లేక
ఎస్. నారాయణరావు, ఆర్గనైజరు, కాలమ్మ కోవెలవీధి, బళ్లారి.
పి. వి. ఆచారి, బి. ఎ., బి. టి, ఆర్గనైజరు, లాంగ్ బజారు, కర్నూలు.
ఎస్. ఆర్. చెల్లకేరి, ఆర్గనైజింగు సెక్రటరీ, కొప్పికార్ రోడ్డు, హుబ్లీ.
బి. జె. ప్రసాదు, ఆర్గనైజింగు సెక్రటరీ, 324, ఆచారివీధి, నెల్లూరు.
జి. సత్యనారాయణ, చీఫ్ ఏజంటు, ఇన్నీస్ పేట, పైకోరోడ్డు, రాజమహేంద్రవరము.
కె. పెంటయ్య, చీఫ్ ఏజంటు, నెం. 8568, తేనూవీధి, సికిందరాబాదు, (డక్కన్).
బి. రామలింగం, ఆర్గనైజింగు సెక్రటరీ, బెజవాడ.
ఇండియా, బర్మాలో అంతటా బ్రాంచీలు మరియు ఏజన్సీలు గలవు.

శ్రీ దుర్గాకళామందిరము, బెజవాడ.
1939 సం॥ డిసంబరు నెల 22-వ తేది శుక్రవారం మొదలు
రాధా ఫిల్ము కంపెనీవారి తెలుగు టాకీ
పాండురంగ విఠల్
PANDURANGA VITTAL
శ్రీమాన్ విద్వాన్ పంచాంగం రామానుజాచారి, తుంగల చలపతిరావు, మద్దాలి శేషగిరిరావు, దొమ్మేటి సత్యనారాయణ, మాస్టర్ రాధాకృష్ణ, శ్రీమతి దాసరి కోటిరత్నం, కాంతామణి, డి. సత్యవతి, వగైరా.

1940 క్యాలెండరు - ఉచితము
రమణీయమైన లక్ష్మి రవివర్మ యొక్క
పటము కేరళ కాంబినేషన్ సోపు
కాండల్, వేస్ మరియు రోజ్ సబ్బు బిళ్లలు ఒక్కొక్కటి వంతున ఉన్న ఒక ప్యాకెటు కొనేవారికి ఉచితముగా యొసంగబడును.
వర్తకులందరివద్దను, మద్రాసు కాంగ్రెసు హౌస్ నందలి అఖిలభారత ఖాదీ & స్వదేశీ ప్రదర్శనమునందును దొరకును.
కొంతకాలమువరకు మాత్రమే ఈ మాదిరి యొసంగబడును.
కేరళ సోపు ఇన్‌స్టిట్యూటు, కాలికట్,
KERALA SOAP INSTITUTE, CALICUT.

ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
THE ASIATIC GOVERNMENT SECURITY LIFE ASSURANCE Co. Ltd.,
హెడ్ ఆఫీసు : బెంగుళూరు సిటి.
ముఖ్యాంశములు
తక్కువప్రీమియం రేట్లు
క్లెయిముల శీఘ్రపరిష్కారము
దయాదాక్షిణ్యములతో కూడిన ఆదరణ.
భీమా చేసినను ప్రతినిధిగా పని చేసినను } ఎక్కువగా లాభించును.
మరిమరకు దయచేసి వ్రాయుడు :—
హెడ్ ఆఫీసు : "ఏషియాటిక్ బిల్డింగ్సు" బెంగుళూరు సిటి.
మదరాసు బ్రాంచి : 30, మౌంటు రోడ్డు, మదరాసు.
ఇన్‌స్పెక్టరేటు : గాంధినగర్, బెజవాడ.

రూ. 150 బహుమతి
యోగిరాజ కవచము
మీరు కోరిన స్త్రీ గాని లేక పురుషుడు గాని మీ పట్ల ఎంతో కృతజ్ఞ భావముతో మెలంగుచుండినను దీనిని ధరించిన పక్షమున మీ స్వాధీనుడుగా మిమ్ము ప్రేమించి మీదరి చేరెదరు. ఖరీదు రాగిది రూ 1-14-0; వెండిది రూ 2-12-0; బంగారపుది రూ 6-10-0.
లక్ష్మీ యంత్రము:-దీనిని ధరించినవారికి గ్రహదోషములు తొలగిపోవును. కొలువు, వ్యాపారము, పరీక్ష, దానాలు, లాటరీలు, పోటీలు మున్నగు వాటిలో విజయము కలుగును. ఖరీదు రాగిది రూ 1-14-0; వెండిది రూ 2-12-0; బంగారపుది రూ 7-10-0. ప్రయోజనము తీసుకొన్నచో ఖరీదు వాపసు చేయుటే కాకుండా రూ 150 బహుమతి గూడ యొసంగబడును.
AMERICAN MESMERISM HOUSE, Post Box No. 27
(A. P. M.) AMRITSAR.....India.

కావలెను
పట్టుబట్టలు, చీరెలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చు మాకేయివ్వబడును. పెద్దవారికి అడ్వాన్సు ఇచ్చబడును అవసరము లేదు. వివరములకు తపాలా కార్డుపై వివరములు, కాంపిల్సు పంపబడును.
Alfred Palace, Ludhiana

విద్యార్థి పరీక్షలో గెల్చును
సర్వజనికి సుఖప్రదము! కోర్కె లీడేర్చు రామాయణసుందర కాండకథగల "అశోకవనము" (పాపులలో! 8 అ) గానము చేయుచుండుడు. (రామచంద్ర కవితా కుటీరము, బ్రాడీపేట, గుంటూరు.

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్
ఈ దిగువ వడ్డీ రేట్లకు ఫిక్సెడ్ డిపాజిట్లు అంగీకరించబడును.
ఒక సంవత్సరము 2½% సం॥ 1-కి
రెండు సం॥లు 3% సం॥ 1-కి
సంవత్సరమునకు లోబడిన కాల పరిమితికి కూడ డిపాజిట్లు అంగీకరించబడును. వడ్డీ రేట్ల విషయమై వ్రాసి తెలిసికొనగలరు.

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశిక హితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన శ్లేషలు కాగితములమీదముచ్చటగా ముద్రింపబడియున్నది. 560పుటల గ్రంథము. ఖద్దరుగుడ్డలైందు గీతాధ్యయనము చేయువారికి మహోపకరమైన పుస్తకము.
వెల ఒకరూపాయ మాత్రమే.
కాపీలు మాపేరు కాగితాలవద్ద దొరకును.
వలయువారు— మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

రైళ్లరాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు		రాకలు వేళ	పోకలు వేళ
కలకత్తా మెయిలు	రా.	7 45	ఉ. 8 0
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ.	8 0	రా. 6 40
బారీ ప్యాసింజరు	రా.	8 25	ఉ. 10 40
కావలి ప్యాసింజరు	మ.	12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా.	4 55	ఉ. 5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 40	సా. 5 25
రాయపూరు ప్యాసింజరు	ఉ.	9 25	సా. 8 35
గుడివాడ ప్యాసింజరు		—	ఉ. 9 40
కడపటి ప్యాసింజరు			రా. 9 30
బెంగుళూరు మెయిలు	రా.	9 30	ఉ. 8 10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ. 2 10
బెంగుళూరు ప్యాసింజరు	ఉ.	6 25	రా. 8 5
బెంగుళూరు ప్యాసింజరు	రా.	9 40	ఉ. 5 8
తోరూర్పేట ప్యాసింజరు	మ.	12 50	మ. 2
కొట్పాడి ప్యాసింజరు	సా.	5 30	—
ఆర్కోణం ప్యాసింజరు	సా.	6 25	—

ఆర్. పి. రైల్వే (సెంట్రలు)

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	6 5	ఉ. 7 25
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	7 5	ఉ. 8 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా.	9 0	ఉ. 6 30
మినోకాట ప్యాసింజరు	ఉ.	7 30	రా. 7 5
కడలూరు ప్యాసింజరు	మ.	3 45	ఉ. 11 5
తిరుచినాపల్లి ఫాస్ట్ ప్యా॥	రా.	9 40	ఉ. 6 5
తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా.	10 15	ఉ. —
తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥	—	—	మ. 2 55

(కార్డులైను మీదుగ)

తిరుపతి ఎక్స్‌ప్రెస్	రా.	8 15	ఉ. 7 5
గుడివాడ ఫా॥ ప్యా॥	ఉ.	11 35	మ. —
,, (నెం 25) ,,		—	ఉ. 7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కాకినాడ ప్యాసింజరు	ఉ.	6 17	ఉ. 9 35
,, ,,	మ.	1 30	సా. 1 31
,, ,,	సా.	5 56	రా. 8 44

ఆంధ్రదేశవార్తలు

బాపట్ల

ఫార్వర్డ్బ్లాకు ప్రచారం

(స్వకీయవిలేఖరి)

బాపట్ల, డిశంబరు 24:—

నిన్న సాయంకాలము గాంధిచౌకునందు శ్రీ డాక్టరు చంద్రమౌళి రామారావుగారి అధ్యక్షతన క్రింద బహిరంగసభ జరుపబడెను. అఖిలభారత ఫార్వర్డ్బ్లాకు కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగురించి ముచ్చటించిరి.

బాపట్ల ఫార్వర్డుబ్లాకువారు శ్రీ అన్నపూర్ణయ్యగారికి వినతిపత్రమును సమర్పించిరి.

గుడివాడ

సంస్కృత పాఠశాల

(స్వకీయవిలేఖరి)

గుడివాడ, డిసెంబరు 22:—

కృష్ణాజిల్లా జడ్జి శ్రీ టి. యస్. రామచంద్రన్. ఎం. ఏ., బి. యల్. యస్. గారిచే యీ సాయంకాలము స్థానిక దేవరకొండ నాగన్న సత్రములో నూతన సంస్కృత పాఠశాలకు ప్రారంభోత్సవమును గావింపబడెను.

వీడుకోలు విందు

మ్యూనిసిపల్ కమిషనరు శ్రీ యస్ కృష్ణయ్య చెట్టి బి. ఏ. బి. యల్., గారు యిచ్చబడుండి సెలవుపై వెళలుచున్న సందర్భమున గౌరీ శంకర సినిమా హాలునందు వీడుకోలు విందు ఏర్పాటు జేయబడెను. సభకు శ్రీ శివలెంక పున్నయ్య పంతులు బి. ఏ. గారు అధ్యక్షత వహించిరి.

భేజవాడ

మునిసిపల్ మీటింగు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, డిసెంబరు 23:—

బెజవాడ మునిసిపల్ కౌన్సిలువారి సమావేశము మునిసిపల్ ఆఫీసునందు చైర్ మెన్ సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను అత్యవసరసమావేశము జరిపి అందు మునిసిపల్ మార్కెట్టు మూడు సంవత్సరములకు కొట్టు అద్దెకు ఈయవలెనని బాని మరతుల అంగీకరించుటయా ఎలక్ట్రిసిటీగురించిన విషయములు కొన్ని పరిష్కరించిరి.

విషాదమరణము

బెజవాడలో శంకరవిలాస్ అను కాఫీహోటలులో పనిచేయు యం. బాలకృష్ణ మొదలియారు అను 20 సం॥ల కుర్రవాడు కృష్ణాబ్రిడ్జివద్ద ఒక చెట్టున వేళ్లాడియబడియుండెను. పోలీసువారి పంచాయతీ అప్పుడు జేబులో ఒక వుత్తరం కనబడెను. అందు తాను ఆత్మహత్య చేసుకున్నానియు తిన్న ఎవరు చంపలేదని వ్రాయబడియున్నట్లు తెలియుచున్నది. శవము పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంటు ఆసుపత్రికి పంపబడెను.

చిత్తూరు

నూగురువారిపల్లి గ్రామనిర్మాణ సంఘము

చిత్తూరు, డిసెంబరు 24:—

చిత్తూరు తాలూకాలో నిర్మాణ కార్యముల జరుపు గ్రామములలో నొకటియగు నూగులవారిపల్లి గ్రామమున జిల్లాబోర్డు వారిచే స్థాపింపబడిన పాఠశాలా ప్రారంభోత్సవమును నిన్నటిదినము శ్రీ సి. ఆర్ వార్ధసారథి అయ్యంగారువారి యాజమాన్యమున జిల్లాకలెక్టర్ బహద్దూర్ హుస్సేన్ బహదూర్ గారు జరిపిరి. అప్పుడనేకులు వచ్చియుండిరి.

కాంగ్రెస్ నిర్మాణకార్య ప్రచారము

21-12-39 తేదినాడు శ్రీ ఎస్. ఎస్. పరగారి గారు జిల్లాకాంగ్రెస్ సంఘ కట్టడమున కాంగ్రెస్ మంత్రివర్గముల రాజీనామాలను సమర్థించు నిష్పటి పరిస్థితులలో మూలపడకుట మున్నగు నిర్మాణ కార్యములను ప్రజలు పూనుకొని జేయుటయే ముఖ్యమని చెప్పిరి.

పైనియమములనుగూర్చి శ్రీ వేంకటప్పగారున్ను మాట్లాడిరి.

విమోచనదినము

మొన్నటిరోజు చిత్తూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. నారాయణరెడ్డిగారి యధ్యక్షతక్రింద పైయుత్సవము జరిగెను. జనాబ్ అబ్దుల్ జబ్బార్ గారు ఉపన్యసించిరి.

(స్వ. వి.)

శ్రీకాకుళం

డాక్టరు నిడమర్తి ఈశ్వరప్పపంతులుగారి రిటైర్ మెంటు.

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, డిసెంబరు 22:—

నిన్న సాయంత్రము మ్యూనిసిపల్ హైస్కూలునందు హైస్కూలు పైతరగతుల యుపాధ్యాయులు బ్రహ్మశ్రీ నిడమర్తి ఈశ్వరప్పపంతులు బి. ఏ. గారు తమ పదవినుండి విరమించు సందర్భమున వీడ్కోలుసభ జరిగెను.

28 సం॥ రములు క్రిందట యీహైస్కూలులో ప్రధానోపాధ్యాయులుగా రిటైరుయైన శ్రీ గైనేటి సుందరరావు నాయుడు బి. ఏ గారధ్యక్షత వహించిరి.

హైస్కూలు యుపాధ్యాయ సంఘమువారి యొక వీడ్కోలు పత్రమును, విద్యార్థిసంఘము వారొక వీడ్కోలుపత్రమును సమర్పించిరి. శ్రీ కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి భగవద్గీతను, వెంకిపల్లెరము కామరాజు పంతులుగారికి యిచ్చిరి. ప్రశంసోపన్యాసములతో ఈశ్వరప్పగారు తమ ప్రత్యుత్తర మిచ్చిరి.

రాజమహేంద్రవరం

క్రిస్టమస్ పండుగ

డిశంబరు 23:—

క్రిస్టమస్ పండుగ సందర్భమున యీనెల 20 వ తేదీని మిషన్ రీడింగు రూములో బహిరంగసభ జరిగెను. రివరెండు పార్. హెచ్ హ్లేన్ గారు క్రిస్టమస్ పండుగ సందేశమును గురించి ముచ్చటించిరి. డాక్టరు శ్రీ యస్. పేటరు గారే సభాధ్యక్షత వహించిరి. సభానంతరము ఏసుక్రీస్తు జీవితమును గురించి సినిమా చూపించిరి. రాత్రి 7½ గంటలకు మిషన్ రీడింగు రూములో రివరెండు యం. ఎల్ డోల్ బీరు గారు వి. యస్. పాలువారామణిగారు గారు విందుచేసిరి. విందులో అన్నీకులములవారు, మతములవారు రెండు వందలమందికి పైబడి పాల్గొనిరి.

ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు విరాళము:- ధనిశేశ్వరము వాస్తవ్యులు శ్రీ పెండ్యాల సుబ్బరామయ్య బి. ఏ. బి. యల్. గారు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు రెండువేల రూపాయలను ఎండోమెంటు క్రిందనిచ్చిరి. మొదటి పర్యాయము బి. ఏ. పరీక్షలో కృతార్థుడై పార్టు 2 తెలుగులో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థికి 1 వ్రద్దినుండి బంగారుపతకము నొసంగవలసినదిగా శ్రీ సుందరరామయ్యగారు ఆంధ్ర విశ్వవిద్యాలయమును కోరిరి.

విశాఖపట్టణము

క్షయనివారణసంఘసమావేశము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్టణం, డిసెంబరు 22:—

నిన్నటిదినం సాయంకాలం పురపాలకసంఘ భవనములో జిల్లాకలెక్టరు శ్రీ. హెచ్. మాక్గాయు, ఎ॥ సైక్యారు, సి. ఐ. ఇ; ఐ సి. యస్, గారి అధ్యక్షతను, వాత్తేరు ట్యూబరు క్లోసిసు అసోసియేషనువారి సమావేశము జరిగినది. డా॥ ఫ్రిమోపిటు మొల్లరుగారి మధ్య విశాఖపట్నము సందర్శించిన సందర్భములో పంపిన నివేదిక డా॥ ఆర్. విశ్వనాథముగారు చదివిరి. క్షయ రోగ నివారణకు వారు సూచించిన విధానము చర్చింపబడెను. కె. జి. హాస్పిటలులోని ట్యూబరక్యులోసిసు క్లినిక్కును విశాలపర్చుటకు, పురపాలకసంఘము తమ భాగ్యతల గమనించి అవసరమయి సహాయము చేయవలెనని కోరబడెను. డా॥ విశ్వనాథంగారు, ట్యూబరక్యులోసిసుకు సంబంధించి నంతవరకు, ఉచితసలహాలనొసగి స్టీటుమెంటు నిచ్చుట కొరకు యిన్సూరెన్సువిధానమును సూచించిరి. మ్యునిసిపాల్టీలో గల యిన్సూరెన్సు విధానముపొందిన యెల్లరును ఉచితవైద్యసహాయమును పొందుటయేగాక అవసరమైన పరీక్షలు జరుపబడి, వ్యాధిప్రారంభదిశలోనుండ నివారణోపాయములు జరుగ నవకాశముండునని తెల్పిరి.

వారి తరులలో స్థాపింపబడు క్షయనివారణాసుపత్రికి కనుపాయార్థమై ట్రస్టు ఫండ్సునుంచి 5 వేల రూపాయలను విరాళముగ ట్రస్టీలయిచ్చి, ఒక వార్డు నిర్మింప కోరిరి. అసోసియేషనువారు కృతజ్ఞతతో విరాళమును స్వీకరించి, యితర జిల్లాలవారుకూడి తమదాతృత్వము కనపరుపగోరిరి. మెడికలు కళాశాల ఉనికినిబట్టి యీ యొక ప్రాముఖ్యపోషణ కేంద్రమగుటచే, ప్రభుత్వమువారు యీక్షయనివారణాలయమును ఆదర్శవంతమైనదిగ చేయవలెననియు, సదరాయము కనబడినగాని త్రాసడు మాన్పట సాధ్యంకాదనియు తెలిపిరి. ప్రస్తుత యుద్ధ పరిస్థితులను వివరించి తెలిపిరి. హిందూ ముస్లిము సభ్యులనగూర్చి మాట్లాడుచు చదువుకొని నిరుద్యోగులై ఉద్యోగాలకోసరం ప్రాకులాడుచూరే పట్టణాలలో హిందూ ముస్లిం గొడవలేని ప్రజలకు దేశానికి మోసముచేస్తున్నారనియు ఆర్థిక సంఖ్యాసంగ ముస్లిములు పల్లెలలోనే ఉన్నను హిందువులుకాని, ముస్లిములుకాని ఎంతమాత్రము గొడవలు పడరనియు ఖచ్చితంగా తెలిపిరి. ప్రస్తుతం అన్నివస్తువులు ఖరీదులు అధికంగా పెరిగియుండుటవలన దీనదైతులు విదేశమిల్లు బట్టలుగాని, నిత్యజీవనానికి అత్యావశ్యకముకాని వస్తువులుకాని ప్రస్తుతము కొనకుండుట మంచిదనిరి. (స్వ. వి.)

పెనుకొండ

యువజన సంఘము

పెనుకొండ, డిశంబరు 23:—

ఈ యూరియందొక యువజనసంఘము ఏర్పరుపబడినది. పైసంఘమునకు శ్రీ బి. విజయరావు ప్రసిడెంటుగను, శ్రీ యం. అనంతనారాయణ శాస్త్రి బి. ఎ. శ్రేకటరీగను, శ్రీ కే. నాగయ్య కోశాధికారిగను మరి నలుగురు సభ్యులు యొక కార్యనిర్వాహకసంఘమును ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

పైసంఘముయొక్క ప్రారంభోత్సవము నిన్నటిదినము యీయూరి టౌనుపుర శ్రీ డి. సాంబశివరావు బి. ఎ. గారి అధ్యక్షతను జరిగెను. శ్రీ జి. జానకిరామశర్మ బి. ఎ. బి. యల్. గారు ప్రారంభోత్సవము జరిపిరి.

ఉద్యోగుల మార్పు

ఈయూరి డిస్ట్రిక్టు మునిసిఫ్ శ్రీ డి. ఆర్. వెంకటేశ్వర్లు బి ఎ. యం. యల్. గారిని భీమవరం డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టుకు మార్చినందున, మంగళూరుజిల్లా కుందాపురం డిస్ట్రిక్టు మునిసిఫ్ శ్రీ కె. ఆర్. కృష్ణమ్యశెట్టి బి. ఎ బి. యల్. గారు వచ్చి నిన్నటిదినము ఛార్జు పుచ్చుకొనిరి. (స్వ. వి.)

తిరుపతి

మునిసిపల్ మీటింగు

తిరుపతి, డిశంబరు 24:—

మొన్నటిరోజున తిరుపతి మునిసిపల్ కౌన్సిలు మీటింగు జరిగినది. వైస్ చేర్మెన్ శ్రీ యం. శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షత వహించిరి. ఆజెండాలోని విషయములను ప్రారంభించుటకు పూర్వము శ్రీ యం. కే శ్రీనివాసశేషర్ మునిసిపల్ కమిషనరు కౌన్సిలువారి తీర్మానములు అనేకములను అమలులో పెట్టలేదు గాన ఈ మీటింగును అజ్ఞప్తి చేయవలసినదని ఒక తీర్మానమును వుపపాదించిరి. శ్రీ సి. యస్. వీరాస్వామి నాయుడుగారు బలపరిచిరి. మునిసిపల్ కమిషనరు శ్రీ జి. పుణ్యకోటి మొదలియార్ గారు ఏయే తీర్మానములను అమలులో పెట్టలేదో తెలిపిన, సమాధానములు తెలుపులాగు తెలిపిరి. తాను ఏగురుద్దేశ్యముతోను కౌన్సిలువారి తీర్మానములను నిరాకరించలేదనిరి. ఉపపాదకులు అభినందనలు, కొన్నింటిని వివరించి తెలిపిరి. కమిషనరుగారు యిచ్చినసమాధానములు ప్రత్యుత్తరములు కౌన్సిలువారిని తృప్తిపరచనందున అసంతీర్మానము ఓటుకు పెట్టబడగా, మెజారిటీవలన వాయిదా వేయబడినది. ఈ మీటింగునకు ఎలిమెంటరీ ఎడుకేషన్ బడ్జెట్టు చర్చకు తేబడినది. యింకా కొన్ని విషయములున్ను చర్చకు తేబడినవి. అన్నీ వాయిదావేయబడినవి. కమిషనరుగారి పరిపాలన బాగులేదని కౌన్సిలర్లు తీవ్రముగమాట్లాడిరి.

(స్వ. వి.)

హిందూపురం

శ్రీ కల్లూరు సుబ్బారావుగారి ఉపన్యాసము-పన్నులు సమర్థించుట

హిందూపురం, డిసెంబరు 21:—

నిన్నటిరోజు రాత్రి 8 గంటలకు శ్రీ. పి. నరసారెడ్డి (పంచాయతిబోర్డు ప్రెసిడెంటు)గారి అధ్యక్షతక్రింద పరిగిలో తాలూకా కాంగ్రెసువారిచే ఒకబహిరంగసభ ఏర్పరుపబడెను. శ్రీ కల్లూరు సుబ్బరావుగారు ఉపన్యసించుచు ప్రస్తుతము భారతరాజకీయ స్థితిగతులనుసరించి శాసనసభ్యుల బాధ్యతను వివరంగా తెలిపిరి. కాంగ్రెసు ఓట్లపై తాము శాసనసభ్యులగ నున్నందుకు ప్రజలకు తాము అనుకొన్నంత సౌకర్యములు కలుగజేయజాలకపోతున్నా మనియు, ఈ లక్ష్యాన్ని వనస్సులో నుంచుకొని కాంగ్రెసు మంత్రులుకూడా తమకు ప్రజాసౌకర్యాలు గలుగజేయడానికిగల అధికారాలు ప్రభుత్వమువారు యివ్వలేదను కారణముచేతనే తమపదవులకు రాజీనామా లిచ్చారన్నారు. ఉపన్యాసకులు కాంగ్రెసు మంత్రులువేసిన పన్నులనుగురించి అతియుక్తియుక్తంగా సమర్థించుచు ఒక్కకల్లుదుకాణాలు ఎత్తివేయడంవల్ల ప్రభుత్వానికి వచ్చు లోటును పూడ్చడానికి మాత్రమే ఈ పన్నులు వేసినారనియు, కల్లుదుకాణాలు అన్నిజిల్లాల్లోను ఎత్తివేయు నిబంధనతోనే ఈ పన్నులు వేసినారనియు, కాంగ్రెసువారు మరల మంత్రిపదవులు తీసుకొన్నా, తీసుకోకపోయినా ప్రభుత్వమువారు రేపటి సంవత్సరం తప్పక అనంతపురం జిల్లాలో అంతటా కల్లుదుకాణాలు తీసివేయుదురనియు అంతలో ప్రజలు అధైర్యపడరాదనియు వివరించిరి కాంగ్రెసువారువేసిన పన్నులు క్రమంగా వసూలు కావడంలేదనియు, హిందూపురం మొదలుచోట్ల పరియగు లెక్కలు వర్తకులు చూపక ప్రభుత్వానికి మోసము జరుగుచున్నట్లు తమకు అనేకవిధాల తెలియవచ్చినదనియు, సరియగు ఆదాయము కనబడినగాని త్రాసడు మాన్పట సాధ్యంకాదనియు తెలిపిరి. ప్రస్తుత యుద్ధ పరిస్థితులను వివరించి తెలిపిరి. హిందూ ముస్లిము సభ్యులనగూర్చి మాట్లాడుచు చదువుకొని నిరుద్యోగులై ఉద్యోగాలకోసరం ప్రాకులాడుచూరే పట్టణాలలో హిందూ ముస్లిం గొడవలేని ప్రజలకు దేశానికి మోసముచేస్తున్నారనియు ఆర్థిక సంఖ్యాసంగ ముస్లిములు పల్లెలలోనే ఉన్నను హిందువులుకాని, ముస్లిములుకాని ఎంతమాత్రము గొడవలు పడరనియు ఖచ్చితంగా తెలిపిరి. ప్రస్తుతం అన్నివస్తువులు ఖరీదులు అధికంగా పెరిగియుండుటవలన దీనదైతులు విదేశమిల్లు బట్టలుగాని, నిత్యజీవనానికి అత్యావశ్యకముకాని వస్తువులుకాని ప్రస్తుతము కొనకుండుట మంచిదనిరి. (స్వ. వి.)

కడప మ్యునిసిపాలిటీ

తెలుగు భాష ద్వారా హైస్కూలులో విద్యగఱపుట వలదని తీర్మానించుట

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

కడప, డిశంబరు 22:—

నిన్న సాయంకాలము మునిసిపల్ సమావేశ భవనములో చేర్ మెన్ గారయిన శ్రీ పుల్లసూర నేమయ్య శ్రేష్టిగారి అధ్యక్షత క్రింద కూడిన మునిసిపల్ సమావేశములో స్థానిక హైస్కూలులో రాబోవు సంవత్సరము నుండి తెలుగులో అన్ని విషయములను బోధించు విషయమై చర్చింపబడెను. 91 మహమ్మదీయ విద్యార్థులు ఉన్నారనియు, అందులో 40 మంది విద్యార్థులు మాతృభాష క్రింద తెలుగు చదువుచున్నారనియు 21 విద్యార్థులు ఉరుదు భాష చదువుచున్నారనియు, నూతనముగా ఈ సంవత్సరం నాల్గవఫారములో చేరిన 12 మంది విద్యార్థులకు తెలుగనుగాదనియు, అందువల్ల తెలుగులోనే అన్ని విషయములను బోధించుట వలదని ఆస్కూలు హెడ్ మాస్టరుగారయిన మిస్టర్ బయ్యద్ అనురూన్ గారు యొసగిన సలహాపై మునిసిపల్ కౌన్సిలువారు తెలుగులో ఇతర విషయములను బోధించుటకన్న ప్రస్తుతము బోధించురీతి ఆంగ్ల భాషలోనే బోధించవలరాదని తీర్మానింపబడెను

మునిసిపాలిటీలో వివిధ శాఖలలో పనిచేయు సిబ్బంది యొక్కయు వారి వేతనములు హోదాలను గురించి ఒక నియమమును సూచింపుచూ పంపిన మునిసిపల్ ఇన్స్పెక్టరుగారి సలహాను కౌన్సిలువారు అంగీకరించుచూ మునిసిపల్ కమిషనరుగారు సూచించిన విధముగ ఇద్దరు అప్పుడు గ్రేడు సహస్తాలు కావలయునని కోరబడెను.

మునిసిపల్ బ్యాంచి కెకంబరీ స్కూలులో మొదట హుదూద తిరగకుండ తొలగింపవలయునని ప్రభుత్వమువారు గావించిన సూచనను చర్చించి, ఆయూడు తిరగకుండ తొలగింపకూడదని తీర్మానించిరి

కడపజిల్లా మేజస్ట్రేటుగారి సలహా ననుసరించి, వ్యభిచార నిరోధాల చట్టము కడప మునిసిపల్ ఆవరణములో వర్తింపజేయవలయునని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానింపబడెను.

పెన్నారు నీటి పన్ను సీక్కువకైరు 82200 కాన్సిలువారు మంజూరుచేసి పనిని త్వరలో జరుపు కై ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారి స్వాధీనము చేయబడెను

సౌత్ యిండియన్ పార్టుహాండు కాన్ఫరెన్సు

నెల్లూరులో జరుగుట

నెల్లూరు, డిసెంబరు 25:—

దక్షిణయిండియా పార్టుహాండు మహాసభ నెల్లూరులో నేడు (25-12-39) శ్రీ గౌ॥ రామదాసు పంతులు గారి అధ్యక్షతక్రింద జరిగినది. ప్రథమమున దైవప్రార్థనతో సభప్రారంభమైనది. సభకు అనేకప్రాంతములనుండి పార్టుహాండు తెలిసినవారు వచ్చియుండిరి. రావుబహదూరు, అమంచర్ల సుబ్బకృష్ణరావుపంతులుగారు ఆహ్వాన సంఘాధ్యక్షు ఉపన్యాసము చదివిరి. శ్రీయుత యస్ శ్రీనివాస అయ్యంగారు ఆ సభను ప్రారంభించిరి

శ్రీయుత గౌ॥ రామదాసు పంతులుగారిని అధ్యక్షస్థానము నలంకరించవలసినదిగా శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఉపపాదించుచు, నొప్పదేశీయనాయకులు వచ్చియుండిరి. వీరి ఉపన్యాసములలో ఒకరు దక్షిణదేశమునకును ఒకరు ఉత్తరదేశమున నొప్పు ఘనతకు వచ్చియుండినవారు. వీరి సమక్షమున ఈ సభ ఆంధ్రదేశములో జరుగుట మనభాగ్యము. అధ్యక్షుని అంగీకరించినారు. కావున రామదాసు పంతులుగారిని అధ్యక్షస్థానమునంగీకరించవలసినదిగా ప్రార్థించుచున్నాను. అని చెప్పిరి.

శ్రీమాన్ వెంకటరామన్ గారు బలపరిచిరి. అధ్యక్షుడు అధ్యక్షోపన్యాసము చదివిరి. (ఈ ఉపన్యాసము నిన్న ప్రచురింపబడినది.

(స్వ. వి.)

తిరుపతి ప్రాచ్యవిద్యాలయము

తిరుపతి ప్రాచ్య విద్యాలయము యేర్పడిన దానాగా ఆంధ్రదేశమున తీవ్రమగు సంచలన మేర్పడుట యెల్లరకు తెలిసిన విషయమే. దాని విషయమై ఆంధ్ర జిల్లాలలో అనేక కరపత్రములు బయలుదేరి మనుల కలవరపెట్టియున్నవి యీ సందర్భమున గుంటూరు మహాసభయు నొకతీర్మానము గావించియుండెను. స్థాయి సంఘ భేదాలు శ్రీ యస్ రామకృష్ణారెడ్డి (నీవ్వరు) శ్రీ కె వరదాచార్యులుగారు, శ్రీ నడిపల్లి వేంకటలక్ష్మీనరసింహరావుపంతులుగారు చేర్చి ఇందలి నిజానిజముల విచారణ సల్పి రిపోర్టు యూనివర్శిటీకు ఉపసంఘము నియమింపబడియుండెను.

ఈ ఉపసంఘమువారు త్వరలో ప్రారంభించనున్నారు వీరికి విచారణకు గ్రాతపతికలు కరపత్రములకై తమకు తెలియవచ్చిన సంగతులను లైనంతి దృష్టాంతి ప్రాంతాలకు గా మాకాగ్రాలయమునకు తెలియపరచుచూ ఈ సంఘమువారి యెదుట సంచరుము గావున అట్టి సంగతులు వివరముగా ఆంధ్రదేశీయుల కందరికి తెలియచేయుచున్నాము. పత్రికా సంపాదకులును తామూ విషయమై యీ వలలో తమ పత్రికలలో సంపాదకీయము గ్రాసి ట్టియు విలేఖరులనియుండి ప్రచురించి ట్టియు వ్యాసములనుకూడా పంపప్రార్థకులు

రా. వెంకటప్ప.

అర్జునైజరు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం

కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు

కార్యదర్శి జిల్లా కాంగ్రెసు సంఘములకు పంపిన ప్రకటనలం దీక్రిందియంశములు గలవు:—

కాంగ్రెసు ప్రతినిధుల యెన్నికలు జరుపుటకు కార్యక్రమ మిట్లు నిర్ణయించబడినది.

1. నామినేషనులు 1-1-1940
2 పరిశీలనప్రకటన 2-1-40
3. ఉపసంహరించుకొనుట 5-1-40
4. స్థిరజాబితాప్రకటన 6-1-40
5. ఎన్నికలు 21-1-40

పంచాయతీలు

పంచాయతీలను కాంగ్రెసు వశపరచుకొనుట లాభదాయకమని ఆయా జిల్లా కాంగ్రెసు కార్యసంఘములవారు తలచినచో కాంగ్రెసు పేరున పోటీ చేయుటకు సంపూర్ణాధికారము లిచ్చుచూ లోగడ 3-6-38 న ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమువారిచే తీర్మానించబడినది.

అప్పటినుండి మారిన పరిస్థితులను గమనించి రాష్ట్ర కార్యసంఘమువారు బాపట్లలో 16-12-39 న నిట్లు తీర్మానించియున్నారు:-

"16. ముందునుండి పంచాయతీ బోర్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను పెట్టునందు ఆయా పంచాయతీ బోర్డు పరిస్థితులనుగూర్చి ముందుగ రాష్ట్ర కార్యసంఘమునకు తెల్పి వారి ఆమోదము పొందినతర్వాతనే అట్టి ఎన్నికలలో పాల్గొనుటనుగూర్చి తగిన యేర్పాటును చేయవలసియుండునని జిల్లా కాంగ్రెసు సంఘములకు తెలుపుటయైనది. ఈ విషయమై యీవరకు చేయబడిన తీర్మానములు యిందుతో రద్దగును"

18 వ ఆంధ్ర రాష్ట్రీయమహాసభ

ఈ మహాసభ సభ్యులు గోదావరిజిల్లా ఏలూరు పట్నంలో జనవరి 9,10వ తేదీలలో జరుపబడును. 10-2-39 తేదీగల 97 వ సర్క్యులరు ననుసరించి అన్ని జిల్లా కాంగ్రెసు సంఘములవారును తమ సాధారణ సమావేశములో మహాసభాధ్యక్షుని నెన్నుకొనవలెను. సాధారణసమావేశము ఏ రోజున ఎచట జరిగినది, ఎవరు యెన్నుకొనబడినది; పోటీయున్నచో యెవరెవరికి యెన్నెన్ని ఓట్లు వచ్చినవి, జిల్లా సంఘములవారు తెలుపవలెను. ఈ యెన్నిక ఈ నెలాఖరులోగా జరుగవలసియున్నది

3. మహాసభకు ప్రతి ప్రాథమిక కాంగ్రెసు సంఘము, ముగ్గురు ప్రతినిధులను యెన్నుకొనవచ్చును. ప్రాథమిక సంఘ సభ్యులు సమావేశమగుటకు వీలులేనపుడు ఆయా కార్యనిర్వాహక వర్గములవారు ప్రతినిధులను యెన్నుకొనవచ్చును. ఈ విధముగా అన్ని జిల్లా సంఘములవారును గ్రామ, పట్టణ డివిజన్ల్, పట్టణ సంఘములచే ప్రతినిధుల యెన్నికలు వెంటనే జరిపించి అట్లు యెన్నుకొనబడినవారి పూర్తి పేర్లు చిరునామాలతో ఒక పట్టీని ఈ ఆఫీసునకును ఒక నకలును 18 వ ఆంధ్ర రాష్ట్రీయ మహాసభా ఆహ్వాన సంఘాధ్యక్షుని (ఏలూరు) కును పంపవలెను.

4. ఎన్నుకొనబడిన ప్రతినిధినుండియు ఒక రూపాయరుసుము వసూలుచేసి ఏలూరులో గల ఆహ్వాన సంఘాధ్యక్షునికి చెల్లించి రసీదు పంపవలెను.

5. కాలవ్యవధి తక్కువగా నున్న కారణముచే ఎంతిమాత్రమును ఆలస్యముచేయక ప్రతినిధుల యెన్నికలు వెంటనే జరిపించవలెను

6. తాలూకా సంఘ, పట్టణ సంయుక్త సంఘములకు ప్రతినిధులను యెన్నుకొను హక్కు లేదు.

గ్రామోద్ధరణ

1. గ్రామములను స్వయంపంపూర్ణముగ జేసి గ్రామోద్ధరణ కార్యక్రమమును ఉదాహరణ పూర్వకముగ జరుపగలందులకు రాష్ట్ర కార్యసంఘమువారు 16-12-39 న బాపట్లలో 26 తీర్మానముల ద్వారా ఈ ఉపసంఘమును నియమించియున్నారు.

1. టంగుటూరి ప్రకాశం పంతులుగారు.
2 బెజవాడ గోపాలరెడ్డిగారు.
3. మూగంటి బాపినీడుగారు.
4. ఆచార్య కేశవ కాశేశ్వరరావుగారు.
5 లెళ్ళపల్లి విశ్వనాథంగారు
6. వి. వి. గిరిగారు.
7. మూలా నారాయణస్వామిగారు.
8. యస్. పంతులరెడ్డిగారు.
9. బయ్యా సూర్యనారాయణమూర్తిగారు.
10. ఆయా జిల్లాబోర్డు అధ్యక్షుడు.
11. ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు

2. ఈ ఉపసంఘమునకు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు అధ్యక్షులు; శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కార్యదర్శి.

3. ఈ ఉపసంఘమువారు త్వరలో కోరుట్టి ఈవస్తు ఇస్తుచేయమని వారికి అందజేసి సర్వవిధముల సహాయపడవలసినదిగా అన్ని జిల్లా కాంగ్రెసు సంఘములవారిని కాంగ్రెసు జిల్లాబోర్డుల అధ్యక్షులను కోరుచున్నాము

4. ఈ ఉపసంఘ కార్యక్షేత్రము అనంతపురములో నుండును. ఉత్తర ప్రత్యుత్తరములు అక్కడనే కార్యదర్శి చిరునామాలో జరుపవలెను.

యం. యల్. సి. ఎన్నికలు

1. 1940 మార్చిలోపల యం. యల్. సి. యెన్నికలు జరుగవలసియున్నవి.

2. ఈ స్థానమునకు కాంగ్రెసు తరపున అభ్యర్థులను నియమించవలసియున్నది.

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము

కార్యసంఘ సమావేశ నోటీసు

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యసంఘ సమావేశము యీనెల 31-వ తేది ఉదయం 9 గంటలకు గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యాలయమునందు జరుగును. కాన సభ్యులెల్లరు తప్పక విచ్చేయ ప్రార్థన. అని కార్యదర్శి ప్రకటించుచున్నారు.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘము

సర్వసభ్య సమావేశము

ది 31-12-1939 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు బందరులో తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘ కార్యాలయములో సదరు సంఘ సర్వసభ్య సమావేశము జరుగనున్నదాన సభ్యులెల్లరు తప్పక దయచేయ ప్రార్థితులు; అని కార్యదర్శి ప్రకటించుచున్నారు.

కొత్తపేట తాలూకా కాంగ్రెసు సంఘము

ది 20-12-39 తేదీని కొత్తపేటలో కొత్తపేట తాలూకా కాంగ్రెసు సంఘము సమావేశమై యీ దిగువ తీర్మానము ప్యాసుచేయడమైనది.

తీర్మానము

యుద్ధమును గురించి అఖిలభారత కాంగ్రెసు కార్యసంఘమువారు గావించిన అన్ని తీర్మానములను ఆమోదించుచు, ఇకముందు కాంగ్రెసువారికిని బ్రిటిషు ప్రభుత్వమునకును మధ్యపోరాటము సంభవించేయెడల అట్టి పోరాటములో పాల్గొనుటకు తాలూకావాసులెల్లరు సంసిద్ధులై యున్నారని ఈ సంఘమువారు చెల్లడిచేయుచున్నారు.

పోరాటము వచ్చులోపున తాలూకాలోని కాంగ్రెసువారులు నిర్మాణకార్యక్రమమును ప్రోత్సహించుచు యుద్ధమువలన ఏర్పడిన విపరీతపరిస్థితులను గురించి ప్రజలలో విరివిగా ప్రచారము చేయవలసినదిగా హెచ్చరించడమైనది. (ఒ. వి.)

కీ॥ శే॥ వి. వీరభద్రరావుగారు

సుప్రసిద్ధ కాంగ్రెసు సేవకులును, దేశభక్తులను అయిన శ్రీ విశాల వీరభద్రరావుగారి మరణమునకు విచారమును దెలుపుటకు శ్రీ కూనపరాజు కృష్ణంరాజు బి ఎ. యల్. యల్. బి., గారి అధ్యక్షతను తాడేపల్లిగూడెం జిల్లాబోర్డు గ్రంథాలయమువద్ద 20-వ తేదీ బహిరంగసభ జరుపబడి శ్రీ వీరభద్రరావుగారి ఆత్మశాంతి నిమిత్తం భగవంతుని ప్రార్థించుచు తీర్మానము చేయబడెను.

శ్రీ వీరభద్రరావుగారు సుదీర్ఘజబ్బువల్ల బాధపడుచు, దారిద్ర్యముతోకృంగించిబహుదీనావస్థలో స్వర్గస్థులైరి. వారి కుటుంబ సహాయార్థమువారి కుమారుడు విశ్వనాథశాస్త్రికి పశ్చిమ గోదావరి జిల్లాబోర్డులో నౌకరీ యిప్పించగలందులకు శ్రీ జిల్లాబోర్డు అధ్యక్షులవారిని ప్రార్థించుచును వీరస్వర్గమును పొందిన శ్రీ వీరభద్రరావుగారి కుటుంబ సహాయార్థము అర్థమము రు 116/-లు అయ్యినను విరాళముల నిచ్చి మన కృతజ్ఞతను వెలిబుచ్చుటకు ఈ గ్రామవాసులను, ఇతరులను ఈ సభవారు కోరుచును తీర్మానించిరి.

3. కాంగ్రెసుతరపున నిలబడగోరువారు జనవరి 10 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఈ ఆఫీసుకు చేరునట్లు రు 5/- రూపాయల రుసుముతో తమ దరఖాస్తులు పంపవలెను

4. కాంగ్రెసు తరపున నిలవ దలచుకొన్నవారు ఈఆఫీసునుండి ప్రమాణపత్రములను పొందవాటిపై సంతకముచేసి పై మూడవ పేరాలో నుదాహరించిన యారూపాయల రుసుముతో దరఖాస్తులు పంపుకొనవలెను. గడువుతేదీ దాటిగాని రుసుము లేకుండా గాని వచ్చినదరఖాస్తులు అంగీకరించబడవు.

కృష్ణాజిల్లాబోర్డు యెన్నికలు

విమోచన దినం

ఆంధ్రదేశమున సభలు

సికింద్రాబాదు

(ప్రత్యేక విలేఖరి)

సికింద్రాబాదు, డిసెంబరు 23:

నిన్న జిన్నాగారి ఆజ్ఞానుసారం, యిచ్చట (జరిపిన) విమోచనోత్సవం మహాత్సాహంగా జరిగింది. సికిందరాబాదు జంక్షన్ హాలులో బ్రహ్మాండమైన సభ జరిగినది. హరిజన యువకుడు బి. బి. ఆర్. వెంకటస్వామి అధ్యక్షత వహించిరి. చాలామంది ముస్లిం నాయకులు పాల్గొనిరి. సుదతు జిన్నాగారితీర్మానం అంగీకరింపబడెను.

బందరు

బందరు, డిసెంబరు 23:—

శ్రీ జిన్నాగారి విమోచనదినమును గురించి ప్రసంగించును, నిన్న ఉదయము శ్రీ కాశీకృష్ణాచార్యులవారు గొడుగుపేటయందు ఇట్లనిరి:—

"నేటిదినము, జిన్నాగారి ఆదేశము ప్రకారము, ముస్లిములీగువారు "విమోచనదినమును," జరుపుచున్నారు. విమోచన దినమునకు ముందు గాకపోయినను, పిమ్మటనైనను, విమోచనము దేశమునకు యెవరివలన కావలసినది తెలియుటకు, విమోచనము మనకు కావలసినది మత స్వేచ్ఛ నుండియే గాని, సోదర సంఘములనుండి కాదు".

రాజమండ్రి

జిన్నా విమోచనదినసందర్భమున 22 మధ్యాహ్నము పెద్దమసీదులో జనాబ్ మీర్ అక్రమాలి సాహేబు బి. ఏ. బి. యల్. ఎం. ఎల్. ఏ గారధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. శ్రీయుతులగు మల్లెంపూడి అప్పారావునాయుడు, కుసువ ధర్మన్న, తిలారి గోపాలరావునాయుడుగార్లు, మరిద్దరు మహమ్మదీయులు సభలో యుపన్యసించిరి.

యథాప్రకారము ముక్కోటి ఏకాదశి రాజమహేంద్రవరములో, ఉత్తరములతో భజనలతో జయప్రదముగా జరుపబడెను. ఏ విఘ్నము కలతలు రాకుండా పోలీసువారు జాగరూకతతో పని చేసిరి.

చీరాల

చీరాల, డిశంబరు 23:—

అఖిలభారత ముస్లింలీగు అధ్యక్షులగు మహమ్మద్ జిన్నాసాహెబ్ గారి విజ్ఞప్తి అనుసరించి కాంగ్రెస్ పరిపాలనా విమోచన దినమును జరుపు కై ఈవూరి మహమ్మదీయులు (ముస్లిలీగ్ సభ్యులు) నిన్న సాయంకాలము ఈవూరి చిన్న మసీదులో అబ్దుల్ రహిమాన్ ఖాన్ గారి అధ్యక్షతను సమావేశ మయిరి.

ఉపన్యాసానంతరం కాంగ్రెస్ పరిపాలన విమోచన దినసందర్భమున జిన్నాగారిచే తయారు చేయబడిన చిత్తుతీర్మానమును సభలో చదువబడి అందరు నిలబడియుండగా ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. (స్వ. వి.)

కర్నూలు

కర్నూలు, డిసంబరు 23: —

అఖిలభారత ముస్లింలీగుఅధ్యక్షుడగు జనాబు జిన్నా సాహెబుగారి ఆజ్ఞ మేరకు కర్నూలు జిల్లా ముస్లింలీగువారి యాజమాన్యమున యీపట్టణములో నిన్నమధ్యాహ్నం మసీదులో దైవ ప్రార్థనలుజరుపబడెను. సాయంత్రం సాగరటాకీ డేరాలో అబ్దుల్ వాహాబు బుకారీ యం. యల్. సి. అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. కాంగ్రెసు మంత్రివర్గములు తమ పరిపాలన కాలములో మహమ్మదీయులకు, మరియితర మైనారిటీలకు అన్యాయం చేసిరనియు, కాంగ్రెసు మంత్రివర్గములను ఖండించుచు తీర్మానములు గావింపబడెను జనాబు అబ్దుల్ రహీమాన్ ఖాన్ యం. యల్. ఏ. గారు మాట్లాడిరి. (స్వ. వి.)

మదనపల్లి

డిసంబరు, 22:-

ఈదినం మధ్యాహ్నం రెండుగంటలకు మదనపల్లి జుమ్మామసీదులో లీగుసభ్యులు మాత్రము చేరి త్రొత్తగా వచ్చియుండే మాల్వీసాహెబుగారి యధ్యక్షతక్రింద ప్రార్థనలుచేసిరి. ముస్లింలీగు కార్యదర్శి షైలన్ అబ్దుల్ రహీంగారు తేది వారినాయకులైన మహమ్మదాలి జిన్నాగారు పంపిన సందేశమును వినిపించిరి. అందరును ఆమోదించిరి. అనంతరం మేల్విసాహెబుగారు జిన్నాగారి కాయురారోగ్యము లోసంగునట్లు దేవునిప్రార్థించి, ఒకవేళ తిరిగి కాంగ్రెస్ వారు ప్రభుత్వము చేపట్టినచో మహమ్మదీయులకు ఏలాటి కష్టములు కలుగకుండునట్లు చేయుమని పరమాత్మని ప్రార్థించిరి. (స్వ. వి.)

కాకినాడ

కాకినాడ, డిశంబరు 23:—

ఆలిండియా ముస్లిమ్‌లీగు ప్రెసిడెంటు ఆదేశానుసారము కాకినాడలో డెలివరెన్సుడే మహమ్మదీయులు జరిపిరి. ప్రార్థనలు జరిగినపిమ్మట ఇస్లామియాస్కూలులో డాక్టరు రస్తుంబేగ్ గారి యధ్యక్షతక్రింద బహిరంగసభ జరుపబడెను శ్రీ ఎం. ఏ. మరీన్, అబ్దుల్ ఖాదర్, హాసురామమూర్తి, మారు మహమ్మదు సేట్ గార్లు కాంగ్రెసు మంత్రివర్గాల పరిపాలన విమర్శించుచు ఉపన్యాసములు గావించిరి. (స్వ. వి.)

కడప

కడప, డిశంబరు 23:—

కడప మునిసిపల్ ఉపాధ్యక్షులగు మిస్టర్ పయ్యావాడ్ సాహెబ్ గారు మధ్యాహ్న క్రింద నిన్న ఈ యూర పోస్టాఫీసు మైదానము వద్ద గొప్ప మహమ్మదీయ సభ జరిగెను. 2000 మంది హాజరైరి. కొందరు మహమ్మదీయ నాయకులు శ్రీయుతులు సి. ఎల్. నరసింహారెడ్డి బి. ఏ. బి. ఎల్. కృష్ణస్వామయ్య, డాక్టరు జాన్ మోసెస్ గారు కూడా అందులో పాల్గొని ఉపన్యసించిరి. కాంగ్రెసు మంత్రుల పరిపాలనము ఖండింపబడెను.

బరంపురం

ముస్లింలీగు వారు గత దినము సాయంత్రము బ్యారక్స్ మైదానములో విమోచనదినము అనదగిన సమావేశము కాబడిరి మొదట తలనిలటు జనాబ్ మహమ్మద్ హబిబుల్లా ఖాన్ గారు అధ్యక్షత వహించిరి. ఇతరజాలకపోయినందున శ్రీ. ఎస్. బి. రాధా (న్యూ ఒరిస్సా సంపాదకులు) అధ్యక్షతి వహించిరి. (స్వ. వి.)

తాడేపల్లి గూడెం

తాడేపల్లి గూడెము, డిసెంబరు 23—

మహ్మదాలి జిన్నా (అఖిలభారత ముస్లిములీగు అధ్యక్షులు) గారి కోర్కె ప్రకారము స్థానిక మహమ్మదీయులు నిన్న మసీదులో జనాబ్ అబ్దుల్ షుకూరు సాహెబుగారి అధ్యక్షతన విమోచనదినము ను పాటించిరనీ, మవుల్వీ, మవులానా, హాఫీజ్, జనాబ్ మహ్మదు హనేను (మీరటల్) గారు కాంగ్రెసు మంత్రి వర్గము గూర్చి ప్రసంగించుచూ కాంగ్రెసులో మహమ్మదీయ సంఖ్య అత్యల్పమని సంఘీభావాపక్షతకు నెరిగించి జిన్నాగారియందుపూర్తినమ్మకముంచవలెనని హెచ్చరించినట్లు పై అధ్యక్షులు తెలియజేయుచున్నారు. (స్వ. వి.)

పెనుకొండ

డిసెంబరు 23:—

ఈ యూరి ముస్లింలీగు శాఖవారు, ముస్లిం లీగు అధ్యక్షులగు యం. ఏ జిన్నాగారి ఆజ్ఞానుసారము నిన్నటి దినము విమోచనదినమును జరిపిరి. జిన్నా జండాబాడి అను కేకలతో యూరేగింపు జరిగెను. తరువాత కాంగ్రెసు ప్రభుత్వమునుండి విముక్తి పొందునకు సంతసము వెలిబుచ్చుచు యొక తీర్మానమును వైస్రాయి గారికి పంపిరని తెలియుచున్నది.

గుమ్మటంపాడు

22 వ తేదీ మాగ్రామమునందలి మసీదులో సూమూలు ప్రార్థనలు జరిగినతర్వాత జనాబ్ మహమ్మద్ మరీపుగారు జిన్నాఆజ్ఞానుసారం సభ జరిపిరి.

పిఠాపురం

శ్రీ మహమ్మదాలీ జిన్నాగారు కాంగ్రెసునకు ప్రతిపక్షగా నిలిపినపార్టీ పక్షమున పిఠాపురవాసులను సెంట్రల్ ఎసెంబ్లీ సభ్యులగు జనాబు ఉమ్రా ఆలీసాహెబ్ శ్రీదామెర సీతారాము స్వామిగారి యధ్యక్షతనుపిఠాపురమునందలి పొన్నాడ బయలులో నిన్న (22 12-39) తేది సాయంకాలము 5-30 గంటలకు ఒకసభ నేర్పరచి 2 గంటలకాలము "సర్వతోముఖి" మగు నొక పెద్ద యుపన్యాస మొసంగిరి అందు కాంగ్రెసు వారొనర్చిన లోకోపకార కార్యములను మహమ్మదీయులు హిందూదేశమున కొనసాగిన యుపకార కార్యములను తాము కాంగ్రెసునకొనర్చిన మహోపకారములను తమకు కాంగ్రెసువారొనర్చిన మోసమును సెంట్రల్ ఎసెంబ్లీయందు వారొనర్చుచున్న ఉత్కృష్ట కార్యములను నిపుణముగా నుపన్యసించిరి.

నెల్లూరు

కొరుటూరు మైపాడు గ్రామములందు హిందూమహమ్మదీయులు తే 22-12-39 ది సభలు జరిపి జిన్నా ప్రకటనను ఖండించిరి. కాంగ్రెసు ఆజ్ఞలను తిరస్కరించే ఏస ఘమైనా వ్యక్తి అయినా దేశద్రోహమే అనియు జస్టిస్ పార్టీ జన్మించిన తర్వాత ఉద్యోగాల పార్టీకి ముస్లింపేరుతో జిన్నా ఎత్తులను ఎవ్వరు మరువరాదని శ్రీయుత హనుమారెడ్డిగారు మైనారిటి సభలో ఉపన్యాసం జేయగా మహమ్మదీయులు తాళంతో మద్దతిరి. (ఒ. వి.)

పుంగనూరు

22 వ తేది రాత్రి 8 గం. పుంగనూరు ముస్లిం హోలీవద్ద ఒక సభ జరిగినది. షంషీర్ మోటారు సర్వీసు యిన్‌స్పెక్టర్ సయ్యద్ అపసుల్లాగారధ్యక్షత వహించిరి. ఉపన్యాసములు జరిగినవి. సంయుక్త ప్రభుత్వం మంచిదని అందు చెప్పిరి (స్వ. వి.)

సామర్లకోట

ది 22-12-39 తేదీని యీ గ్రామమున పెన్ షన్ లైనులో సామర్లకోట పైస్కూలు ముస్లింలీగు వారి అధిపత్యమున గొప్పసమావేశము జర్గినది. మహమ్మదీయులును యితర అల్పసంఖ్యాకులును చాలమంది హాజరయిరి. భగవద్భక్తిగీతలతో సభ ప్రారంభమై కాంగ్రెసుమంత్రివర్గముల చర్యలను మతసంబంధ వైషమ్యములనుపూని పరిపాలనా విధానమును సాగించినరీతులను విపులపరచి వాటిని నిరసించుచు అట్టిమంత్రివర్గములు తొలగినందులకు సంతోషమును వెల్లడిచేయుచు తీర్మానములు గావించిరి. (స్వ. వి.)

నంద్యాల

నంద్యాల, డిశంబరు 23:—

అఖిలభారత ముస్లింలీగు అధ్యక్షులగు శ్రీ మహమ్మదాలీ జిన్నాగారి ఆదేశము ననుసరించి స్థానిక ముస్లింలీగువారు నిన్నటి రోజున నినట మోదినానమును జరిపిరి

సాయంత్రము ముస్లింలీగు కార్యాలయము నుండి అంజుమాన్ భవనమున కరిగి అచ్చట నొక బహిరంగసభ జరిపిరి. కర్నూలువాస్తవ్యులగు శ్రీ దావూద్ ఖాన్ ఖలీలుగారు అధ్యక్షత వహించిరి కాంగ్రెసుమంత్రివర్గపరిపాలనము విమర్శించుచు, కాంగ్రెసు సంస్థ కులతత్వాభిమానముగల హిందూసంస్థ యనియు కొన్ని ఆరోపణలను గావించిరి. తదుపరి పెక్కుతీర్మానములు గావింపబడెను స్థానిక పోలీసువారు ఎట్టి అల్లరులను జరుగకుండా తగు బందోబస్తు గావించియుండిరి (స్వ. వి.)

బెజవాడ

బెజవాడ, డిశంబరు 23:—

నిన్నసాయంత్రం యిస్లాంపేట కుందు బాగిర్దార్ మహమ్మద్ గులాం మొయిద్దీన్ సాహెబుగారి అధ్యక్షతను మహమ్మదీయులు జిన్నాగారు చెప్పినప్రకారం బహిరంగసభ జరిపి కాంగ్రెసు గవర్నమెంటులు పోయినందుకు భగవంతుని ప్రార్థించుచున్నామని తీర్మానం చేసిరి అందు మహబూబు అలిబేగ్ సాహెబుగారు మొదలగువారలు ఉపన్యసించిరి సుబ్బరాజు పంతులుగారు, పంచాంగి కేశవరావుగారలు ఉపన్యసించిరి పంచాంగి కేశవరావుగారు ఉపన్యసించుచూ కాంగ్రెసు హిందూసంఘము కాదని యు, హిందూమహాసభ చేదేమలదనియు మహమ్మదీయులు దానితో రాజీపడవలెననియు రాసు కాంగ్రెసు మంత్రి వర్గంవారు ఆంధ్ర రామ్రాంవిమయమై అన్యాయము చేసిరని చెప్పిరి. (స్వ. వి.)

గీతా జయ త్సవము

శ్రీ కృష్ణాచార్యులవారి ఉపన్యాసం

(స్వకీయ విలేఖరి)

బందరు, డిశంబరు 23

శ్రీ గీతా జయంత్యుత్సవము నిన్న బందరు గొడుగుపేటలోను, శ్రీ సాంగవేద పాఠశాలయందు మిక్కిలి వైభవముతో జరుపబడెను. సాంగవేద పాఠశాలయందు నిన్న సాయంత్రము శ్రీమదవధాన శిరోమణి కాశీ కృష్ణాచార్యులవారు అధ్యక్షతక్రింద జరుపబడెను

గొడుగుపేటయందును, సాంగవేద పాఠశాలయందును ఉపన్యసించుచు, కృష్ణాచార్యులవారు గీతామాహాత్మ్యమును మిక్కిలి ప్రశంసించిరి గీతయొక్క ముఖ్య ఉద్దేశము ఏమనగా, ధర్మముకొరకు సర్వమును త్యజించి, భగవంతునియందు భారము వైచి, తనయందు కర్తృత్వము నిరసించుకొనకుండ, ఆత్మసమర్పణము జేయుట అది మరచి, మనము యేమియుచేయలేక, నిర్వీర్యులమై, క్లీబత్వమునుపొంది, బృహన్నలలమై యుంటయే హేతువు. శ్రీకృష్ణుడు నిమిత్తమాత్రముగ అర్జునుని ముందిడుకొని, మనకొరకే, అనగా మనుష్యులోకమునకు, శ్రీ గీతాశాస్త్రమును ఉపదేశించినాడు కర్మమాధ్యమముతో చేయరాదు. వ్యవసాయాత్మికముబుద్ధితో చేయవలెను. అట్లుచేసిన, మనకు కర్మబంధము లుండవు. ఈశ్వరుడే కర్తయు, కారయితయు, భోక్తయు అనును. అప్పుడు మనము ముక్తులమయి, స్వయాపాదమును చేరుకొందుము. ఈ తత్త్వమును గ్రహించి మనము, మన విధ్యుక్త ధర్మమును చేసినయెడల, మన దేశమును, ఆత్మయు, సర్వస్వమును విముక్తిని గాంచగలవు" అని సెలవిచ్చిరి

శ్రీ శంకరానందస్వాములవారు గీతలయొక్క ఆధ్యాత్మికతత్త్వమును గురించి, చాలసేపు ప్రసంగించిరి.

కాకినాడ

డిశంబరు 23:—

పండిత మదనమోహనమాలవ్యాగారి విజ్ఞప్తి ననుసరించి నిన్న సాయంకాలం ఈశ్వరపుస్తకభాండాగారమున గీతాజయంతిసందర్భమున శ్రీ చిల్లా సుబ్బారావుగారి యధ్యక్షతక్రింద బహిరంగసభ జరుపబడెను. శ్రీ బులుసు వెంకటేశ్వర్లు, కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రి, పన్నాల చలపతిరావు, వ్యాకరణశిరోమణి చిలుకూరి పాపయ్యశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, కాళ్ళూరి రామచంద్రప్రభృతివారాయణ పురాణ భగవద్గీత పఠనమును గురించి, గీతాగ్రంథప్రాముఖ్యతను గురించి ఉపన్యసించిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

డిశంబరు 23:—

గీతాజయంతి ఉత్సవ సందర్భమున ఉదయము హిందూసమాజమునుండి ఊరేగింపుబయలువెడలెను. సాయంకాలము హిందూ మహాజనులో ఆంధ్రభీష్ములగు శ్రీ న్యాయపతి సుబ్బారావుపంతులుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. శ్రీయుతులగు శ్రీ దేవకృష్ణమూర్తి భాగవతులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, అవధానరాల రామారావుగార్లు సభలో ఉపన్యసించిరి. (స్వ. వి.)

చెరుకుపల్లి

ది 22-12-39 తేదీన జరగాలిసిన చౌడవరపు సాయంత్రము శ్రీయుత అనసూరి సుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద శ్రీ బులుసు వెంకటేశ్వర్లు, శ్రీ కాశీభట్లసారం భగవద్గీతా ఉపన్యాసము ఉపదేశించుటకు బహిరంగ భేజరిగెను శ్రీ పులివాళ్ళ నరసింహారావుగారు హిందూ మహమ్మదీయ సభ్యులు, అంతర్జాతీయపరిస్థితులను గురించి ఉపన్యసించిరి.

అధ్యక్షులవారు గీతలోని శ్రీ కృష్ణనీతులను గురించి ఉపన్యసించి సభ ప్రార్థి చేసిరి.

(స్వ. వి.)

అనంతపురం

అనంతపురం, డిసెంబరు 23:—

నిన్న సాయంకాలము జార్జిపేట శ్రీరాగాలయమువద్ద గీతాదినము జరుపబడెను. శ్రీ శ్రీనివాసాచార్యులు ఎం.ఎ., ఎల్.టి. (కళాశాలాధ్యాపకులు) భగవద్గీతలోని ముఖ్యసారాంశము దైవంగల జీవితములో ఎట్లుపయోగింపవలయునను సుగ్రాహ్యముగ నుపన్యసించిరి.

ఏలూరు

ఏలూరు, డిశంబరు 23:—

వైకుంఠ యేకాదశినాడు శ్రీ భగవద్గీతా జయంత్యుత్సవము శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయములో మహా వైభవముగా జరుపబడెను. ఉదయం 4 గం. జరిగిన గీతాపారాయణములో పురపాలకులు పాల్గొనిరి. సాయంత్రం 6 గం. సాహిత్య సమితి పండిత నోరుల అప్పారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. గీతా ప్రాశస్త్యమును గూర్చియు, దానివలన కలుగు నిజ్ఞానమును గూర్చియు శ్రీ వెంకటశాస్త్రి గారు, శ్రీ మూర్తి వెంకటనారాయణగారు, శ్రీ మాగంటి వెంకటాచారి గారు, కోటేశ్వరరావు, కె. మణి అయ్యర్, ద్రోణంరాజు రామమూర్తి, అరవ ఆదినారాయణమూర్తి మొదలగువారు ఉపన్యసించిరి. (ఒ. వి.)

గుంటూరు

"ఈనెల 22-వ తారీఖు, గీతాజయంతి సందర్భమున భగవద్గీతా ప్రచారకసంఘపు కార్యదర్శియగు శ్రీ భువనగిరి కృష్ణమూర్తి గారు, విద్యార్థులను ప్రాసెపెగా, గుంటూరు పురమునందు గల ముఖ్యమైన వీధులలో, భజనకీర్తనలను పాడించుచు తీసికొనివెళ్లిన తదుపరి పూనూరు పొద్దున 9-30 గంటలకు హిందూ కాలేజీ హైస్కూలు భవనములో విద్యార్థులను, కొందరు ఉపాధ్యాయులను సమావేశపరచి, ఒకగంటసేపు భజనచేసిరి. తదుపరి, కార్యదర్శి, గీతను, చదువుటవలన కలుగులాభము మీద ఉపన్యసించెను.

ఈ సంఘ వార్షికోత్సవము సందర్భమున జరుగు కార్యక్రమము, పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి బహుమానము లొసంగుట ముదలగువానితోనే హో, క్రిస్టమస్. సెలవులు అయిన తరువాత జరుగును (ఒ. వి.)

తాడేపల్లిగూడెము

తాడేపల్లిగూడెం, డిశంబరు 22: —

స్థానిక ఆనందభవనము దివ్యజ్ఞానసమాజమువారు అధ్యక్షులు మునిపల్లె కేశవరావుగారి అధ్యక్షతను జరిపినసభలో "గీతా జయంతి" దినోత్సవము చేసిరి (స్వ. వి.)

నాయుడుపేట - శిరసనమేడు

22 వ తేదీరాత్రి నాయుడుపేటశిరసనమేడులో శ్రీ యదవపట్టి వారాయణరెడ్డిగారి అధ్యక్షతక్రింద రైతులు సమావేశమైరి. భగవద్గీతా తత్త్వముగూర్చిన మహానాయకుల అభిప్రాయములనుగూర్చియు భగవద్గీతకు రాజకీయముగల సామరస్యమునుగూర్చియు కాంగ్రెసు మంత్రుల రాజీనామాలకుగల కారణములను గూర్చియు జమీన్ దారి రైతునట్టము అలస్యము అవుట కారణములను గూర్చియు గ్రామ పంచాయితీల ఆవశ్యకతనుగూర్చియు విపులముగా సుదీర్ఘ వీరప్రసంగాలు ఉపన్యసించిరి. (స్వ. వి.)

గుంటూరు

శ్రీ త్యాగరాజ భక్తబృందము

శ్రీ త్యాగరాజ భక్తబృందమువారు 1939 సం॥ డిసెంబరు 22 వ తేదీ, ముక్కోటి ఏకాదశినాడు ఒక సమాజము స్థాపించబడినది. దీని స్థాపకులు సంగీత విద్వాంసులు శ్రీ పురాణం కనకయ్యశాస్త్రిగారు ముఖ్యకారకులు. శ్రీ కనకయ్యశాస్త్రిగారి సంకల్పము కార్యరూపమును దాల్చుటకు సహాయపడినవారు శ్రీ వింజమూరి శ్రీనివాసాచారి బి. ఏ., బి. ఎల్. గారు. ఈసంవత్సరం ముక్కోటియేకాదశినాడు వార్షికోత్సవం ప్రారంభమైనది.

గుంటూరు పురమందలి సంగీతాభిమానులలో నైకమత్యమును పెంపొందించుట, గానకళను అభివృద్ధిచేయుట, గుంటూరు పురజనులకు సంగీతమునం దభిరుచి కలిగించుట త్యాగరాజ భక్తబృందమువారి ముఖ్యోద్దేశ్యమై యున్నది. మా సంకల్పమునకు అనుగుణముగ గుంటూరు పురమందలి సంగీత విద్వాంసులు, వైణికులు, ఫిడేలు వాయించువారు, మార్దంగికులు విశేషముగ తోడ్పడుచున్నందుననే యీభక్తబృందము యీసంవత్సరమంతయు కృషిచేయ గలిగినది.

(ఒ. వి.)

ఏజన్సీపార్టులు

భద్రాచలం, డిసెంబరు 23:—

అల్పసంఖ్యాకులు ప్రజాప్రతినిధిసభ కోగుట 22-12-39 తేదిని శ్రీ శిరసం బొజ్జిదొరగారు సుమారు 200 మంది శ్రీ యేయదొరలను వెంటనిడుకొని భద్రాచలంకలెక్టరువారివద్దకు వెళ్లి మూసురు భద్రాచలంతాలూకా, కోయ, రెడ్డిమున్నగు ఆటవికజాతులకు అల్పసంఖ్యాకుల తరపున ప్రజాప్రతినిధిసభ వెంటనే యేర్పాటు చేయించవలసినదనియు, అల్పసంఖ్యాకుల సమస్యలను భారతదేశ స్వాతంత్ర్యసమస్యకునూ ముడిపెట్టుట సమంజసముకాదని తెలుపుచూ మెమోరాండమును దాఖలుచేసినారు.

ముక్కోటి

ఈ సంవత్సరం ముక్కోటికి భద్రాచలం చాలామందియాత్రికులు వచ్చినారు. ఉత్సవములు చాలవైభవంగా జరిగినవి.

లయమువద్ద గీతాదినము జరుపబడెను. శ్రీ శ్రీనివాసాచార్యులు ఎం.ఎ., ఎల్.టి. (కళాశాలాధ్యాపకులు) భగవద్గీతలోని ముఖ్యసారాంశము దైవంగల జీవితములో ఎట్లుపయోగింపవలయునను సుగ్రాహ్యముగ నుపన్యసించిరి.

ఏలూరు

ఏలూరు, డిశంబరు 23:—

వైకుంఠ యేకాదశినాడు శ్రీ భగవద్గీతా జయంత్యుత్సవము శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయములో మహా వైభవముగా జరుపబడెను. ఉదయం 4 గం. జరిగిన గీతాపారాయణములో పురపాలకులు పాల్గొనిరి. సాయంత్రం 6 గం. సాహిత్య సమితి పండిత నోరుల అప్పారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. గీతా ప్రాశస్త్యమును గూర్చియు, దానివలన కలుగు నిజ్ఞానమును గూర్చియు శ్రీ వెంకటశాస్త్రి గారు, శ్రీ మూర్తి వెంకటనారాయణగారు, శ్రీ మాగంటి వెంకటాచారి గారు, కోటేశ్వరరావు, కె. మణి అయ్యర్, ద్రోణంరాజు రామమూర్తి, అరవ ఆదినారాయణమూర్తి మొదలగువారు ఉపన్యసించిరి. (ఒ. వి.)

గుంటూరు

"ఈనెల 22-వ తారీఖు, గీతాజయంతి సందర్భమున భగవద్గీతా ప్రచారకసంఘపు కార్యదర్శియగు శ్రీ భువనగిరి కృష్ణమూర్తి గారు, విద్యార్థులను ప్రాసెపెగా, గుంటూరు పురమునందు గల ముఖ్యమైన వీధులలో, భజనకీర్తనలను పాడించుచు తీసికొనివెళ్లిన తదుపరి పూనూరు పొద్దున 9-30 గంటలకు హిందూ కాలేజీ హైస్కూలు భవనములో విద్యార్థులను, కొందరు ఉపాధ్యాయులను సమావేశపరచి, ఒకగంటసేపు భజనచేసిరి. తదుపరి, కార్యదర్శి, గీతను, చదువుటవలన కలుగులాభము మీద ఉపన్యసించెను.

ఈ సంఘ వార్షికోత్సవము సందర్భమున జరుగు కార్యక్రమము, పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి బహుమానము లొసంగుట ముదలగువానితోనే హో, క్రిస్టమస్. సెలవులు అయిన తరువాత జరుగును (ఒ. వి.)

తాడేపల్లిగూడెము

తాడేపల్లిగూడెం, డిశంబరు 22: —

స్థానిక ఆనందభవనము దివ్యజ్ఞానసమాజమువారు అధ్యక్షులు మునిపల్లె కేశవరావుగారి అధ్యక్షతను జరిపినసభలో "గీతా జయంతి" దినోత్సవము చేసిరి (స్వ. వి.)

నాయుడుపేట - శిరసనమేడు

22 వ తేదీరాత్రి నాయుడుపేటశిరసనమేడులో శ్రీ యదవపట్టి వారాయణరెడ్డిగారి అధ్యక్షతక్రింద రైతులు సమావేశమైరి. భగవద్గీతా తత్త్వముగూర్చిన మహానాయకుల అభిప్రాయములనుగూర్చియు భగవద్గీతకు రాజకీయముగల సామరస్యమునుగూర్చియు కాంగ్రెసు మంత్రుల రాజీనామాలకుగల కారణములను గూర్చియు జమీన్ దారి రైతునట్టము అలస్యము అవుట కారణములను గూర్చియు గ్రామ పంచాయితీల ఆవశ్యకతనుగూర్చియు విపులముగా సుదీర్ఘ వీరప్రసంగాలు ఉపన్యసించిరి. (స్వ. వి.)

కృష్ణాజిల్లా బోర్డు ఎన్నికలు

రాజా, కాంగ్రెసు, నాయుడు పార్టీలకు రాజీ

(స్వకీయ విలేఖరి)

బందరు, డిసెంబరు 26:—

కృష్ణాజిల్లాబోర్డుకు తూర్పు కృష్ణా కాంగ్రెసువారు అభ్యర్థులనిరుపు సందర్భమున శ్రీ రాజా గారిపార్టికి, కాంగ్రెసుకు, నాయుడుగారిపార్టికి రాజీ ఏర్పడినటుల తెలియుచున్నది ఈరోజున నిర్ణయింపబడినటుల సుప్రసిద్ధకాంగ్రెసునాయకులను సభ్యులుగా తీసుకొనవలెనియు, గత సంవత్సరములనుండి రాజాగారిపార్టితో దివి చర్యలలో ఒకటిగా చూచుకొని కాంగ్రెసును హేయముగా తూలనాడువారిని అభ్యర్థులుగా నిలువబెట్టుటకు నిశ్చయించినట్లు రూఢిగా తెలియుచున్నది.

పై విషయముల ఆధారము చేసుకొని అభ్యర్థులుగా కాంగ్రెసువారిచే సెలక్టు చేయబడని సుప్రసిద్ధ కాంగ్రెసువాదులు 5-1-40 తేదీన స్వతంత్రముగా నామినేషన్‌లను పంపుదురనియు రూఢిగా తెలియుచున్నది

కాంగ్రెసువారు, చల్లపల్లి పార్టీవారికి శ్రీ కె. వి. రమణయ్యనాయుడు పార్టీవారికి జరిగిన రాజీ ప్రకారం తూర్పు కృష్ణాలో రాజా పార్టికి 10 సీట్లు, నాయుడు పార్టికి 10 సీట్లు, కాంగ్రెసుకు 6 సీట్లును, పశ్చిమ కృష్ణాలో 8 సీట్లు రాజా పార్టికిని, 18 సీట్లు కాంగ్రెసుకిన్చునటుల ఏర్పాటులు చేసుకొనిరి. యీ ఏర్పాటు ప్రకారము శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చౌదరిగారు జిల్లాబోర్డు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడుననియు, యిందుకుగాను పై రాజీలు ఏర్పాటు అయినవని రూఢిగా తెలియుచున్నది.

గుండెకాయ దాని పోషణము

ఆంధ్ర భిషగ్వరునకు వ్యాసరచన బహుమానము

ప్రాచ్య ప్రతీచ్యవైద్యక సిద్ధాంతద్వయమును అనుసరించి, భిషగ్వర దేశిరాజు నారాయణరావుగారిచే "హృదయము, దాని ఆకృతి, వ్యాపారములు, రోగసంప్రాప్తి, వాని, నివారణోపాయములు అని ఆంగ్లమున రచింపబడిన వ్యాసము, గత నెల 19, 20, 21-వ తేదీలలో రాజమహేంద్రవరం, జోడుపూడి నగరమునందు, ఆయుర్వేదాచార్య పండిత శివశర్మ, లాహోర్ వారి అధ్యక్షతక్రింద జరిగిన 29-వ అఖిలభారతీయ ఆయుర్వేద మహాసమ్మేళనమువారి వ్యాసరచన పోటీయందు ఉత్తమమైనదగ పరిగణింపబడి వారిచేత ప్రథమబహుమానమైన స్వర్ణపతకముచే బహూకరింపబడెను. వీరు ప్రసిద్ధగత్తి డాక్టరు అనంతలు లక్ష్మీపతిగారి శిష్యులు ప్రస్తుతము మద్రాసు ప్రభుత్వ వైద్యపాఠశాలయందు గౌరవోపన్యాసకులుగను నున్నారు ఆయుర్వేదప్రచారసభ కార్యదర్శిగను యున్నారు.

రెంటచింతల రైల్వేఫీడర్ రోడ్డు తెరుచుట

రైల్వేఫీడరు రోడ్డు కంట్రాక్టరు శ్రీ శేషబోయిన అబ్రహామునాయుడు, రెంటచింతల పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు, 21-12-1939 తేదీన ఆహ్వానింపగా సాయంత్రము 4 గంటలకు గుంటూరుజిల్లా బోర్డు అధ్యక్షులును, జిల్లా బోర్డు ఇంజనీరు, అసిస్టెంటు ఇంజనీరును, గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ మంతెన వెంకటరాజుగారును, శ్రీ కోలచిన్నారావుకోటేశ్వరరావు యం. ఎల్. ఏ. గారును తదితరులును వచ్చేసిరి.

జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ కల్లూరి చంద్రమౌళి బి. యస్. సి. యం. యల్. ఏ. గారిచే సదరు ఫీడరురోడ్డు జయప్రదముగా తెరువబడెను. ఛాయాపటమును తీయబడెను.

షుమారు 1000 (వేయి) మంది జీనలకు అన్నదానముతోను, అల్పాహారవిందుతోను ముగిసెను. (ఒ. వి.)

అ. భా. తెలుగు మున్నూరు కాపు సభ

(సూర్యప్రకాశ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 23:—

బొంబాయియందు యీనెల 25, 26, 27 తేదీలలో జరుగనున్నదని యున్న శ్రీ రాజరత్నమీటీ రాతల్, యం. ఐ. ఇ. ఇ., యం. ఇ. ఇ. గారి యధ్యక్షతను అఖిలభారతతెలుగు మున్నూరువారి మహాసభ జరుగనున్నది. అందు పాల్గొనుటకై హైదరాబాదు మున్నూరు కాపు సంఘమునకు పలువురపు అధ్యక్షులు యర్రం సత్యనారాయణ, కార్యదర్శి ఆర్. బాబయ్యగార్లును, మరికొందరు సభ్యులును నిన్న పయనమయిరి. నేడు స్థానిక ప్రముఖులగు సింగంపెట్టి వెంకటస్వామి, కార్యదర్శి, బొజ్జం నరసింహులుగార్లును, సికింద్రాబాదునుండి పాన్నాల రాజయ్య, బి. మంకయ్యగారలును పయనమైనట్లిరి. మున్నూరువారి కులమునకు హైదరాబాదు ఆటపట్టని చెప్పవచ్చును.

ఆమె 13 గురు బిడ్డల తల్లి

ఇంకను దృఢముగాను యౌవనముగాను నున్నది

ప్రతిదినము ఆమె కొంచెము క్రూశ్చెన్‌సాల్టు తీసికొనును

పదమూడుగురు బిడ్డలను కని యింకను దృఢముగాను యౌవనముగాను నున్న ఒక స్త్రీ గ్రాసి పంపిన యీ జాబును చూడుడు: —

"నా వయస్సు 50 సం॥లు; 13 గురు బిడ్డలను కంటిని నా ముఖమునుయింకను చేతగానేయున్నది కొలదికాలము క్రిందట నేను గొప్ప జబ్బుపడితిని

ఆంధ్రపత్రిక
1939 వ సం॥ డిసెంబరు నెల 26 వ తేది
మంగళవారము

ఆయుర్వేద మహామండలి

జోద్పూరులో సమావేశమైన అఖిల భారత ఆయుర్వేద మహాసభ ఆయుర్వేద మహామండలి పేర నొక ఆయుర్వేద విశ్వవిద్యాలయమును స్థాపించుటకు తీర్మానించెను. ఏ కేంద్రము లక్ష రూపాయలు విరాళము నిచ్చునో అచట నీమహామండలి స్థాపించబడును. ఈ తీర్మానము ఆచరణలోనికి వచ్చునటుల ఆయుర్వేదాభిమానులందరును దోడ్పడెదరని నమ్మెదము.

డా॥ భిషగ్రత్న ఆచంటలక్ష్మీపతిగారు పాశ్చాత్యవైద్యమున పారంగతులయ్యు దేశీయవైద్యమునకే తమ జీవితము నర్పణజేసిరి. ఆయుర్వేదమహామండలి నిర్మాణము జరిగిననాడు వారి జీవితము ధన్యత గాంచును. గాంధిమహాత్ముని ఆశ్రమమునందు పెగానులో శ్రీ లక్ష్మీపతిగారుండి వారితో ఆయుర్వేద ప్రాముఖ్యమునుగూర్చి చర్చించినట్లును వారికి ఆయుర్వేదమునందు నమ్మకము గలుగజేసినట్లును దెలియును. మహాత్ముడు స్వయముగ పాశ్చాత్యవైద్య చికిత్సలనే పొందవలసివచ్చినను ఆయుర్వేదముయొక్క గొప్పతనము వారికి దెలియనిది కాదు. డా॥ లక్ష్మీపతిగారి యుపన్యాసములతోనుపరిశోధనలతోను ఇందలి గొప్పతనమును వారు ఎక్కువగ దెలుసుకొని యొక విజ్ఞప్తి చేసినయెడల ఆయుర్వేద మహామండలి స్థాపనము సులభముగ జరుగగలదనుటకు సందేహము లేదు.

కాంగ్రెసు ప్రభుత్వములు రాష్ట్రములందధికారములో నుండగా దేశీయ వైద్యమునకు దగినంత ప్రోత్సాహము కలుగలేదు. మద్రాసులో నున్న ఇండియను మెడికలు స్కూలును కాలేజి చేసి రాష్ట్రమున నింకను అట్టిస్కూళ్లను స్థాపించి ప్రాచీప్రతీచీవైద్యములు రెండును సమ్మేళనముతో పనిచేయు మార్గముల నభివృద్ధి చేయవలెనని కాప్టెను శ్రీనివాసమూర్తిగారు (ఇండియను మెడికలుస్కూలు ప్రిన్సిపాలు) గత వత్సరపు నివేదికయందు సూచించినను ప్రభుత్వమువారు దానిపై నెట్టి అభిప్రాయమునుగాని తెలిపియుండలేదు. ధనాభావముచేత నిట్టి కార్యముల జేయుట కవకాశము లేకుండుటొకటి, దేశీయవైద్యమునందు నమ్మకమే లేకపోవుట యింకొకటి. రెండును ఆయుర్వేద వైద్యాభివృద్ధికి ప్రతిబంధకములగ నుండెననియే చెప్పవచ్చును. అందుచేత ఆయుర్వేదమున నమ్మకమున్నవారు యీ యుద్యమమును నడుపుచు లోకమునుండియే యిందుకు వలయు ధనమును సేకరించి, పనిచేయవలసియుండును. ఆ కార్యమునకు ఆయుర్వేద మహామండలి నిర్మాణ తీర్మానము ప్రోత్సాహకరముగ నుండునని విశ్వసించెదము. ఈ మహామండలి నిర్మాణము జరిగి పుడే ఆయుర్వేదమునందు సర్వవిధమగు పరిశోధనలు జరుగుటకు నవకాశము లుండును. ఔషధకర్మాగారములను స్థాపించి నికరమైన ఔషధములను తయారు చేయించవచ్చును. ప్రతి గ్రామమునందును వైద్యశాస్త్రము నభ్యసించినవారు చేరి వైద్యము సులభముగ నందరకు నందుబాటులో నుండగలదు. ఈ మహాప్రయత్నమునకు భారతప్రభుత్వమును రాష్ట్రీయప్రభుత్వములును దగినంత ప్రోత్సాహమునుగూడ నిచ్చి జయప్రదము జేయునని యాశించుచున్నాము.

తెలుగులో బోధనము

మాతృభాషలోనే విద్య నేర్పవలెనన సంశయము నివ్వరును ప్రతిఘటించజాలరు. విద్యావిధానసంస్కరణమునందది ప్రధానాంశమై యున్నది. మద్రాసు ప్రభుత్వమువారును యిదివరలో నిర్బంధముగా మాతృభాషలోనే విద్య నేర్పవలెననియు నుత్తరువులను చేసిరి. అయితే నానాభాషలు మాట్లాడువారున్నచోట్ల మాత్రము ఇంగ్లీషులోనే అన్ని విషయములను బోధించవచ్చుననిరి. అట్టి పరిస్థితి చెన్నపట్నమునందు గలదు. ఇక్కడ గూడా యేభాషలో నేర్చుకొన్న వారికి ఆభాషలో నేర్పుటకు ప్రత్యేకముగా డివిజనుల నేర్పాటు చేయుచుండిరి. అందువలన ఖర్చు యెక్కువ గావచ్చును. అయినను అదియే అనుసరణీయమార్గముమాత్ర మగును.

పరిస్థితు లీ విధముగ నుండగా కడప మ్యునిసిపలు హైస్కూలులో ఇంగ్లీషులోనే బోధనము జరుగవలెనని తీర్మానించుట ఆశ్చర్యముగనున్నది. అచట మహమ్మదీయుల సంఖ్య యెక్కువగనున్నందువల్ల అట్టినిర్ణయము చేయబడినటుల దెలియుచున్నది. ఆ కారణము చేత తెలుగులో బోధనము సాధ్యము కాదని త్రోసివేయ నక్కరలేదు. మాతృభాష ఉరుదు అయినవారికి ఆ భాషలోనే అన్ని యంశములును బోధించుటకును, తెలుగు మాతృభాష యైనవారికి అందు బోధించుటకును యేర్పాటుచేయుట మ్యునిసిపాలిటీవారి విధియై యున్నది. కడప తెలుగు మండలమై యింకను అచట హైస్కూలులో తెలుగులో బోధించుటకు దగిన యేర్పాటులను జేయకపోవుట యుక్తముగ లేదు. ఇప్పుడు చేయబడిన తీర్మానముప్రకారము వచ్చే సంవత్సరము ఆంగ్లభాషలోనే బోధనము జరుపునటుల దోచును. తెలుగురానివారికిని, ఉరుదు మాతృభాషగా గల వారికిని ఆ విధముగ నుంచినను ప్రతిక్లాసులోను ఒక సెక్షనునైనను తెలుగులో బోధనము జరుగునటుల నేర్పాటు చేయబడునని తలంచెదము. కొద్దిలోనే యీసంస్కరణమును ప్రారంభించవచ్చును. ఇది ముఖ్యముగ నిప్పుడే జరుగవలసిన సంస్కరణము. వార్ధా విద్యావిధానమును ప్రతి పాఠశాలలోను ప్రారంభింపవలెనను రోజులలో మాతృభాషలోవిద్యా విధానము నేర్పాటుచేసి తీరవలెను. కడప మ్యునిసిపాలిటీవారు యిప్పుడు చేసిన తీర్మానమును సవరించుకొని ఒక సెక్షనులో నైనను ప్రతిక్లాసులోను తెలుగులో బోధన ముండునటుల జేసెదరని నమ్మెదము.

రాజుసందేశము

జార్జిరాజు ప్రకటించిన క్రిస్టమసు సందేశము ఉన్నత సద్భావములతో గూడియున్నది. శాంతిని ప్రేమను పరమార్థములుగ ప్రబోధించుచున్నది. నేడు జరుగుచున్న యుద్ధము స్వాతంత్ర్యమును రక్షించుటకు జేయబడుచున్నదని చెప్పుచు ఆ యాదర్శమును జేరుటకు ప్రయత్నములు చేయబడుచున్నందుకు, యేకభావ మేర్పడుచున్నందుకు ప్రశంసించిరి. "మనము దుష్టత్వమును అణచివేయుటకు పోరాడుచున్నాము. విజయము చేకూరువరకును ఈ విశ్వాసముతోనే పాటుపడుచున్నపుడు వలయుబలమును చేకూరగలదు." అను విశ్వాసమును రాజుగారు గలిగి నేలమీదను, సముద్రముమీదను, విమానముల నుండియు పోరాడు యోధులకు ప్రోత్సాహము నొసంగుచున్నారు.

స్వాతంత్ర్య రక్షణమును గోరు దేశములలో భారతదేశము పేరును గూడ వారు చెప్పిరి. భారతదేశము స్వాతంత్ర్యమునకై పరితపించుచున్నది. ఆయాశయము గూడ స్వాతంత్ర్య రక్షణాశయముతో ఈడేరునని యే భారతీయులు దలంచుచున్నారు. బ్రిటను అట్టిఉన్నతాశయములతో నుండుటచేతనే భారతదేశము నెడల దమ యాశయ మెట్టిదో ప్రకటింపవలెనని కాంగ్రెసు కోరెను. నూత్న సంవత్సరారంభముతో శాంతి యేర్పడిన యెడల భగవంతుని యెడల నెంతో కృతజ్ఞులుగ నుండగలమని రాజుగారు చెప్పినట్లే నూత్న సంవత్సరముతో స్వాతంత్ర్యము సమకూరవలెనని భారతీయులు వాంఛించెదరు. రాజుగారు దెల్పిన సద్భావములు యీ వాంఛా సాఫల్యమునకు మార్గదర్శకము లగునని భావించెదము.

ప్రజాస్వామ్యం

ఆర్థికస్వాతంత్ర్యావశ్యకత

భారతీయులకు క్రిప్సుగారి స్వాతంత్ర్య సందేశము

సర్ స్టాఫర్డుగారు రంగూనుకు వెళ్లిపోవుట

(అ. ప్రె.)

కలకత్తా, డిసెంబరు 26:—

కలకత్తాలో అయిదుదినములుండి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇవాళ ఉదయం రంగూనుకు వెళ్లినారు. ఆయన రంగూనులో నాలుగుదినము లుండి, అక్కడి నుండి చుంకింగుకు వెళ్లెదరు.

భారతీయులకు సందేశము

అసోసియేటెడ్ ప్రెస్సుద్వారా భారతీయులకు తమ వీడ్కోలుసందేశము నిస్తూ, సర్ స్టాఫర్డు గారిట్లనిరి:—

"భారతీయప్రజలకును వారి స్వాతంత్ర్యానికిని మధ్యను ఇప్పుడు ఉన్నట్లు కనుపడుచున్న కష్టములన్నీ రాగల దినములలో తొలగింపబడుననిన్ని, అచిరకాలంలోనే భారతీయ ప్రజలు ప్రపంచంలోని గొప్ప స్వతంత్రజాతులలో తమ స్థానము వాక్రమించి, అన్నిదేశముల ప్రజలు ఆకురతతో కోరుచున్న నిర్మాణాత్మకమైన శాంతి స్థాపించుటకు సహాయమొనర్తురనిన్ని నేను ఆశిస్తున్నాను.

'ఇండియాయొక్క స్వాతంత్ర్యము వాంఛించేవారు ఏజాతికి, మతమునకు చెందినా, వారి అందరి సహకారకృషిని సమీకరించి, ఎంత త్వరగా సాధ్యపడిన అంత త్వరగా ఇండియా స్వాతంత్ర్యమును సాధించవలెను.

దీర్ఘమైన భారత స్వాతంత్ర్యపోరాటము అట్టి మనఃపూర్వకమైన సహకారంవల్లనే జయప్రదము కాగలదు.

నేను ఇండియాలోనున్న కాలమునందు నాకు ఆతిథ్యము, మైత్రి ఉదారంగా నొసంగిన నా అనేక భారతీయమిత్రులకు నా వందనములు కృతజ్ఞత తెలుపుచున్నాను.

విద్యార్థిమహాసభకు సందేశము

న్యూఢిల్లీ, డిసెంబరు 25:—

ఇక్కడ జనవరి 1, 2 తేదులలో సుభాసుచంద్రబోసుగారి అధ్యక్షతను జరుగబోవు అఖిలభారత విద్యార్థి ఫెడరేషను మహాసభ సన్మాన సంఘమువారికి సర్ స్టాఫర్డుక్రిప్సుగారీక్రింది సందేశమును పంపినారు:—

అఖిలభారత విద్యార్థి ఫెడరేషనుకు వారి మహాసభకుగాను నేను నాహృదయపూర్వక అభినందనము లిస్తున్నాను. తమ చర్చల ద్వారా, దేశ స్వాతంత్ర్య కార్యమును ముందుకు నడుపుటకు సహాయపడు వివేకమునుసహనియమములు చేసెదరని నేను ఆశిస్తున్నాను. నూతనస్వతంత్రప్రజాస్వామిక రాజ్యాంగ ప్రణాళికను తయారుచేయడమనే గొప్ప కఠిన కార్యము ఇండియాప్రజల నెదుర్కొనుచున్నది. ఇందు జయము పొందాలనంటే, ప్రతివాడు తన సర్వశక్తులు వినియోగించవలెను.

కలకత్తావిద్యార్థులకు ఉపన్యాసము

కలకత్తా, డిసెంబరు 25:—

"మీరు ఒకజాతిగా మీ స్వాతంత్ర్యం సంపాదించడం, ఇండియాలో మీ మొదటి పని. ఆ విజయం పొందుటకు నాలుగు మాసముల ముందు కన్న ఇప్పుడు అవకాశములు ఎక్కువగా నున్నవి." అని ఇవాళరాత్రి కలకత్తా విశ్వవిద్యాలయ ఇన్‌స్టిట్యూటు హాలులో విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ సర్ స్టాఫర్డు క్రిప్సుగారు పలికిరి. పూర్వము వైసు ఛాన్సెలరుగా నుండిన డా॥ శ్యాంప్రసాద ముఖర్జీగారు అధ్యక్షత వహించిరి.

స్వాతంత్ర్యము సంపాదించిన తర్వాత, రాజ్యాంగప్రణాళిక పరిస్థితి రూపము ఎలా ఉన్నా, అది తయారు చేయులో నూతన ఇండియాయొక్క అధికారమును పరిపాలనవారి చేతులలో అనగా సామాన్యప్రజలు, కార్మికులు, కర్షకుల చేతులలో ఉంచబడునని తా మాశించుచున్నట్లు సర్ స్టాఫర్డుగారు పల్కిరి. వీరు శతాబ్దప్రాయపు సామ్రాజ్యత్వ ఫలితంగా నిరక్షరాస్యులైనా, రాజకీయ విద్యాహీనులైనా, ఇండియా జీవితానికి వారి నిజమైన వెన్నెముకగా నుంటున్నారు.

నూతన ప్రపంచవ్యవస్థ

వ్యవస్థభావమును విపులముగా వ్యక్తపరచుచు, సర్ స్టాఫర్డుగారు ఇట్లనిరి:—"ప్రభుత్వములు ఈవాడు ఉన్నట్లు నిన్న అధికార వర్గులు ప్రతినిధులుగా మన్నంతకాలము మాత్రమే ప్రజల ముఖ్య కార్యక్రమము కొనసాగునని నా నమ్మకము. పేదరాజ్యమే గాక యాదర్శంగా ప్రజాస్వామ్యము విజయవంతముగా నున్న [illegible] ప్రజలును [illegible] లోక ప్రజాస్వామ్య మనగా కేవలం రాజకీయ ప్రజాస్వామికము గాక, ప్రజల రాజకీయ చర్యలను బలమిచ్చు ఆర్థిక ప్రజాస్వామిక మని గూడ నా అర్థము. అలాటి ప్రజాస్వామ్యము, మన ప్రపంచమును సృష్టించుటలో అధికారం గలిగియుండ వలెనంటే, ఒకజాతిలోని ప్రజలందరికి సంపూర్ణముగా, నిజంగా ప్రతినిధిగానుండుట మాత్రమే గాక, కొన్ని కొన్ని నియమిత, నిశిష్టవర్గముల ప్రతినిధిగానుండుటే గాక, ప్రపంచమందలి అన్ని జాతులలోను విస్తారంగా వ్యాప్తమైయుండవలెను. ఈ ఆశ వారికలదు కాబట్టియే, గొప్ప ఇండియాఖండము ప్రపంచ స్వాతంత్ర ప్రజాస్వామ్యమునందు చేరవలసినదని నేను అంతి ఎక్కువ ఆదుర్దాతో నున్నాను. ప్రజాస్వామ్య స్వరూపము సేవంతముఖ్యముగా బాధించును. అందులో ప్రజాస్వామ్య నిజమైన సారము అందుంటే చాలు"

పశ్చిమ ప్రజాస్వామ్యములు

పశ్చిమ ప్రజాస్వామ్యముల గురించి తాను కేమో మంచి అభిప్రాయము లేదని సర్ స్టాఫర్డు గారన్నారు. ప్రతిదేశము తన స్థితిగతులకను గుణ్యమైన ప్రజాస్వామ్యరూపమును తయారు చేసుకొనవలెనని వారి అభిప్రాయము. రూపము ఎలాగున్నా, స్వపరిపాలన, స్వనాయకత్వాధికారము సామాన్యప్రజలచేతులలో నుండుట ముఖ్యము. వారే స్వలాభప్రయోజనాయత్తులు పలుకుబడినుండి తగుచిత్రంగా అప్పించుకొని, ఆ ఉద్దేశములను ఏకమనస్సుతో పనిచేయగలరు. శాంతి, ఉత్తమజీవితము, సౌఖ్యము, ఆరోగ్యము, ప్రతివారు తమ ఉద్దేశములని చెప్పుకొనును. అధికారము కలిగి, సౌకర్యము లనుభవించేవారు ఇవి సాధించడానికి ఇప్పుడు అడ్డుగా నున్నారు. అభివృద్ధి మార్గమునందు ఈ అడ్డులను భారము ద్వారా తొలగింప వీలులేదు. మొత్తము ప్రజలు రాజకీయ ఆర్థికాధికారమును సంపాదించినప్పుడే అవి పోగలవు.

గ్రేటు బ్రిటనులో ఇప్పుడు అనేకమంది నూతన ప్రపంచమునుగురించి మాట్లాడుదురూ, ఏమిజరిగినాసరే, తరిగి ఆగస్టు 1939 నాటిస్థితులకు తిరిగి వెళ్లమని తెలుపుట సంతసింపదగిన సంగతి. ఇంగ్లాండులో అనేకమంది కన్సర్వేటివులు, ఇతరులు ఇప్పుడు మనఃపూర్వకముగా ఆదృష్టిని అంగీకరిస్తున్నారు. ఆదృష్టినే ఉంచుకొని, తమ వ్యక్తిగత ఆస్తులకు ఏమి సంభవించినా, దానిని ఆచరణలో పెట్టినే, అప్పుడు ఇంగ్లాండుకు సంబంధించినంతవరకు, సామాన్యప్రజలుకోరే అధికారము కొంతమంది ప్రత్యేకవర్గములనుండి వారిచేతిలోనికి రాగలదు. ఏ ప్రత్యేకవర్గముగాని, పార్టీగాని స్వలాభంకొరకు త్రోసివేయు వీలులేనివిధంగా, ఆర్థిక పునాదులమీద గట్టిగా ఆధారపడిన రాజకీయ ప్రజాస్వామ్యమును క్రమవికాసం అభివృద్ధిచేయుట తమ ఉద్దేశమని సర్ స్టాఫర్డు గారు నొక్కి చెప్పిరి:

సర్ స్టాఫర్డు క్రిప్సుగారికి స్వాగతమిచ్చుచూ డా॥ శ్యాంప్రసాద ముఖర్జీగారు, జాతిమతవర్గ దేశభేదం లేకుండా బాధపడేవారిని ధైర్యంగా రక్షించేవారిలో నొకడు సర్ స్టాఫర్డు అని తెలిపి, అతనిని ఇండియాకు నిజమైన స్నేహితుడని స్వాగతమిచ్చు చుంటిమనిరి.

రవీంద్రుని చూచుట

కలకత్తా, డిశంబరు 25:—

కవిసార్వభౌము రవీంద్రనాథ టాగూరుగారిని వారిబోల్పూరు శాంతినికేతనమందు ఇవాళరాత్రి 7-30 ఘంటలకు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు దర్శించి సుమారు ఒకఘంటసేపు సాధారణ రాజకీయ పరిస్థితుల గురించి చర్చించిరి.

చైనా ప్రజలకు మేలుకోరుచు రవీంద్రుడు మార్షల్ చియాంగ్‌కైషేకుగారికి వ్రాసిన లేఖను సర్. స్టాఫర్డుగారు తమతో తీసికొని పోవుచున్నారు.

సర్. స్టాఫర్డుగారు ఇవాళ సాయంత్రం బెంగాలు ప్రధాని ఏ. కె. ఫజ్లులుహకుగారిని వారి గృహమందు దర్శించిరి.

మీరినేకాక శివనాథ శాస్త్రీ ఎం. ఎల్. ఏ. గారిని, వైశాఖ వెల్లిన కాంగ్రెసు వైద్యదళ సభ్యుడైన డా॥ దేశేశముఖర్జీగారిని చూచిరి.

బెంగాలు లాడు రవిన్యాయమను వైదీర్మను సర్ ఫ్రాన్సిసు ఫ్లాడుగారితో కలసి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు బెంగాలు ప్రధానన్యాయమూర్తి గారితో టీ పుచ్చుకొనిరి.

బొంబయి కాంగ్రెసు

శాసనసభా పక్ష సమావేశము

బొంబాయి, డిసెంబరు 26:—

కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా నిచ్చిన తరువాత కాంగ్రెసుశాసనసభా పక్ష సమావేశం యివ్వాళ 2 గంటలకు జరిగింది. రెండు రోజులిది జరుగవచ్చు.

మాజీప్రధాని బి. జి. ఖేర్ గారు అధ్యక్షత వహించిరి. పర్దాసుపటేలుగారు సభకువచ్చిరి. 70 మందిపైగా సభ్యులు హాజరైరి.

(అ. ప్రె)

పం॥ రాష్ట్రీ ఫార్వర్డు బ్లాకు

లక్నో, డిశంబరు 26:—

పం॥ రాష్ట్రీయుల ఫార్వర్డు బ్లాకు కార్యవర్గ సమావేశము డిసెంబరు 21, 30 తేదీలందు జరుగును. [illegible]

(అ. ప్రె)

కాంగ్రెసు-ముస్లిం లీగు

ఆరోపణలు [illegible] తేలవలెనంటు

హక్కు [illegible] క్రిప్సు [illegible] వివరములు

కలకత్తా, డిసెంబరు 26:—

నిన్న సర్ స్టాఫర్డు క్రిప్సుగారికి ప్రధాన మంత్రి ఫజులుల్ హక్ గారికి జరిగిన చర్చల విశేషములు నేడు ఒక ప్రకటనగా వెలువడినవి:

చర్చ మతిసమస్యలమీదను, వాని వలన భారత రాజకీయాభివృద్ధికి కలుగు నాటంకమును గూర్చియు జరిగినవని తెలియును.

కాంగ్రెసు పత్రికలు ముస్లిం లీగు మీదను, ముస్లిం నాయకులమీదను చేసే ప్రచారం వల్ల మత సమస్య పరిష్కారం కాకుండా భంగం కలుగుచున్నట్లు ప్రధాన మంత్రి క్రిప్సుగారితో చెప్పినట్లు ఆ ప్రకటనలో కలదు. రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వములు ముస్లిములయెడ చేసిన అన్యాయములను ప్రకటింపవలెనని కాంగ్రెసు పత్రికలు కోరినన్నీ వాగు వాటిని ప్రచురించగా కాంగ్రెసు పత్రికలేవో, ఒక్కటితప్ప, వానిని ప్రకటించలేదు. ప్రకటించకపోగా, జిన్నాగారిని ముస్లిం నాయకులను తిట్టుతూ, ముస్లిముల ఆరోపణలన్నీ అబద్ధాలని ప్రచారం చేసినవి.

రాయలు కమిషను

బెంగాలులో హిందువులు తమ ప్రభుత్వం మీద చేసిన ఆరోపణల విచారణకు రాయలు కమిషనును నియమించిన, సిద్ధముగ నున్నట్లు హకుగారు సూచించిరి.

సర్ స్టాఫర్డుగారు జరిగిందేమో జరిగింది. భవిష్యత్తున యీ సమస్య యే విధంగా పరిష్కారమవుతుందో ఆలోచించవలెనని రి. అప్పుడు హక్ గారు ముస్లిములు కాంగ్రెసు పరిపాలనమీద, హిందువులు ముస్లిం పరిపాలన మీద చేసిన ఆరోపణల నిజానిజాలు తేలిందాకా యింతవరకు ఉభయత్ర యేర్పడ్డ క్షోభం పోదనిరి. రాయలు కమిషను నియమించవలెనని పట్టుపట్టేటట్లు ఆయన సర్ స్టాఫర్డుగారితో చెప్పిరి. అధిక సంఖ్యాక అల్పసంఖ్యాక జాతులమధ్య ముఖ్యాంశముల విషయములో గల భేదాభిప్రాయములను పరిష్కరించుకోటానికి సర్ సికిందరు హయాతు ఖాన్ గారు సూచించినటుల ఒకచిన్న రాజకీయ సమావేశం, అన్నిపక్షాల ప్రతినిధులు చేరినదానిని జరిపినయెడల యిష్టమేనని రి. అల్పసంఖ్యాకసమస్య తృప్తికరంగా పరిష్కారమైనే తప్ప భారత రాజ్యాంగాభివృద్ధి జరగకుండా ఆపియుంచితేనే భారతదేశంలో శాంతి భద్రంగా ఉంటుందనికూడా వారు క్రిప్సుగారితో జెప్పిరి. (అ. ప్రె.)

అఖిలభారత మిత వాద మహాసభ

ప్రతినిధులు రా ప్రారంభించుట

(అ ప్రె)

అలహాబాదు, డిశంబరు 26:—

రేపు ఇక్కడ మేయోహాలులో ప్రారంభం కానున్న అఖిలభారత మితవాదమహాసభకు ప్రతినిధులు నిన్నరాత్రి ప్రారంభించినారు. నిన్నరాత్రి వచ్చిన బొంబాయిప్రతినిధులలో సర్ కవాజ్జీ జహాంగీరు, వి. యన్. చందావర్కరు (పదీసమేతంగా) ప్రా. ఆర్టేకరు, భరూచా గారుండిరి. వారిని రైల్వేస్టేషనువద్ద సన్మానసంఘాధ్యక్షుడు పండిత ఇక్బాల్ నారాయణ శాస్త్ర, ప్రకాశనారాయణ సక్సేనా, మోహినీ చింతామణి కన్యగార్లు ఇతర సన్మానసంఘసభ్యులు స్వాగతమిచ్చారు.

ఆనారోగ్యంవల్ల నిన్నరాత్రి రావలసిన సర్ చిమన్‌లాలు సితాల్వాడుగారు రాలేదు. సర్ సి. వై. చింతామణిగారికి తిరిగి ఉబ్బసం జబ్బు ఎక్కువైనది. కాని, వారు మహాసభకు రాగలరని ఆశింపబడుచున్నది.

అధ్యక్షుని ఆగమనము

మితవాద మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన డా॥ ఆర్. పి. పరంజిపైగారు పూనా నుండి ఇవాళ ఉదయంవచ్చినారు. వారికి స్టేషను వద్ద సన్మానసంఘాధ్యక్షులు, కార్యనిర్వాహకులు, మోహినీ చింతామణి కన్య, ప్రకాశ నారాయణ సక్సేనాగార్లు ఇతరులనేకమంది స్వాగతమిచ్చారు. వారిని పుష్పమాలలతో ముంచివేశారు. ప్రయాగ సేవాసమితి బాలభటులు జోహారు లర్పించిరి. గ్రూపు ఫోటో తీసుకొనబడినతర్వాత, డా॥ పరంజిపైగారిని డా॥ సచ్చిదానంద సిన్హాగారియింటికి తీసుకొనివెళ్ళిరి. అపుడు వారు సన్మానసంఘ కార్యనిర్వాహకులలో నొకరైన సురేంద్ర వాఘవర్మగారి అతిథిగా నుందురు.

పరంజిపైగారితో రావుసాహెబు పి. యస్. వైద్య, ప్రా॥ ఆర్. హెచ్. కేల్కారు, యస్. జి. వాజీగార్లుండిరి.

ఇవాళ మధ్యాహ్నం విదర్భ ఫెడరేషను కాన్ఫిలు సమావేశము జరిగినది.

మహాసభ రేపు ప్రారంభమగును.

పోరాటమునకు సిద్ధముగండు

డా॥ రాజేంద్రప్రసాదుగారి ఉద్బోధము

వార్ధా, డిసెంబరు 25:—

[illegible] రాష్ట్రీయ కాంగ్రెసు, [illegible] శిబిరములో సమన్వయించుచు కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు డా॥ రాజేంద్రప్రసాదుగారు 1921 సం॥ లగాయతు కాంగ్రెసు ఉద్యమమును వివరించెను. అప్పుడు అంతికలహములు లేవనియు, ఇప్పుడు విభేదములు హెచ్చినవనియు ఆయన చెప్పెను. లీగువారితో రాయబారములు విఫలమైనను తాము నిరుత్సాహపడలేదనియు, ఐకమత్యమునకై జనసామాన్యము నడుమ విజ్ఞాపనము గావించుచుండిరనియు ఆయన చెప్పెను.

రాబోవు పోరాటమునకు సిద్ధముకావలెనని కోరుచు నిర్మాణ కార్యక్రమముయొక్క ఆవశ్యకతను ఆయన స్పష్టపరిచెను.

డా॥ రాజేంద్రప్రసాదుగారికి వార్ధా నాతా [illegible] ఆరోగ్యదాయక [illegible] చేత [illegible] లపాటు యిచ్చినట్లు తెలియుచున్నది. (అ. ప్రె)

ప్రజాప్రతినిధిపరిషత్తు

ముఖ్యము

మున్షీగారి అభిప్రాయము

సమరమునకు పూర్వమే బ్రిటను అంగీకరించును

(అ. ప్రె)

బొంబాయి, డిసెంబరు 26:—

"అధునిక రాజకీయ జీవిత నిర్మాణములో 1787 నుండి ప్రపంచమంతటిలోను ప్రజాప్రతినిధి పరిషత్తు ముఖ్యమైనభాగంగా నుండినది" అని బొంబాయిప్రభుత్వమున పూర్వం హోంమంత్రిగ నుండిన కె. యం. మున్షీగారు ఒకసంభాషణలో పల్కి, ప్రజాప్రతినిధి పరిషత్తును కాంగ్రెసు కోరుటను సమర్థించుచున్నారు.

మున్షీగారు ఇంకా ఇలాఅన్నారు:—

"ప్రజాప్రతినిధి పరిషత్తు స్వయంనిర్ణయాధికారమును, రాజకీయ స్వాతంత్ర్యచిహ్నముగా సర్వదా అంగీకరింపబడినది.

1914-19 సం॥పు మహాసంగ్రామం తర్వాత, యీరాష్ట్రములోని అనేక ప్రాంత, క్రొత్తజాతులను తమ ప్రభుత్వవిధానము నిర్ణయించుటకుగాను వయోజన వోటింగు హక్కుపైన ప్రజాప్రతినిధి పరిషత్తులను సమావేశపరుపవలసినదని మిత్రమండలి వారు కోరారు. ఆంతరంగిక విభేదాలను పరిష్కరించుటకు అది ఒక్కటేమార్గమని గుర్తింపబడినది. కాబట్టి ఇలా జరిగింది. బ్రిటిషు కామన్వెల్తులోకూడ ప్రజాప్రతినిధిపరిషత్తులు ఏర్పరచబడినవి. కాని, అనేకములలో, అప్పటున్న వలసదేశ శాసనసభా సభ్యులే పరిషత్సభ్యులను ఎన్నుకొనిరి. అందువల్ల, బ్రిటిషు కామన్వెల్తుకు ప్రజాప్రతినిధిపరిషత్తుసంగతి బాగా తెలియదని చెప్పుట తప్పు.

ఉదాహరణలు

1864 లో జరిగిన క్వెబెకు కాన్ఫరెన్సు కెనడాకు ఒకరాజ్యాంగ పద్ధతిని సిద్ధపరచినది. దానిని కొద్దిమార్పులతో బ్రిటిషు పార్లమెంటు అంగీకరించి బ్రిటిషు ఉత్తర అమెరికా సమ్మేళనముగ చేసినది. 1891 లో జరిగిన జాతీయ ఆస్ట్రేలియను కన్వెన్షను అప్పుడు ఆస్ట్రేలియా భాగములుగానుండిన వలసరాజ్యముల శాసనసభలు ఎన్నుకొనిన ప్రతినిధులతో ఏర్పడినది. రాజ్యాంగ ప్రణాళికను ఈ సమావేశము తన ఉపసంఘముల ద్వారా తయారుచేసినది కలోనియలు పార్లమెంటులచే ఎన్నుకొనబడిన ప్రతినిధులుగల మరొక కన్వెన్షను 1897లో సమావేశపరుపబడినది - అది స్వయంనిర్ణయసూత్రమును అనుసరించడానికి కావాలని సమావేశపరుపబడిన ప్రజాప్రతినిధిపరిషత్తుగా నుండెను. ఆకన్వెన్షను ఒక బిల్లును తయారుచేసినది. దానిని అప్పటి స్టేటు సెక్రెటరీ అంగీకరించెను. అది 1900 సం॥పు కామన్వెల్తు చట్టమయినది.

"1908 లో దక్షిణాఫ్రికాలోని వలసకలోనియలు పార్లమెంటు దిగ్బంధంలో ఒకకన్వెన్షను జరిపినది అది 1909 లో దక్షిణాఫ్రికా యూనియనుకు ఒక రాజ్యాంగప్రణాళిక బిల్లును సిద్ధముగా తయారుచేసినది బ్లాంఫాంటీను కన్వెన్షనులో చేయబడిన సవరణలతో ఆ బిల్లు 1 2 1 సం॥పు దక్షిణాఫ్రికా కాన్‌స్టిట్యూషనుచట్టము అయినది.

బ్రిటిషువైఖరి

బ్రిటిషు కామన్వెల్తులో స్వపరిపాలనా సౌకర్యం దానంగా యివ్వబడనేలేదు ప్రతిసారి సంధి సత్రీయంగానైని అన్యథాగానైని సాగిన పోరాటఫలితంగా జరిగినది; ప్రతిసారీ, ఒక ప్రజాప్రతినిధిపరిషత్తు సూచనలను తయారుచేసినది. ప్రతిమారీ వ్యవహారంలో బ్రిటిషుపార్లమెంటుకును, ఆయా డొమినియనుకును జరిగిన సంధిమీద రాజ్యాంగప్రణాళిక ఆధారపడినది. ఇది ఐరిషు ఫ్రీ స్టేటు ఏర్పడుటలో స్పష్టమైపోయినది, దాని రాజ్యాంగ ప్రణాళిక గ్రేటుబ్రిటను, దక్షిణ ఐర్లండు సంతకంచేసి, బ్రిటిషుపార్లమెంటు, ఐరిషు ప్రజాప్రతినిధి పరిషత్తులచే ఆమోదింపబడిన సంధి పైన ఆధారపడినది

ఈ ప్రతిసందర్భమును, ఇష్టపడని అల్పసంఖ్యాకులన్నా, ప్రజాప్రతినిధి పరిషత్తు బ్రిటను యొక్క సద్భావంతోగాని, ఉదాసీనాంగీకారంతోగాని, సమావేశ పరుపబడినది. అలా సమావేశ పరచుట తన స్వప్రయోజనమునకు అగత్యమని బ్రిటనుభావము. ఇండియా స్వపరిపాలిత రాష్ట్రపు ప్రతిపత్తి పొందుటకు బ్రిటిషు రాజనీతిజ్ఞులు సమ్మతించినట్లయిన, ప్రజాప్రతినిధిపరిషత్తే తత్క్షణమే జరుపదగు వ్యవహారం కాగలదు."

సభాధ్యక్షుడగు డా॥ రాజేంద్రప్రసాదుగారు 1921 సం॥ లగాయతు కాంగ్రెసు ఉద్యమమును వివరించెను. అప్పుడు అంతికలహములు లేవనియు, ఇప్పుడు విభేదములు హెచ్చినవనియు ఆయన చెప్పెను. లీగువారితో రాయబారములు విఫలమైనను తాము నిరుత్సాహపడలేదనియు, ఐకమత్యమునకై జనసామాన్యము నడుమ విజ్ఞాపనము గావించుచుండిరనియు ఆయన చెప్పెను.

రాబోవు పోరాటమునకు సిద్ధముకావలెనని కోరుచు నిర్మాణ కార్యక్రమముయొక్క ఆవశ్యకతను ఆయన స్పష్టపరిచెను.

డా॥ రాజేంద్రప్రసాదుగారికి వార్ధా నాతా [illegible] ఆరోగ్యదాయక [illegible] చేత [illegible] లపాటు యిచ్చినట్లు తెలియుచున్నది. (అ. ప్రె)

సేనలకు సామ్రాట్టుని సందేశం

సామ్రాజ్యస్థ దేశములన్నింటికిని కృతజ్ఞత

క్రైస్తవనాగరికతను రక్షించుటకు యుద్ధముచేయుచున్నా రనుట

లండను, డిశంబరు 25:—

క్రైస్తవ మత స్థాపనాచార్యుడగు ఏసుక్రీస్తు జన్మదినోత్సవమగు క్రిస్టమస్ డే నాడు సామ్రాజ్యస్థ దేశములన్నిటికిని బ్రాడ్‌కాస్టు సందేశమొ సంగుచు సార్వభౌము డిట్లు చెప్పెను:—

క్రిస్టమసు అను పేరబరగు మహోత్సవము శాంతి ప్రతిపాదకమును, కుటుంబమునకు సంబంధించినదియునగు ఉత్సవమైయున్నది. స్వతంత్ర ప్రజలందరికిని ప్రేమ, శాంతి అత్యంత ప్రియములు. ఈ శాంతి ప్రేమలే కుటుంబములకు రత్నగానున్నవి. ఇవియు నిజమైన శాంతి మన్నారయములల్లో నున్నది. మానవకోటి ప్రియతమముగానెంచు సిద్ధాంతములనన్నిటిని కాలుపాలుచేయు పాలిసీని బలిష్ఠములగు కొన్నిరాజ్యములవా రవలంబించుచుండుట యిక్కాలమున మహాపర్యవసానకరముగా పరిణమించుచున్నది. మన ప్రజలను సంచలింపజేసి ఇంతవరకు ఏ యుద్ధమునందును కనివిని యెరుగని విధమున మనప్రజలకు ఐకమత్యము కలుగజేసినదియే. అధర్మమును, క్రూరత్వమును ప్రతిఘటించి పాండుచున్నట్లు మనము తలంచుచున్నాము. ఈనిశ్చయమే మనకు బలమొసంగి విజయము కలుగువరకు మనము పట్టుదలతో ప్రయత్నించుటకు కారణభూతమగును.

ముందు జరుగవలసినపనికై మనము మూవచ్ఛక్తుల, ధైర్యముతో, నమ్మకముతో యేర్పాటులు చేయుచున్నాము. మన నౌకాదళమునకు సహజమగు ధైర్యసాహసములకు మనముగర్వించుచున్నాము. మరియు కృతజ్ఞులముగా నుండనున్నాము. ఈనాల్గుమాసముల నుండియు మన నౌకాదళము నిరంతర క్రూరయుద్ధజ్వాలల నెదుర్కొనవలసివచ్చినది. మన నౌకాశ్రయ మనిశ్చయ వాణిజ్యనౌకలలోను, మందుగుండుసామాగ్రి ఓడలలోను, ట్రాలరులు, క్రిఫెబాటులు అనబడు పడుపడవలలోను సముద్రమందు సంచారము చేయు ప్రతిసామ్రాజ్యస్థ దేశమునకు అనివార్యుద్దేశ్యము. మహత్తరమైన ఈ నౌకాదళము నందలి ప్రతి మానవునికి, ఉన్నతోన్నతాధికారుల నుండి నిన్నచేరిన పిల్లవాడివరకు ప్రతివానికి నా ప్రజలందరి యొక్కయు, నా యొక్కయు కృతజ్ఞతా పూర్వక సందేశము నంపుచున్నాను.

మన నౌకాదళముతో చేతులు కలిపి మనలను రక్షించుచున్న విమానదళమునకు కూడ ఈ సందేశముచే నేను పంపుచున్నాను. తమ తండ్రుల శౌర్యసాహసములను మించు పనులనువారు చేయుచున్నారు

సామ్రాజ్య సేవలకును, ముఖ్యముగా దూరదేశములనుండి వచ్చువారికిని, ఈ దేశమునుండి ఫ్రాంసు జిల్లిన సేనలో చేరియున్న వారికిని ఒక మాట చెప్పదలచి యున్నాను. వారిపని చాల కష్టతరమైనది. కనిపెట్టుకొని యుండుటే వారి పనియై యున్నది. వేగిరయుండుటకు యెంత ఓర్పు, ఎంగి నిగ్రహము అవసరమో వేరుగా చెప్ప నవసరములేదు కాని సమయము వచ్చినప్పుడు తమ సైన్యములనుచేరి నన్ను సాంప్రదాయములకు తగినవిధమున వారు పోరెదరని నమ్మకముతో చెప్పగలను.

సేనలలోను, వారి నౌకాదళములలోను, వైమానిక దళములలోను దేశసేవచేయు తరుణమచున్నవారందరికిని శుభసందేశము నంపుచున్నాను. విస్తారమగు మన సామ్రాజ్యమునందలి స్త్రీపురుషులు తమతమ కార్యములలో అప్రమత్తులై యున్నారు. అందరును ఒక్క ఉద్దేశ్యముతోనే పనిచేయుచున్నారు. ప్రపంచ ప్రజలకు స్వేచ్ఛతంత్ర్యదానము గావించుచుద్దేశ్యముతో తమ సర్వస్వము త్యాగముచేయుటకు బ్రిటిష్ నానాజాతి సమితిలో చేరిన దేశములన్నియు, ఒక్కటుంబమువలె ప్రయత్నించుచున్నవి. సామ్రాజ్యమంతయు, అధినివేశములన్నియు, భారతదేశము, చిన్నదైనను సరే, పెద్దదైనను సరే ప్రతి కాలనీయిట్టిమహత్తరమగు ఉద్దేశ్యముతోనే పనిచేయుచున్నవి. అన్నిటికంటియు తోడ్పడెదనను వాగ్దానమునుపట్టినవి. ఈ తోడ్పాటుకు మనము తగినంతగా కృతజ్ఞతా యెన్నటికిని తెలియజేయజాలము. ఇంతకుపూర్వ మెప్పటికును యింత ఏకీభావముతో, ఇంతపట్టుదలతో యుద్ధముజరిగియుండలేదు. నా ప్రజలను, శౌర్యవిక్రమములగల ఫ్రెంచివారిని బంధించునది క్రైస్తవనాగరికతను రక్షించు మహోద్దేశమేయని హృదయపూర్వకముగా నమ్ముచున్నాను. ఏ యితిహాసపద్ధతియైనను నిజమైన నాగరికత నిర్మింపబడజాలదు. రానున్న కష్టకాలములోను, మానవులందరికిని వాంఛనీయమగు సంధి చేసుకొనునప్పుడును ఈవిషయమును మనము జ్ఞాపకముంచుకొనెదముగాక!

నూతన సంవత్సరము పైకొనుచున్నది. అది యెట్టిదిగానుండునో మనము చెప్పలేము. ఒక దేశ జీవితమునే మార్చివేయగల కొనితెచ్చుచోధగనంగనికి మన మెంతో కృతజ్ఞులమై యుండవలయు! ఇట్లుగాక యుద్ధమే జరుగవలసివచ్చినచో మనము చలించక అసమానధైర్యముతో యుద్ధము చేసెదము. భూమండలపై ఉన్న భగవంతుడు మనము రక్షకులమై, యుద్ధవిజయులుగా నుండునుగాక!"

ఈ బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించినస్వరము సార్వభౌముడు తన గదిలో నొంటరిగా కూర్చుండెను. సంతోషకరమగు క్రిస్టమస్ బ్రాడ్‌కాస్టు సందేశము బ్రాడ్‌కాస్టు చేయుటకు ఆయన సంకల్పించియుండలేదు. కాని యుద్ధమువలన ఆయన క్రిస్టమస్ సందేశము నొసంగదలచెను. బ్రాడ్‌కాస్టు చేయుటకు పూర్వము సార్వభౌముడు తన భార్యతోను, తమ యిరువురు కుమార్తెలతోను క్రిస్టమస్ విందారగించి 3 గంటలకు తన గదిలోనికి వెళ్లి దూరశ్రవణయంత్రముసెదుట నిలుచుండి సామ్రాజ్యమున కంతటికిని సందేశమంపెను.

సందేశము బాగుగా వినబడెను

లండన్, డిసెంబరు 25:—

సార్వభౌముని బ్రాడ్‌కాస్టు సందేశము బాగుగా వినబడినట్లు ప్రసంగమువందలి అనేకప్రాంతములనుండి వార్తలు వచ్చినవి. మొదటినుండియు చివరవరకు సందేశము బాగుగా వినబడెనని మెల్‌బోరనునుండి వార్తవచ్చినది. కాంబరులోను, ఎడెన్‌సను ఐలెండులోను బ్రాడ్‌కాస్టు సందేశము వారు బాగా వినబడెను

(రూటరు)

బందీ స్టీమరు

"డుసెలుడార్ఫు" ఆత్మనాశనంచేసుకోకుండ కాపలా

బాల్టిమోర్ (పెనాంగ్) డిశంబరు 25:—

పట్టుపడిన జర్మను స్టీమరు "డుసెల్డార్ఫు" పట్టుపడిన నావికులతో కూడ పెనాంగ్‌కు నాలు బాటిన మొదటి బందీ స్టీమరును, చూచుటకు అనేకమంది వచ్చిరి. దానిపై బ్రిటిషు పతాకం జర్మనీ పతాకమునకు పైగా ఎగురుచున్నది. స్టీమరు డెక్కులపై బ్రిటిషు నావికులతో కాపలా కాయుచున్నారు.

బందీస్టీమరు ఇసుకలో కూరుకపోవుటకు ప్రయత్నించునేమోయనుకొనుచు అనుమానంచే, అరీతిగ పదంతులు వ్యాపించుచున్నందున, అమెరికా అధికారులు చాల శ్రద్ధవహించిరి. కాల్వ సన్నగనున్నచోట సాధారణంగా అన్నిస్టీమరులు స్వశక్తిపై ప్రయాణం చేయును. "డుసెల్డార్ఫు"ను అట్లు ప్రయాణం చేయనివ్వక వేరొక స్టీమరుచే లాగించిరి (రూటరు)

చీనా దిగ్బంధనం

తీరమంతా జాపాను వశవరచుకొనుట

శత్రునౌకలకు ప్రవేశంలేదు

టోకియో, డిశంబరు 25:—

జాపాను నౌకాదళంవారు చీనా సముద్రమునందు నాల్గు భాగములగనేసి నాల్గు దళముల అధికారమునందుంచినట్లు, సామ్రాజ్య కేంద్రనౌకాదళ కార్యాలయంప్రకటించెను. చీనా ప్రాంతములందు అడ్మిరలు ఒయికావాగారు సర్వాధికారంవహించుదురు.

చీనా సముద్రతీరమంతయు 2850 మైళ్లవరకు శత్రువుల స్టీమరులు రాసవరంలేకుండ బంధింపబడెను. యాంగ్టి నదీముఖమునుండి యూనోవరకు 800 మైళ్లమేర పూర్తిగ జాపాను నౌకాదళం వశమయియున్నది.

వెంచో, పుచో, స్వాటో మున్నగు రేవుస్థలములన్నింటి రాకపోకలు నిలచిపోయినవి.

హైనాను, స్వాటో రీవులను జాపాను వశపరచుకొన్నది (రూటరు)

జెయిలులో తిరుగుబాటు

లండనుడరీ రిపబ్లికనులు

5 గంటలు పోలీసుతో పోరుట

లండను, డిసెంబరు 25:—

లండనుడరీ జెయిలునందు రిపబ్లికనులు ఖయిదీలు 60 మంది తిరుగబడి ఐదు గంటలసేపు నానా అల్లరిచేసిరి. వీరు ప్రభుత్వ విరోధులని యుద్ధకాలమునందు జెయిలులో నుంచబడిరి.

ఖయిదీలు ముగ్గురు వార్డరులను అణచివేసి, ఒక కొట్లోనుంచి తాళములు వేసి, జెయిలులో నొక భాగమును వశపరచుకొనిరి. పరుపులు తనలపెట్టి, కుర్చీలు బల్లలు కాల్చివేసిరి. విప్లవగీతములుపాడి, పతాకము లెగురవేసి, విధిపోయే వారందరిని హెచ్చరించుచు కేకలువేసిరి. పోలీసువారు రివాల్వరులను బర్మరులతోను తుపాకులను కన్నులు చేసిరి. ఖయిదీలు చివరకు కొట్లోనుండి సీసాలతోను మేకులుగల బల్లలతోను ఎదుర్కొనిరి. పోలీసువారు వారిని వశపరచుకొనుటకు విఫలులైన పిదప, ఫైరింజనులతోడువారు నీళ్లుగొట్టి వారిని వశపరచుకొనిరి. (రూటరు)

యోగించినదూరశ్రవణయంత్రము నీ సార్వభౌముడుపయోగించెను. క్రిస్టమసునాడు బ్రాడ్‌కాస్టు చేయుటకు ఆయన సంకల్పించియుండలేదు. కాని యుద్ధమువలన ఆయన క్రిస్టమస్ సందేశము నొసంగదలచెను. బ్రాడ్‌కాస్టు చేయుటకు పూర్వము సార్వభౌముడు తన భార్యతోను, తమ యిరువురు కుమార్తెలతోను క్రిస్టమస్ విందారగించి 3 గంటలకు తన గదిలోనికి వెళ్లి దూరశ్రవణయంత్రముసెదుట నిలుచుండి సామ్రాజ్యమున కంతటికిని సందేశమంపెను.

సందేశము బాగుగా వినబడెను

లండన్, డిసెంబరు 25:—

సార్వభౌముని బ్రాడ్‌కాస్టు సందేశము బాగుగా వినబడినట్లు ప్రసంగమువందలి అనేకప్రాంతములనుండి వార్తలు వచ్చినవి. మొదటినుండియు చివరవరకు సందేశము బాగుగా వినబడెనని మెల్‌బోరనునుండి వార్తవచ్చినది. కాంబరులోను, ఎడెన్‌సను ఐలెండులోను బ్రాడ్‌కాస్టు సందేశము వారు బాగా వినబడెను

(రూటరు)

మ్యూనిచ్ బీరుహాలులో హిట్లరు ఉపన్యసించేసమయంలో బాంబుప్రేలినందుకు కారణ మేమా యని పరీక్షించుచున్న జర్మను కడియారపు నిర్మాణప్రవీణులు.

పశ్చిమరంగం

క్రిస్మసు వేడుకలు

డివెలరాగారి శాంతిప్రబోధము

విమాన సంచలనము

ప్యారిస్, డిసెంబరు 25:—

జర్మనులు పలుమారు ముందుకు దండెత్తి రావలెనని యత్నించిరి. కాని వెనుకకు తరిమివేయబడిరి ప్రధానమైన విమానపోరాటము లేవియు జరుగలేదు. ఫ్రెంచి విమానములు 26 పర్యాయములు వేసవాయుటకు ఎగిరివెళ్లెను. మోజెల్లీ తూర్పుగా ఫ్రెంచివారు ఫిరంగులను కాల్పుటవల్ల జర్మను సైనికులను తరిమివేసి.

జర్మను ప్రకటన

బర్లిను, డిసెంబరు 25:—

జర్మను విమానములు 24-12-39 తేదీనుండి సంచలనం లేకుండాయున్నవి. బ్రిటిష్ విమానములు నేటి సాయంకాలం హెలిగోలాండు బైటు వద్దకు ఎగిరివెళ్లెను.

లండను, డిసెంబరు 25:—

నిన్న సాయంకాలం 1-30 గంటలకు హెలిగోలాండు బైటువద్దకు బ్రిటిష్ విమానములు వెళ్లెను. కాని యీ విమానములు నిత్యకృత్య విధిగా పోవుచు వచ్చుచున్నవేగాని ఇందులో విశేష మేమియులేదు. వెళ్లిన విమానములన్నియు క్షేమంగా తిరిగివచ్చెను బ్రిటిషు విమానములు జర్మను విమానము లేమియు అడ్డగించలేదు. ఈ విధంగా బ్రిటిషు విమానములు వెళ్లుచు వచ్చుచునుండుట నిత్యకృత్య వ్యవహారమే గనుక దానిని గురించి బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రత్యేక ప్రకటనలను చేయరు.

ప్యారిస్, డిసెంబరు 25:—

మోజెల్లీ మొదలుకొని రైను నదివరకును గత క్రిస్మసు పండుగరాత్రి యంతయును ప్రశాంతంగా గడచినది ఫ్రెంచి పరిహద్దులకును జర్మను పరిహద్దులకును మధ్యనున్న పోరాటంలేకు భూమిలో మాత్రము ఒకటి రెండు పహారాదళములు మాత్రము అదృష్టమైన మనుషులో తిరుగుచుండెను. మబ్బులు ఎక్కువగా నుండుటవల్లను ముందు మాపు మంచులో బాగా కన్పించక పోవుటవల్లను విమానసంచలనం అంతగాలేదు.

రాజుగారి సోదరుడు

ప్యారిసు, డిసెంబరు 25:—

రాజుగారి సోదరుడు గ్లస్టరు ప్రభువు పశ్చిమరంగంలో నున్నాడు. పటాలములోని సైనికోద్యోగులందరూ కలిసి భోజనంచేసే భోజనకూటమునకు చేరుటకు దట్టమైన మంచు ఆవరించుటవల్ల వీలులేకపోయెను. అందువల్ల ఇచటి బ్రిటిష్ సేనల సేనాధిపతియగు గోర్టు ప్రభువును గ్లస్టరు ప్రభువును కలిసి ఫ్రాన్సులో బ్రిటిషు సేనలు మకాము చేసియున్న ప్రాంతంలో ఒకానొక గ్రామంలోని హోటలులో జనులు ఎవ్వరూ లేని ఒకమారుమూలగదిలో క్రిస్మసు విందు భోజనము వారగించిరి.

అచటి బ్రిటిషు వైమానికదళములోని సైనికులు బక్షిపిల్లలతో కలిసి ఖుషాలుగా విందారగించిరి.

బ్రిటిషు సైనికులు మంచుగడ్డల నలిలోనే క్రిస్మసు పండుగను గడపిరి.

బ్రిటిషు నౌకాదళ శాఖామండలి క్రిస్మసు సందేశము

లండను, డిసెంబరు 25:—

బ్రిటిష్ నౌకాదళశాఖా మండలి యీ క్రింది రీతిగా క్రిస్మసుసందేశమును ప్రకటించెనట.

యుద్ధారంభంలో సముద్రమీద పోరాటం ఎంతపట్టుదలతో సాగింపబడెనో అంత పట్టుదలతోనే యీ క్రిస్మసుపండుగదినములలో కూడా సాగింపబడవలెను. నావలమీద మారుప్రాంతాలలో ఉండేవారు తమ బంధుజనులతోకలిసి యింటివద్ద పండుగదినమునుగడపుటకుపీలుండకు. ఇటువంటి సౌఖ్యములను విడవాడి కష్టములకోర్చి బ్రిటిషు నౌకలను నడిపించుచున్న బ్రిటిషు ఆఫీసర్లకందరకును యీనౌకాదళ పరిపాలక వర్గము కృతజ్ఞతాబద్ధమైయున్నది. రాబోవు సంవత్సరమును సముద్రమీద జరిగే యుద్ధమునందు శత్రువుతో సంఘర్షణభాగ్యము మీలో కొందరికి కలుగవచ్చును. అట్టివారికి విజయము కలుగవలెనని కోరుచున్నాము.

సంగీత కాలక్షేపం

లండను, డిసెంబరు 25:—

గ్రీసీఫీల్డ్సు అను నొక పాటకురాలు తలవని తలంపుగా పశ్చిమరంగంలోని బ్రిటిష్ వైమానిక దళము తాలూకు సైనికులు క్రిస్మసునిందును ఆరగించుచున్నట్టి భోజనమందిరములోనికి వచ్చెను. ఆ శాలయంతయును అందంగా అలంకరింపబడెను. అచట వందలకొలది వైమానికులు సమావేశమై యుండిరి. గ్రీసీఫీల్డ్సు అను నామె ఆకస్మికంగా ఆ శాలలోకి రాగానే అచటివారందరును హర్షధ్వనులు చేసిరి. ఆమె గొప్ప పాటకురాలు ఆమె పెక్కు కీర్తనలను పాడెను. అటుపిమ్మట ఆమె అచట సైనికమకాములచెంతనున్న ఒక సినిమాహాలులోనికి పోయెను. పాతకాలపు సమరకీర్తనలను అచటివారందరూ కలిసి సంకీర్తనముచేసిరి. చివరకు క్రిస్మసుకోల్సు (క్రీస్తు జయంతి గీతములను) వారందరూ ఆమెతో కలిసి పాడిరి.

డివెలరాగారి శాంతిప్రబోధం

లండను, డిశంబరు 26:—

అయిర్లండునుండి అమెరికాకు రేడియోలో ప్రసంగించుచు డివెలరాగా రిట్లుచెప్పిరి:—

అమెరికా సంయుక్తరాష్ట్రములన్ను అయిర్లండున్ను యుద్ధంలోచేరిన రాజ్యములుకావు. కాని యుద్ధంలో కష్టనష్టములకు పాల్పడుచున్న వారియెడల తమసానుభూతిని తెలియజేయుచున్నవి. యుద్ధంలో ఉభయపక్షములవారును అలసి విసిగి వేసారి పోయినపిమ్మట సమాధాన సమాలోచనచేయకతప్పదు. కాని అంతటి ఘోరజనసంక్షోభము జరుగకపూర్వమే యీవిషయమై ముందుగానే ఆలోచనలు ప్రయత్నములు చేసి అట్టి సంక్షోభమును నివారించుట యుక్తము.

(రూటరు)

నౌకా విఘాతములు

గతవారం పది

బ్రిటనుకన్న జర్మనీకే ఎక్కువ నష్టం

లండను, డిశంబరు 25:—

నౌకాదళమంత్రి కార్యాలయమువారు యిట్లు ప్రకటించుచున్నారు.

గతవారం బ్రిటిషువారి స్టీమరులు పదిమొత్తం 6581 టన్నులవిని, తటస్థరాజ్యాలవి ఎనిమిది 10,884 టన్నులవిన్ని మునిగిపోయినవి.

"ఇన్వెర్గిను" అను (9:41 ట.) బ్రిటిషుస్టీమరు మందుగని తిరిగి కాలిపోయినది. ఈ దినవ తేదీస్థానావలు 16 వ తేది మునిగిపోయినవి. కాని వారు ఆలస్యంగా వచ్చిందు:-

ఫోయినా	నార్వే	1674 ట.
గ్లిటురెజ్జెలు	,,	1568
లిస్టరు	స్వీడను	1362

జర్మనీవారి స్టీమరు "కొలంబసు" ఆత్మవిఘాతంవలన జర్మనీకి 32565 టన్నుల నష్టం కలిగెను బ్రిటిషువారికి తటస్థులకు యీవారంలో నష్టం 17420 టన్నులు. అందుచే జర్మనీకే 15145 టన్నుల ఎక్కువనష్టం కలిగెను. (రూటరు)

రక్షించినవారిని భక్షించుట

లండను, డిశంబరు 25:—

"సోక్రపియా" అను స్టీమరు ఉత్తరసముద్రమునందు టార్పెడోతో మంచివేయబడినపుడు "హాస్పిటల్" అను డేనిషు స్టీమరు అందలి నావికులను రక్షించుటకుయత్నించుచుండగా జలాంతర్గామినుండి రక్షించినచో మిమ్ముకూడ ముంచివేయుదుము" అను పెద్దకేక వినబడెను.

(రూటరు)

హిందూ మహాసభ

బొంబాయి, డిశంబరు 25:—

వి. డి. సవర్కరుగారు, హిందూమహాసభాధ్యక్షులు 60 మంది ప్రతినిధులతోగూడ నేడు సాయంకాలం కలకత్తాకు పయనమయిరి. పలువురువారిని సాగనంపుటకు స్టేషనుకు వచ్చిరి.

(అ. ప్రె.)

తిరిగి మంత్రిపదవులలో చేరుటకు యత్నములు

సుభాష్‌బోసుగారి క్రొత్త ఆరోపణలు

విజయానంతరం గాని ప్రజాప్రతినిధికరిపతుకు వీలు లేదు

కలకత్తా, డిసెంబరు 28:—

ఈవారం "ఫార్వర్డ్‌బ్లాక్" పత్రికలో "అనుసరణీయమైనమార్గం" అను శీర్షికక్రింద కాంగ్రెసు కార్యసంఘమైఖరిని ఖండించుచు సుభాష్ బోసుగారు వ్రాసిన వ్యాస మిక్రింది విధంగా ఉన్నది:—

"సాధారణ జీవితంలోగాని రాజకీయ జీవితములోగాని అనిశ్చయస్థితికంటె ప్రమాదకరమైనది వేరొకటి లేదు. కాంగ్రెసుకార్యసంఘం వారు తమ అనిశ్చయమనస్తత్వమును బయలుపరచక దేశహితముకొరకు ముందు వెనుక లాలోచించుచున్నా మనుచున్నారు. సమర్థనీయమైన నామాంతరము ధరించి పరగు అనిశ్చయతత్వము చాలా అపాయకరము.

జరిగిన సంగతులు

మరతులు కోరకుండ యుద్ధసహాయము చెయ్యవలెనని మహాత్మాగాంధిగారు స్పష్టంగా చెప్పిరి. హరిపుర కాంగ్రెసు తీర్మానమునకు ప్రత్యక్ష విరుద్ధమైనప్పటికిని ఈవైఖరి ఒకరీతిగా నున్నది. కాని, కార్యసంఘం ఇంతవిస్పష్టంగా నుండుట కంగీకరించలేదు. కాంగ్రెసు యుద్ధమున్నదంగానే ఉన్నదను అభిప్రాయం కలిగించు తీర్మానముల మాటున, ఏమిచేయుటకు పాలుపోని తనిశ్చయం లేమిని, మరుగుపరుచుకొన్నది. యుద్ధప్రారంభమైన సెప్టెంబరునెలలో బ్రిటను తనయుద్దాశయములను ప్రకటించవలెననికోరి, అట్లు ప్రకటించువరకు వేచియుండుట ఉత్తమమని ప్రొద్దుపుచ్చినది. చెంపకాయికొట్టినట్లు వైస్రాయి గారిందుకు సమాధానం చెప్పిన తర్వాతనూడె ఇంకను ఆలోచన, ఆలస్యము ఎందుకో బోధపడుటలేదు. వైస్రాయిగారి సమాధానము చాలా ఆశాభంగకరముగా నున్నదని మద్రాసు మాజీ ప్రధాని రాజాజీగారి నాయకత్వమున కాంగ్రెసు కుడిపక్షమువారు ప్రకటించిరి. అంతకుముందు గంపంతో ఆశపెట్టుకొనిరని ఇందుమూలముగా వ్యక్తమగుచున్నది. కలుగగలఫలితము మే మదివరకే ఊహించితిమి గనుక వైస్రాయిగారిసమాధానము మా కాశ్చర్యంగాని ఆశాభంగంకాని కలిగించలేదు.

మంత్రుల రాజీనామా సన్నంకాదు

వైస్రాయి సమాధానంవల్ల విరక్తిగలిగి కాంగ్రెసు మంత్రివర్గములను రాజీనామా ఇయ్యవలెనని కార్యసంఘం శాసించినది. ప్రజలకు హితమును బ్రిటిషు పరిపాలకులకు అహితమును అను వైర్యమును చర్యలు చేయుట మూలంగా గవర్నర్ల ఆగ్రహమునకు సరియై గవర్నర్లే మంత్రివర్గములను డిస్మిస్ చేయు పరిస్థితికి తీసుకొనివచ్చియుండినచో ఎంతగా ప్రజల మెప్పును బడసియుండవచ్చును. కాని అట్లుచేయలేదు. రాజీనామా లిచ్చుటయైనను మంచిదే. కాంగ్రెసులో జీవమున్నదనుటకు నిదర్శనమని సంతోషించితిమి. రాజీనామాలు కార్యారంభసూచక మనుకొన్నమాత్రనే ఆడియాసయైనది. రాజకీయములలో ఉన్నచోట ఉండుట ఎన్నటికిలేదు. పోతే ముందుకుపోవలెను. లేదా వెనుకకు పోవుటే తటస్థించును.

స్వాతంత్ర్య సమరమునకు ప్రజలు సిద్ధముగా లేరనుట ఒకసాకు. ఇంతవరకు వామపక్షనాయకులుగానుండి ఇప్పుడు మహాత్మాగాంధిగారి నాయకత్వమున నొడిగియున్న సెహ్రూగారే ప్రజల సంసిద్ధతను అరికట్టుచున్నారు. నేటి కాంగ్రెసు కార్యసంఘం మహాత్ముని చేతిలో కీలుబొమ్మ. కాని మహాత్ముడు కుడిపక్షంవారికి మాత్రమే నియంతిగాని కాంగ్రెసులోని వామపక్షమునకు గాదు. వామపక్షంవారు, వారిని గ్రుడ్డిగా ఎన్నడును అనుసరించరు. వారు పక్షము వారిమీద కుడిపక్షంవారు నిందలుమోపుచు ప్రకటనలు చేయుట, ప్రజలను స్వాతంత్ర్య ప్రయత్నాన్నాహమునుండి మరల్చుటకే. యుద్ధమురాకముందు స్వాతంత్ర్య ప్రయత్నము ప్రారంభించకుండుటకొక సాకు చెప్పిరి. ప్రజలలో దౌర్జన్యత్వమున్నది గనుక సత్యాగ్రహం ప్రారంభించగానే దౌర్జన్యం ప్రారంభమగునని. యుద్ధం ఆరంభమైన తర్వాత ఇప్పుడింకొక సాకు చెప్పుచున్నారు. హిందూముస్లిం కలహము లేర్పడుటట. ధైర్యముగా నిలిచిపోరిన కాంగ్రెసు వీరు లీరీతిగా పల్కుదురని ఎవ్వరను కొనగలిగిరి?

తిరిగి మంత్రులగుటకు యత్నం

తిరిగి మంత్రిపదవులలో చేరుటకు మంత్రులు రహస్యముగా ప్రయత్నములు చేయుచున్నారని రాష్ట్రములనుండి సమాచారము తెలియుచున్నది.

కుడిపక్షం వారికి అధికారవాంఛ మెండైనది. అధికారం దేశస్వాతంత్ర్య సంపాదనానంతర ఫలితమను నధికారంకాదు. బ్రిటిషు సామ్రాజ్యతత్వంతో రాజీపడి సంపాదికొను అధికారం. వామపక్షంవారితో రాజీపడని కారణం ఇదే. వామపక్షమునకును కుడిపక్షమునకు జరుగుచున్న సంఘర్షణయొక్క అంతరార్థం దీపల ప్రతినిధులకును ధనికుల ప్రతినిధులకును జరుగుచున్న సంఘర్షణ అని చాలామంది గెత్తెయుట లేదు.

ఇప్పుడు కుడిపక్షంవారు ప్రజాప్రతినిధి పరిషత్తు కోరుటతో కాలయాపన చేయుచున్నారు. స్వాతంత్ర్యం సంపాదించిన పిదప రాజ్యాంగం నిర్మించుటకు ప్రజాప్రతినిధి పరిషత్తు ఏర్పడుటకు సాధ్యమగునుగాని బ్రిటిషువారి అనుగ్రహము వలన అది ఏర్పడుటకల్ల. అట్టి పేరుతో బ్రిటిషువారొక పరిషత్తును ఏర్పాటు చేసినను బ్రిగ్లాండులో లాయడ్ జార్జి గారు ఏర్పరిచిన పరిషత్తువలెనే ప్రహసనముగా పరిణమించును.

కుడిపక్షంవారు కార్యాచరణకు గడంగనిచో మనవామపక్షమే అందుకు పూనుకొనును. కుడిపక్షంవారు గడంగినచో అట్టి కార్యాచరణ చౌరీ చౌరా గాంధి ఇర్విను ఒడంబడికవంటి ఉదంతముల మూలముగా అంతము కాకుండ చూతుము. బ్రిటిషువారి పాలనలోలగిన తర్వాత సోషలిస్టు సిద్ధాంతముల నమలు పరచగలము. ఇదే మా ఆశయం.

(యు. ప్రె.)

ఫిన్లాండుయుద్ధం

హెల్సింకీ నగరంమీద రష్యను బాంబులు

ఫిన్లండు సముద్రం ఘనీభవించినది

రష్యను నావలు తిరుగజాలవు

హెల్సింకీ, డిసెంబరు 25:—

ఫిన్లండు తూర్పురంగమందు లాయిమోలావద్ద రష్యనుసేనలు పట్టుబిడక పోరాడుచున్నవి. లీక్సావద్ద ఫిన్లండుసేనలు రష్యాలోనికి ప్రవేశించి పోరాటమును సాగించెను. కుయూలుప్రాంతంవద్ద రష్యనుసేనలను ఫిన్లండుసేనలు హతమార్చెను. మిగిలిన రష్యనుసైనికులు పారిపోయిరి. కోయిపిస్టోవద్దనున్న ఫిన్లండు ఫిరంగిశ్రేణిపై రష్యను సేనలు దండెత్తుటకు ప్రయత్నించి విఫలమైనవి. అచటకు రష్యను యుద్ధనావకూడ వచ్చెను. కొన్ని రష్యనువిమానములు కూడా వచ్చెను. ఫిన్లండు సముద్రం ఘనీభవించి గడ్డకట్టుటవల్ల రష్య నావలు అచట తిరుగజాలకున్నవి.

వందలకొలది రష్యను విమానములు ఫిన్లండు మీదకువచ్చి అనేకప్రదేశములమీద బాంబులను వేసెను.

ఫిన్లండు ముఖ్యపట్టణమగు హెల్సింకీమీదను రెండుమార్లు రష్యను విమానములు దండెత్తివచ్చెను. ఆ నగరంమీద బాంబులు వేయబడినో లేక కరపత్రములు మాత్రమే వేయబడెనో తెలియదు.

పోర్యూ అను నగరం ఫిన్లండు సముద్రతీరమందున్న రేవుపట్టణము. ఆ పట్టణమునుమీద బాంబులు వేయబడుటవల్ల 9 మంది మరణించిరి. హెల్సింకీలోని విమానాశ్రయంమీద బాంబులను వేయుటకు రష్యనులు ప్రయత్నించిరిగాని వారిప్రయత్నం కొనసాగలేదు. ఆ ప్రయత్నంలో 10 రష్యను విమానములు పడగొట్టబడెను. ఒకరష్యనువిమానం హెల్సింకినిమిట్టకుబయట నొకచోట విరిగిపడెను. సుమారు 30రష్యనువిమానములు హెల్సింకినగరంమీద బాంబులనువేయుటకు వచ్చెను. హెల్సింకి నగరంలోనిపిన్నులు క్రిస్మసుపండుగదినమంతయును నేలబొరంగములలోనేదాగి కాలక్షేపముచేసిరి. శత్రువిమానములదాడినుండి ఆత్మరక్షణకొరకై అరీతిగ దాగియుండిరి. రష్యనువిమానములు మరుసటిదినము హెల్సింకినగరమునుబిడి రయిల్వే కూడలిగల రూహీమాకి అను పట్టణముపై బాంబులను వేసెను. ఇతర ముఖ్యమైన రైల్వే స్టేషనుల మీద కూడా బాంబులు వేయబడెను. మూడు రష్యను విమానములు పడగొట్టబడెను.

రష్యను ప్రకటన

మాస్కో, డిశంబరు 25:—

రష్యను ప్రభుత్వ మిట్లు ప్రకటించెనట:—

సాముసార్మీ అను పట్టణము వద్ద రష్యను సేనలు ఫిన్లండు సేనలపై బడి ఫిన్లండును ఓడించి ఫిన్లండు సైనికులు కట్టుదిట్టము చేసికొని యుండిన దుర్గములను పెక్కింటిని రష్యనులు ఆక్రమించిరి. జోలో మాంట్సీ ప్రాంతంలో రెండు ఫిన్లండు పటాలములను రష్యను సేనలు ముట్టడించి పారదోలెను. ఫిన్లండు సైనికులలో చాలమంది ఆ రణరంగమందు హతులైరి (రూటరు.)

ఇండియన్ హిస్టారికల్ రికార్డ్సు కమిషను

న్యూఢిల్లీ, డిసెంబరు 25:—

ఇండియా ప్రభుత్వమువారు యీ క్రిందివారిని వారి పేర్లు కెదురుగా తెలుపబడ్డ తేదీలనుండి ఇండియన్ హిస్టారికల్ రికార్డ్సు కమిషను సభ్యులుగా తిరిగి నియమించిరి

1. ఏ. లెహూరా చంద్రనాగారు డిశం 2. 2. డా॥ రాధాకుముద్ ముకర్జీగారు లక్నో. 3. ఖా॥ బి॥ హాల్వి జఫర్ హుస్సేనుగారు ఆగ్రా 39 అక్టో 17. 4. ఆర్. రామ్బోదాసు ఆక్సఫర్డు. 5. యూబాడిక్ రంగూను. 6. రా॥ సా॥ సి. ఎస్. శ్రీనివాసాచారి అన్నామలై విశ్వవిద్యాలయం. 7. డా॥ వి. ఆర్. భండార్కర్ కలకత్తా. 8. డా॥ జే. సి. ఘోష్ కలకత్తా. 9. హాకీమ్ అబ్దుల్ రహమాన్ ఢక్కా. 10. శ్రీ లాలా సీతారామ్ కొల్లి-హోషి పూర్వాగు 11. రై॥ బి॥ డా॥ యస్. కేసుయాన్ - ఆసాం 12. డా॥ బాలకృష్ణ కొల్హాపూరు. 13. శ్రీ సి. పాండురంగ పిసురు లెంకర్ - నాగపూరు. 14. రా॥ సా॥ సి. హయవదనరావు (బెంగుళూరు) గార్లు 1939 నం 27. 15. డా॥ ఆర్. సి. ముజందార్ ఢక్కా. 16. డా॥ టి. జి. పి. స్పియర్ (ఢిల్లీ) గార్లు 1939 నవం 26. 17. శ్రీ జే. సి. తాలుక్దార్ గారు (ఆగ్రా) 1939 డిశం 3.

విద్యార్థుల యుల్లాస విహారము

చెన్నపురి హిందూ తియాలాజికల్ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు సుమారు రెండువందలమంది గతవారము రామేశ్వరమునకు విహారార్థ మేగియుండిరి. ఏడుదినములు కార్యక్రమ మేర్పరచుకొని డిసెంబరు 17 - తేదీఖున బీచి స్టేషనున బండియెక్కిరి. డాక్టరు తిరుమూర్తిగారి యొక్కయు, తిరుపాలగారి ప్రముఖులయు, బాలుర తల్లిదండ్రులయు నాశీర్వచనము గొనినపిమ్మట జయఘోషములతో బండి బయలుదేరెను.

నాటి సాయంకాలము కృష్ణాచల క్షేత్రమును, మరునాడు పళని క్షేత్రమును గడిపి మూడవనాటికి మధురపురి చేరిరి. అచట మీనాక్షి దేవాలయము దర్శించి తిరుప్పరంకుండ్రము, అళగరు కోవెల దర్శించి శుక్రవార ముదయము ధనుష్కోటియందు సేతుస్నానమును, మధ్యాహ్నము రామేశ్వరము రామలింగస్వామి దర్శన పూజాదికములును ముగించుకొని మఱునాటి సాయంకాలము చెన్నపురి చేరి సప్తదినవిహారము పూర్తిగావించిరి.

ప్రతి మజిలీయందును పాఠములు బాలురకు నుపాధ్యాయులకు సుస్వాగతి మొసగి దేవాలయములందు భగవంతుని దర్శనార్థము వలయు సదుపాయములన్నిటిని కావించియుండిరి. ప్రయాణపు ఖర్చులు దుర్లభ మగునంతటిభవియితో బాలురకు దేవదర్శనము లభ్యమై మనోహరమయ్యెను. విశేషోత్సవ కాలములందు మాత్రమే యుపయోగించెడు వాహనములు ఆభరణములు ప్రదర్శితములైనవి. కనుక ప్రధానోద్దేశ ముల్లాస విహారమైన నిది క్షేత్రయాత్ర గూడ నయ్యెను.

మధురపురియందు ప్రతిదిన ముదయమున జెండా వెసరవేయు కార్యముతో దినకార్య ప్రారంభమగు చుండెను. ఏ తత్సమయములందు పురము ముఖ్యులు వచ్చియుండి బాలురనాశీర్వదించుచుండిరి. అట్టి వేళలందు బాలురెల్లరు నియత స్థానములందు సుశిక్షితులగు పైనికులవలె నిలిచియుండి మధురముగ జాతీయగీతముల పాడుచు చూపఱుల దృష్టి నాకర్షించిరి. ఎల్లరు నైక్యకంఠ్యముగ స్కూలుసంగీత సంఘవిద్యార్థుల నోట్సు సంగీతమును, బడి స్కౌటుల బ్యాండు వాద్యమును వేనోళ్లకొనియాడిరి. మధురలో ఆదివారము రాత్రి ధ్రువచరిత్ర నాటకమును ప్రదర్శింపగా నది యార్థికముగ జయప్రదమగుటయే కాక, కళానైపుణ్యమందును నాటకమే వృత్తిగా గల వారికంటెను పెక్కు విధముల మిన్నలని పొగడుగాంచిరి.

ఇంత మేలిమికిని మూలపురుషులు సాధకాలా ప్రధానోపాధ్యాయులు శ్రీయుతులు కే. రంగస్వామయ్యంగార్లు. వీరు విద్యార్థి వేతరులే పరమావధిగ భావించి తమ యావజ్జీవము వినియోగించుచున్నారు. బాలుర సౌఖ్యమున కవసరములగు సమస్తవిషయములందును కడుశ్రద్ధ వహించి ప్రతి బాలుని జేష్టవిచారించు కొనుచు, బాలునకొకనికైన నసారోగ్యము రానీయక మెలకువ కలిగియుండిరి. వీరి గురుకుల ధర్మాచార్య విధుద మిందుమూలమునే సార్థకమగుచున్నది. వీరింకనిట్టియాత్రల ననేకముల కొనసాగింతురు గాక!

ఈ విహారమున కాద్యంత మొక స్పెషలు బండిని సమకూర్చి పలయుచోట్ల నెల్ల శాపి విద్యార్థుల సౌకర్యముల కే కొఱతయు రానీయక పాంబను బ్రిడ్జిని విద్యార్థులు చూచి యానందించు నిమిత్తము బండిని ధనుష్కోటినుండి రామేశ్వరమునకు పోవునపుడు వంతెనమీదకి నడిపించి సకలవిధముల విహారపరిపూర్తికి తోడ్పడిన దక్షిణ ఇండియా యిరుపదారి యధికారులు లెంతియు ప్రశంసనీయులు, కృతజ్ఞతకు పాత్రులు. వారి యధికారులు లాకస్థిదులు బయలుదేరినదాదిగ తుది వరకు మానవుండి పై విచారణ చేసికొనుచుండిరి విషయము మిక్కిలి ప్రశస్తమైనది. (బ. వి)

ఇండియన్ పైలట్ అప్రెంటిస్ సంఘము: పైలట్ సంఘమువారిచే యేర్పాటుగావింపబడిన 7-వ దక్షిణ ఇండియా గానసభ యాదివారమున రేపు బుధవారము (27-12-39) సాయంత్రము 4-30 గంటలకు గోఖలే హాలులో సంగీతవిద్వాన్ మునిరి సుబ్రహ్మణ్యయ్యర్, మైసూర్ టి చెడుకున్ పిళ్లయి పి బ్లాట్టి ఎణి అయ్యర్ మృదంగ బాయిద్యములతో పాటుకచ్చేరి గావించెదరు.

నేటి ప్రత్తిధర

బొంబాయి, డిసంబరు 25:—

బొంబాయి ప్రత్తి మార్కెటులో నేటి మధ్యాహ్నము 2.40 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బోంబే	ఏప్రిల్-మే	1940	302 8.
ఉప్రా	డిసం-జనవరి	1940	308-8.
,,	మార్చి		288-0-.
బెంగాలు	డిసం-జనవరి	1940	271-0-
,,	మార్చి		220-0-0
బ్రోచ్	(జూలై-ఆగస్టు)		222-0-0

అ. ప్రె.)

దివ్యజ్ఞాన సమాజం

64 వ కన్వెన్షన్ సమావేశం

50 దేశములనుండి అభినందనములు

మదరాసు, డిశంబరు 26:—

దివ్యజ్ఞాన సమాజంయొక్క 64 వ కన్వెన్షన్ ఆదివారం అడయారులో సమావేశమైనది. డాక్టరు జి. యస్. అరండేలుగారు ప్రారంభోపన్యాసము చేసి దివ్యజ్ఞాన సమాజ కేంద్రములన్నిటి నుండి 50 దేశములనుండి అభినందనములు సంపబడెను. ఉపాధ్యక్షులు మంత్రులు ఈ విధి దేశముల పతాకలు లలరింపబడియుండెను లండనులో నున్న సి. జినరాజదాసగారిను చికాగో అధ్యక్షులు సందేశ మంపబడెను.

ఉపాధ్యక్షులు హీరేంద్రనాథ దత్తాగారు ప్రతినిధులకు స్వాగతమొసంగిరి

91 సంవత్సరములుండు సుప్రసిద్ధ సభ్యుడు కార్నెలియస్ కెల్నర్ (ఫిన్‌ల్యాండు) గారికిని, 89 సంవత్సరముల వృద్ధు డోసెఫెబిస్ (లివర్‌పూల్) గారికిని సందేశము లంపబడెను.

దివ్యజ్ఞానమునుగురించి వ్రాయబడెను ఉత్తమ గ్రంథమునకు ఏటేటా సుబ్బారావు బంగారుపతకమొకటి యొసంగబడును. 1939 సంవత్సరమునకు శ్రీ డి. డి. కంగాగారు వ్రాసిన "Where theosophy and scievce meet" అను గ్రంథమునకు ఈబడెను. 1938 సంవత్సరమునకు జోసెఫ్ రాన్సన్ గారువ్రాసిన 'దివ్యజ్ఞానసమాజపు సంక్షిప్తచరిత్ర' అను పుస్తకమున కొసంగబడెను.

పోర్టుల్, సిలోన్ లాంటి దేశములలోని జాతీయ సంఘములు తమ నిబద్ధతలో పైతము దివ్యజ్ఞాన సమాజపట్ల భక్తి చెడిపోయకుండినందులకు గౌరవపరుచుచున్నవి నొసంగితిమని అధ్యక్షులు ప్రకటించిరి.

డాక్టరు మాంటిసోరిగారుకూడ సభకు హాజరయిరి "విద్యావిషయమునందు ప్రపంచములోని శాస్త్రజ్ఞులందరిలోను ఉత్తమోత్తములని చెప్పదగినవారని కొనియాడుచు అరండేలుగారు మాంటిసోరిగారిని అడయారులో నివాస మేర్పరుచుకొనవలసినదిగ కోరిరి.

అధ్యక్షోపన్యాసము

దివ్యజ్ఞాన సమాజము అంతర్జాతీయ మహాసభకు నేడు అడయారులో అధ్యక్షత వహించుచూ డా. అరండేలుగారు తమ అధ్యక్షోపన్యాసమున యిట్లు నుడివిరి.

దివ్యజ్ఞాన సమాజకు లేదేశమునను న్యాయము ధర్మమును పాలించుటకు పోరాడవలెను. దివ్యజ్ఞానసమాజము 64 వ అంతర్జాతీయ మహాసభ యుద్ధపరిస్థితులలో జరుగునని ఎవరు అనుకోలేదు. ప్రపంచ నాగరకతను వినాశం చేయు యిట్టి యుద్ధమును ప్రతిఘటించి న్యాయమును స్వాతంత్ర్యమును కాపాడే బాధ్యత మన సంఘసభ్యుల పవిత్రధర్మమని చెప్పుట అనవసరము.

సిల్లాండు దేశము తనపై జౌర్జన్యముతో దాడి చెడిలిన రష్యాయారిని కడు ధైర్యసాహసములతో పోరాడుచూ ప్రతిఘటించుచున్నారు.

ఫిన్లాండు దేశము తన యీకష్టకాలములో ప్రపంచమున నాగరకత లందరు సహాయ పడవలెనని వేడియున్నది. మానవ సౌభ్రాతృత్వం జీవరాశిన్నిపము గావింపబడియున్నది. ప్రపంచ నాగరకతను, పవిత్ర స్వాతంత్రతను, రక్షించుటకు ప్రతి దేశము సానుభూతితో మక్కువ అభిమానవాత్సల్యతలతోగాక చేతిలతో సహాయపడవలెను, ఈ యుద్ధము జర్మనీకిని స్నేహరాజ్యములకును మధ్యమాత్రమే కాదు. ఇది ధర్మము అధర్మమునకు జరుగుచున్న పోరనవలెను. హిట్లరు యూదులపట్ల అత్యాచారములు జేయుచున్నందుకు ప్రజలాతనిని ఖండించుచున్నారు. మానవులెంతకో తమకాధీనమగు జంతువులను ఎంత హింసించుచుండుటలేదు గనుక మానవజాతివారందరు ధర్మమును కాపాడేయుద్దేశ్యమేర్పరిచి ప్రవర్తించవలెను.

ప్రపంచమున శాంతి నెలకొల్పుటకు ప్రతి దేశమువారు యుద్ధ మంతరింపజేయుటకు పోరాడుచున్న పాల్గొనాలి. యథాశక్తితో సహాయపడియు తోడ్పడవలెనని కోరుచున్నాను. ఇట్టి కార్యము దివ్యజ్ఞానసమాజులకు అత్యంత పవిత్రమైనదని చెప్పుట అనవసరము. న్యాయము స్వాతంత్ర్యము రక్షించుటకు ఎల్లరు యథాశక్తితో పాటుపడవలెనని విన్నవించుచున్నాను.

* * * *

యస్. శ్రీరామ్, శ్రీ బి. యస్. గోకలే, శ్రీ గోహిత్ మెహతాగార్లు జాతీయ లెక్చరర్లుగా నియమింపబడిరి.

మదనపల్లి దివ్యజ్ఞానకళాశాలకు చెందు డా॥ గురుమూర్తిగారు ప్రచురణశాఖాధికారిగా నియమింపబడిరి. ఈ స్కీమునకు పైకము సేకరించుటకు గాను ఒకనిధి ప్రారంభింపబడెను అందుకు అధ్యక్షుడు ఉపాధ్యక్షుడును (శ్రీ హీరేంద్రనాథ దత్తాగారు) చెరి రూ 500 విరాళ మొసగిరి.

దాదాపు 600 పైగా ప్రతినిధులిప్పటికే అడయారుకు వచ్చియున్నారు. ప్రతినిధులు గాక 200 మంది నివాసులు, 300 ఉపాధ్యాయులు, 400 హిందూస్థాన్ బాలభటులు మకాముననున్నారు.

సంపన్న గృహకల్యాణము

విజయనగరము, డిశంబరు 24:—

సుప్రసిద్ధసైన్యులు, శ్రీ గాదె రామయ్యంగారి అభిమానపుత్రిక శ్రీమతి జేనవల్లికిని, విజయనగరం సంస్థానం మేనేజరు శ్రీ అవసరాల జగన్నాథరావు పంతులుగారి పుత్రులు శ్రీరామదాసు పంతులుగారికిని ఈనెల 21 వ తేదీ రాత్రి 9-30 కు శుభలగ్నమందు, మిక్కిలి వైభవముగ వివాహము జరిగెను. (స్వ. వి

దివ్యజ్ఞాన సమాజంయొక్క 64 వ కన్వెన్షన్ ప్రారంభోత్సవం దివ్యజ్ఞాన అధ్యక్షులు శ్రీ జార్జి అరండేలుగారిచే నేడు ఉదయం జరుపబడెను.

ప్రజాప్రతినిధి పరిషత్తు

సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయము

సర్ మారిస్ గవర్నుగారికి ప్రత్యుత్తరము

న్యూఢిల్లీ, డిసెంబరు 25:—

కాశీ హిందూ విశ్వవిద్యాలయ పట్టప్రదాన మహోత్సవ సమయమున సర్ మారిస్ గవర్నుగారు చెప్పినమాటలను విమర్శించుచు ప్రజాప్రతినిధి పరిషత్తుభావములో కొంతమార్పు చేయు విషయము ఆలోచింపదగినదని శ్రీయుత సి. రాజగోపాలాచారిగారు చెప్పిరి. వార్ధాలో జరిగిన వర్కింగ్ కమిటీసభకు వెళ్లి ఆ చారిగారిన్పట్టికి వచ్చిరి. ఆయన యిట్లు చెప్పెను:—

సర్ మారిస్ గవర్నుగారు రెండు విషయములు చెప్పిరి:—(1) చాలమంది చేరిన సభ రాజ్యాంగ విధానమును నిర్మించుటకు తగియుండదని (2) ప్రజాప్రతినిధి పరిషత్తుకు యుక్తులు అనుకూలంగా లేవు. ప్రజాప్రతినిధి పరిషత్తు నేర్పరుచుచు వారు సహాయ నిరాకరణము చేతురని.

మొదటి ఆక్షేపణ విషయములో పరీక్ష ఎన్నికద్వారాగాని సెలెక్టు కమిటీలవలన గాని ఎంతమంది కావలెనో అంతమంది నేనే మనము రాజ్యాంగవిధానమును నిర్మింపవలెనని కోరవచ్చును. ఈ సెలెక్టుకమిటీవారు కొంతమంది ప్రవీణులను కలుపుకొని అంగీకరింపబడిన సిద్ధాంతములను వివరములలో వర్తించునట్లు చేయవచ్చును.

మహమ్మదీయుల ఆక్షేపణలు

మైనారిటీగా నున్నంతకాలము బ్రిటిష్ పాలనక్రిందనే మహమ్మదీయు లుండదలతురని అనగా ఎల్లకాలము బ్రిటిషు పరిపాలనక్రింద నుండదలతురని నేను నమ్మజాలను. మహమ్మదీయులుగూడ స్వతంత్రమగు రాజ్యాంగ విధానమును కోరుచున్నారు అందరు కలిసి కోరినప్పుడు యిచ్చునా జ్యాంగవిధానమునకంటె ఒక్క మహమ్మదీయులు కోరినప్పుడు బ్రిటిషువారు బుద్ధిపూర్వకముగా మంచిరాజ్యాంగని నము నేర్పరుతు రని నేను తలపను. లీగు ప్రజాప్రతినిధిపరిషత్తుసూచనను ప్రతిఘటించుచో లీగు మహమ్మదీయుల ప్రతినిధిసంస్థ యనితలపను. తమక్షేమమును కాపాడవలెననియు తమ భయములు తొలగించు నేర్పాటులు చేయవలెననియుమాత్రము మహమ్మదీయులు కోరదగుదురు. మహమ్మదీయుల ప్రత్యేకహక్కులకు సంబంధించిన విషయములలో మెజారిటీవారి నిర్ణయములు గాక మైనారిటీలనిర్ణయములే పరిగణింపబడునని కాంగ్రెసువారు చెప్పుచున్నారు. ఈ కారణముచేత మహమ్మదీయుల భయములకు కారణము లేదు.

మైనారిటీల క్షేమమునకు భంగము కలుగజేయుటకు ప్రజాప్రతినిధి పరిషత్తు ఉద్దేశింపబడియుండలేదు. ఇరుపక్షముల తీవ్రభావాలకు సమన్వయము చేయుటయందు పార్టీ ప్రతిష్ఠాపనలకు కలిగిన యిబ్బందులను తొలగించుటకును, అందరికిని యిష్టమగునట్లును, అందరిని బంధించునట్లు నిర్ణయములు చేయుటకును అది ఉద్దేశింపబడినది.

అధినివేశముల సామ్యము

దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, కెనడాలో జరిగిన విషయమును సర్ మారిస్‌గ్వయరుగారు ఉదహరించియుండిరి ఈ దేశములయొక్క రాజ్యాంగములు పార్టీ సంస్థలచేత నిర్మాయింపబడియుండలేదు నాయకులనని చెప్పకొను తీవ్రవాదులచేత నిర్మాయింపబడలేదనిగూడ నా నమ్మకము. అధికారపూర్వకముగా వానిలో చేరి రాష్ట్రీయుల ప్రతినిధులు సమావేశపరుపబడిరి. వారు ఆలోచించి దేశమంతటికిని యెట్టి రాజ్యాంగము అవసరమో నిర్ణయించిరి. దేశమునందలి ప్రతివానికి వోటుండుటకంటె రాష్ట్రీయ ప్రభుత్వములు, సంస్థానములు ప్రతినిధుల నెన్నుకొనవలెనని సర్ మారిసుగారి సూచన మైనచో దానిని నేను అర్థము చేసుకొనగలను. ఈ సూచన విచారింపదగినదే. కాని యిట్టిసంస్థ నిర్ణయములను బ్రిటిష్ ప్రభుత్వమువారు అంగీకరింపవలెను. ప్రజాప్రతినిధి పరిషత్తు ద్వారాగాని, రాష్ట్రీయ ప్రభుత్వ ప్రతినిధులు, సంస్థానముల ప్రతినిధులుకలకన్వెన్షను ద్వారాగాని రాజ్యాంగ విధానము నిర్మాయింపబడవలెనని ఆంగ్ల ప్రభుత్వము ఉత్తరువు చేయుచో ముస్లిమ్‌లీగు తోడ్పడ నిరాకరించునని నేనుతలపను. జిన్నాగారు గాని, వారి అనుచరులుగాని సహాయనిరాకరణమునందు నిపుణులని నేను తలపను.

ఒడంబడిక అతుకులబొంతవలెగాక దృఢమైనదిగా నుండవలెనని సర్ మారిస్ గ్వయరుగారు గావించిన సూచన విషయమై ప్రస్తావించుచు ఆచారిగారు యిట్లు చెప్పిరి:—

ఆయన చెప్పినదానిలో క్రొత్త యేమియు లేదు. మిందటినుండియు మనము దానిని విచారించుచుంటిమి. నిజమైన స్వపరిపాలనమందు, అనగా ఆంగ్లపాలకునుండి వెడలిపోయినతరువాత ముఖ్యమైన మైనారిటీల హృదయపూర్వక కంగీకారముతోగాని మనము పరిపాలింపజాలమని మనకు తెలియును. బలవంతముపై యేర్పడిన శాంతి చాల రోజులుండజాలదు. ఇందుకనే మహమ్మదీయుల ప్రత్యేక హక్కులకు సంబంధించిన విషయములలో మహమ్మదీయులమాటయే చెల్లుబడి కావలెనని కాంగ్రెసువారు చెప్పిరి. స్వపరిపాలనమునందు శాంతి హిందువులును, మహమ్మదీయులును హృదయపూర్వకముగా నంగీకరించినగాని యేర్పడదు. మెజారిటీ అభిప్రాయమునకు సంబంధము లేకుండ మహమ్మదీయులు నిర్ణయములు చేసికొనవచ్చునని కాంగ్రెసు చెప్పినందుకు ఎవరో ఆశ్చర్యము తెలిపినప్పుడు నేను చెప్పనదిదియే సర్ మారిస్ గారివంటివారు యిట్టి ఆక్షేపణలు చేతురని యూహించియే కాంగ్రెసువారు ఈ వైఖరినవలంబించిరి.

ఆంగ్లదేశ మందలి బాధ్యతాయుత ప్రభుత్వమును మార్చవలెను సూచనవిషయమై చెప్పుచు రాష్ట్రీయులలో మతముపై నాధారపడు మంత్రివర్గము లుండవలెనని కొన్ని పత్రికలు తీవ్రముగా ప్రచారము చేయుచుండెనని ఆచారిగారు చెప్పిరి. మతముపై మంత్రివర్గము లాధారపడుచో తగాదా లెన్నిటికిని పరిష్కారము కావనియు ప్రతిరాష్ట్రీయులోను ఆంగ్లేయుడేమధ్యవర్తి అవసరమగుననియు ఆయన చెప్పెను. కాంగ్రెసు మంత్రివర్గములో చీలికలు కలుగునని ఈ రెండు సంవత్సరములనుండియు కనుపెట్టుకొనియున్నవారు నిరాశ జెందిరి. గవర్నరులు జోక్యము కలిగించుకొనుస్థితి కల్పించుటకు అట్టివాగు ప్రయత్నములు ఫలించు ఈ కారణముచేతనే ధారతీయులు కానివారికి మతముపై నాధారపడు మంత్రివర్గములు యిష్టముకాని అని హిందువులకు గాని, మహమ్మదీయులకు గాని క్షేమము కావు. మంత్రులు గవర్నరుల చేసులలో కీలుబొమ్మలై యుండవలెనని హిందువులుగాని, మహమ్మదీయులుగాని కోరరని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

* * *

కాంగ్రెస్ కార్యదర్శిసూచనలు

వార్ధా, డిసెంబరు 25:—

ఆచార్యకృపాలనీగారు నిన్న సాయంత్రము రాష్ట్రీయ కాంగ్రెస్ ప్రచారకులరెవరుట ప్రజాప్రతినిధిపరిషత్తుసూర్పి ఉపన్యసించును ఈ పనిని నెన్నుకొనుచిమయమున ప్రతివానికి వోటుండునని, ఇట్లు ఎన్నుకొనబడినవారు పబ్లికమిటీలుగా నేర్పడి రాజ్యాంగ విధానము నేర్పరుతురనియు చెప్పిరి. తరువాత ఆచార్యులు అలహాబాదుకు బయలుదేరివెళ్లిరి. (అ. ప్రె.)

రాయలసీమ సభలు

రాయలసీమమహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి కర్నూలునుండి నేడు 26 వ తేదీ నిట్లు తంతివార్త పంపుచున్నారు:—

రాయలసీమ మహాసభ రాయలసీమ లాయర్ల సభ రాయలసీమ సహకారసభ యీ నెల 29,30 తేదీలలో కర్నూలులో జరుగును.

మహాసభకు బళ్లారి అడ్వొకేటు డి. యస్. హనుమంతరావుగారు, అధ్యక్షులు, కడప సి. యల్. నరసింహారెడ్డిగారు ప్రారంభకులు.

లాయర్లసభకు బళ్ళారి టెల్కొనా భీమారావుగారు అధ్యక్షులు, యం. యల్. ఏ. అబ్దుల్ రహిమాన్‌గారు ఆహ్వాన సంఘాధ్యక్షులు.

సహకార మహాసభకు సి. నారాయణమూర్తిగారు అధ్యక్షులు, ఆర్. సూర్యనారాయణరావుగారు ప్రారంభకులు. రాయలసీమ మహాజనులందరును రా ప్రార్థితులు.

ఆంధ్రవేద ప్రచురణ

రాచూరు జమీందారుగారి భూరివిరాళము

వినయాశ్రమకృషి ప్రశంస

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు తాము ప్రకటింపదలంచిన ఆంధ్రవేదములకగు ఖర్చు విషయములో రాచూరు జమీందారు శ్రీ రాజా యం. వి. హయగ్రీవరావు బహదూరువారు విరాళము నొసంగుచు పంపిన యీ క్రిందిలేఖను మాకు ప్రకటనార్థము పంపిరి:—

'లేఖ'

"ఆంధ్రావని మోదము కొఱకు" ఆంధ్రవాఙ్మయము పరిపూర్ణతనొంద, ఆంధ్రుల జ్ఞానవైరాగ్యములు సర్వతోముఖ వ్యాప్తినొంద, లోకోద్భవమునకు కారణభూతుడైన పరమేశ్వరునుండి నెలువడి, సర్వమానవకోటికి బ్రయోజనబుద్ధిగలుగజేయు ఋగ్యజుస్సామాథర్వవేదంబుల తెనుగు సమేతంబుగా సుబోధకమగు సైలిలో మనవదిని "ఆంధ్రవేదంబులు"గా ఆంధ్రలోకంబునకు లభింపజేయుట బహుకష్టసాధ్యంబు వినయాశ్రమమువారు చలపెట్టిన యీ యుత్కృష్ట కార్యములో కీర్తిశేషులైన మా మాతృదేవతశ్రీ రాజారాజ్యలక్ష్మమ్మగారి జ్ఞాపకార్థమై శుక్ల యజుర్వేదమును ఆంధ్రీకరించి ప్రకటించుటకునై అయ్యేడు వ్యయమును రెండువేల ఐదువందల రూపాయల నిచ్చుటకు సంకల్పించినాము. దయామయుడగు నీశ్వరుడు నిర్విఘ్నముగా దీని నెరవేర్చుగాక.

(సం) శ్రీ రాజామా వెంకటహయగ్రీవరావు బహదూరు జమీందారు 22-12-39

(సమాధానము సం॥ మార్గశిర శుద్ధ పంచమి ఏకాదశి శుక్రవారము 22-12-39. రాచూరు.

వినయాశ్రమం

బెజవాడ పురపాలకసంఘ విరాళం

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:— బెజవాడ పురపాలకసంఘమువారు ఈనెల 8 వ తేదీన చేసినసభలో వినయాశ్రమ సహకారార్థమై రు 100-0-0 లు గారు రూపాయలు మంజూరు చేసినందుకు హృదయపూర్వక వందనము లర్పించుచున్నాము.

ఆంధ్ర దేశములోని ఇరవై పురపాలక సంఘములు వీరిమార్గము ననుసరించి యథాశక్తి సహాయము చేయుదురుగాక —యని కోరుచున్నాము.

స్థానికవార్తలు

రాకపోకలు

మదరాసు, డిశంబరు 24:—

ఎర్. సి. వి. రామనాథరావు పేదుదనులతో నుండివచ్చిరి.

టి. కె. రాజగోపాలనాయుడుగారు రైల్వే ఆపరేటింగ్ డైరెక్టరు పేదుదనాం థిలీవ లిగారు

కలవల కన్నన్ చెట్టి పారితోషికము

విద్యార్థులు సంతోషం

కలవల కన్నన్ చెట్టి పారితోషికాలకు విద్యార్థులు 45 మందన్నీ, 5-రు ఉపాధ్యాయులన్నూ, ఈ నెల 23 తేదీ కంజీవరం వెళ్లి, ఆ దివ్యక్షేత్రమందలి సుప్రసిద్ధప్రదేశములను సాలాగా నదిని సందర్శించి అచటి విద్యార్థులతో ఫుట్‌బాల్ మొదలైన క్రీడలలో గెలుపొంది తిరిగివచ్చిరి. ఈ పర్యటన చాల విజ్ఞానదాయకముగ నుండెను" అని సంయుక్త సంచాలకులు తెలుపుచున్నారు.

తంతి ప్రకటన

1940 జనవరి 1 వ తేదీ నుండి "డి. యల్. టి." తంతివార్తలు యథాప్రకార మరకుల ననుసరించి యీక్రింది స్థానములకు అంగీకరింపబడును. కొనరీద్వీపములు, యేమెన్, స్పానిష్ మొరాక్కో, స్పెయిను, పశ్చిమ ఆఫ్రికాలోని స్పెయినుదేశ భాగములు ఛార్జిప్రతిపదమునకు సాధారణ రేటుకు మూడవ వంతు

డిశంబరు 22 నుండి గ్వాడాలూపుకు తంతివార్తలు సరిగాపోవుటలేదు తంతితీగెల పడుట వల్ల తంతివార్తలకు చాలా ఆలస్యమగుచున్నది.

పారిశ్రామిక ప్రదర్శనశాల

ఎ. రామస్వామి మొదల్యారుగారి ప్రశంస

మదరాసు, డిశంబరు 26:—

మద్రాసు పారిశ్రామిక ప్రదర్శనశాల (సెంట్రలు ఇండస్ట్రియల్ మ్యూజియం)ను నేడు దర్శించి ఇండియా ప్రభుత్వప్రభ్యులైన సర్. ఎ. రామస్వామి మొదల్యారుగారు విజిటర్సు బుక్‌లో ఇట్లు వ్రాసిరి:—

మ్యూజియములో పారిశ్రామిక వస్తువులను పరిశీలించిన తర్వాత మన మద్రాసు రాజధాని వారి పనితనం ఎంత మహత్తరమైనదో గోచరించినది.

డా॥ మాంటెసోరీగారు

దక్షిణ అమెరికాలో పర్యటనం చేయనుండుట

మదరాసు, డిసెంబరు 26:—

అడయారులో విద్యాశిక్షణ మొసగుచున్న డా॥ మెరియా మాంటెసోరీగారిని దక్షిణ అమెరికా దేశములు మెక్సికో, కొలాంబియా, హ్యూబా, వెజులి, చైలులందు యీ వేసవిలో పర్యటనముచేయ ఆహ్వానించియున్నవి. ఈమె పర్యటనము చైలీలో ముగియగా అక్కడ ఆమె ప్రస్తుతము అడయారు నిర్వహించుచున్న విద్యాశిక్షణ తరగతులవలె చైలీ ప్రభుత్వము సాంటియాగో యూనివర్సిటీల యాజమాన్యమున నొక తరగతిని నిర్వహింతురు.

డా॥ మేరీ మాంటెసోరీగారు యికమీదట అడయారును శాశ్వతస్థావరముగా జేసికొనవచ్చును.

మ్యూజిక్ అకాడమీ

27 వ తేది కార్యక్రమము:— సెనేటు భవనమున మధ్యాహ్నము 8-10 నుంచి 5-10 వరకు స్వామినాథపిళ్లై వేణుగానము, కుంభకోణం జగన్నాథ అయ్యరు ఫిడేలు, నాగర్‌కోయిల గణేశయ్యగు మృదంగం

5-15 నుండి రాత్రి 8-15 వరకు శ్రీమతి బాల సరస్వతి బృందంతో భరతనాట్యం.

మధ్యాహ్నం 12 గంటలకు మహాసభ సమావేశం "రాగములు-తానములు"ను గురించి విద్వాన్ కైగరు వరదాచారిగారు ఉపన్యసింతురు. 22 శ్రుతులను కలిగిన క్రొత్తవాద్య మొకటి ప్రదర్శించబడును.

సంగీత ప్రదర్శనము

ప్రాచీన సంగీత గ్రంథములు

మ్యూజిక్ అకాడమీవారిచే నిర్వహింపబడుచున్న సంగీత ప్రదర్శనమునకు రా. బ. కె. వి. రంగస్వామి అయ్యంగారి ఔదార్యంవల్ల తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య విద్యాలయ మునుంచి మరికొన్ని ఉద్గ్రంథములు లభించినవి.

(1) దత్తిల కేశిలీయం.

(2) భరతనాట్యశాస్త్రము కన్నడ లిపిలో వ్యాఖ్యానముతో సహా ఈ గ్రంథము 200 సం॥ల క్రిందటిదిగా తెలియుచున్నది.

(3) తాళ్లపాక వంశంవారి కృతులు కలిగిన 16 రాగిరేకులు. ఈ వంశ పురుషులలో మొదటివారు క్రీస్తు దేవరాయలులూరి తండ్రియగు తులువ నరసింహ అనువారి సమకాలికులు. ఈ కృతులు 200 సంవత్సరముల పూర్వపువి. అధ్యాత్మ సంకీర్తనలు శృంగార సంకీర్తనలు, అష్టమహిషీ కల్యాణం, ఉషా పరిణయం అను రచనలకు సంబంధించినవి.

మద్రాసు రేడియో

(27-12-1939)

మదరాసు 1. (వి. యం. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 నం' చిదంబరంనందు ఆగ్రహారదర్శనంగూర్చి కార్యక్రమం. 8-0 నం. తెలుగువార్తలు. 8-5 నం. తమిళవార్తలు 8-10 నం. నందనార్. 8-50 నం. ఆంగ్ల వార్తలు. 9-0 నం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 నం. శ్రీమతి యం. పద్మావతి 1-30 నం. ఆంగ్ల వార్తలు. 1 35 నం. శాంతివర్ధన (వీణ) 2-0 నం. శ్రీమతి యం. పద్మావతి (గాత్రం) 2-30 నం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 నం. చిదంబరమునుండి ఆగ్రహారదర్శనం బ్రా డ్కాస్ట్. 5-0 నం. కర్నాటక అర్చెస్ట్రా; 5-10 నం. తెలుగువార్తలు 5-15 నం. తమిళ వార్తలు. 5-20 నం. శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులు. (గాత్రం) 6-0 నం. ఆంగ్లవార్తలు 6-5 నం. శ్రీ పల్లవి సంజీవరావు (మురళి) 6-35నం. శ్రీ పాలుపల్లి రామకృష్ణయ్యపంతులు. (గాత్రం) 7-0 నం. పత్రికలు, పత్రికాధారమును గూర్చి శ్రీ టి. వి. విశ్వనాథయ్యగారు తమిళ ప్రసంగం. 7-15 నం. మార్కెట్టుధరలు ప్రకటనలు. 7-20 నం. తెలుగు వార్తలు. 7-35 నం. తమిళ వార్తలు 7-50 నం. చిదంబరంనుండి ఆగ్రహార దర్శనం బ్రాడ్కాస్ట్. 8-0 నం. "ఆనందతాండవము" ఆగ్రహారదర్శనం తమిళనాటిక (శ్రీ వెంకటైవైద్యనాథయ్యగారు, శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యగారు, శ్రీమతి బాలసరస్వతిగారు పాల్గొనగలరు) 9-0 నం. వైనాగూర్చి ప్రసంగం. (శ్రీ జి. వార్థసారథి) 9-15 నం. స్థానికవార్తలు, ప్రకటనలు; 9-20 నం. ఆంగ్లవార్తలు. వి వి. వార్తలు సహా. 9-45 నం. నుండి 10-30 నం. వరకు యూరోపియను సంగీతం. 10-30 నం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం: 4.0 నం. నుండి 9-30 నం. వరకు మదరాసు 1 లో వలె 9-30 నం. శ్రీ పల్లవి సంజీవరావు (మురళి) 10-30 నం. కడపటివార్తలు, ముగింపు.

(28-12-1939)

మదరాసు 1. (వి. యం. యం. 211 మీ. మరియు 31 35 మీటర్లు) ఉదయం: 7-30 నం. నుండి 9-0 నం. వరకు గ్రామఫోను రికార్డులు సంగీతం, వార్తలు. 9-0 నం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 నం. శ్రీ టి. యస్. కృష్ణఅయ్యంగారు (గాత్రం) సాయం: 4-30 నం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 నం. నవ్యకళాపిలిమ్సు ఆర్చెస్ట్రా; 5-10 నం తెలుగు వార్తలు. 5-15 నం. తమిళవార్తలు. 5-20 నం. శ్రీ కుంభకోణం రాజమాణిక్యంపిళ్లై (వీణ) 6-0 నం. ఆంగ్లవార్తలు. 6-5 నం. శ్రీమతి పి. యల్. సుబ్బలక్ష్మి (గాత్రం) 6-45 నం. నవ్యకళాపిలిమ్సు ఆర్చెస్ట్రా; 7-0 నం. ప్రసంగం. 7-15 నం. మార్కెట్టుధరలు ప్రకటనలు. 7-20 నం. తెలుగువార్తలు 7-35 నం. తమిళవార్తలు. 7-50 నం నవ్యకళాపిలిమ్సు ఆర్చెస్ట్రా; 8-0 నం. గుర్కామంగవనాటకం. (మళయాళం) 9-0 నం. ప్రసంగం. 9-15 నం. స్థానికవార్తలు ప్రకటనలు, 9-20 నం. ఆంగ్లమున వార్తలు. 10-30 నం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2 (60 98 మీటర్లు సాయం: 4-0 నం. నుండి 6-5 నం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 నం. నుండి 6-45 నం. వరకు గ్రామోదులవారి కార్యక్రమము. 6-45 నం. నుండి 9-30 నం. వరకు మదరాసు 1 లో వలె 9-30 నం. శ్రీ కుంభకోణం రాజమాణిక్యపిళ్లై (వీణ) 10-30 నం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, డిసెంబరు 26:—

పవరను 1-కి (టోకుధర)		26-12-6
పవరను 1-కి (చిల్లరధర)		26-13-0
మింటుబార్ గోల్డుతులము 1-కి	(రెడి)	41-10-6
" "	(వా)	41-13 0
గోల్డుమూసా తులము 1-కి		41-3 6
సీమవెండి తులము 100-కి	(రెడి)	61 0 0
వెండి "	(వాయి)	60-14-0
వెండితులము 1-కి		0 10-3

వేరుసెనగలు

చెన్నపురి, డిసెంబరు 26 —

కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి		
" క్రొత్తది మెషిన్		30-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి)	పాండుచ్చేరి	
అందు కడలూరు		
కడప, పొద్దుటూరు	రెడి	65-0-0
ఎక్పుపూరు	రెడి రు	65-0-0
టెంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వల		
లాలాంపో		85-0-0
నువ్వులనూనె 59½ పౌనులు తూకం గల డబ్బా వరంగల్ రకము)		7-8-0
ఆముదము	(మిల్ డిలివరీ)	ఎక్పు పెల్లగ
ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది		89-0-0 90-0-0

బల్లారి జిల్లా ఆంధ్రప్రాంతీయ కాంగ్రెసు సంఘము

1. అఖిలభారత ప్రతినిధుల ఎన్నికల నరించి ఆంధ్ర బల్లారిజిల్లాయందు కార్యక్రమము.

ఎన్నికలకు నిలువగోరువారు 31-12-39 లోగా యే కాంగ్రెసు సభ్యుడు మూడుసంవత్సరములు వరుసగా ప్రాథమిక సభ్యులుగా ఉండినట్లు రుజువుపరుచుటకు రాష్ట్రసంఘంనందికు 1-0-0 రుసుము కట్టి ధ్రువపత్రము పొందవలయును ఎన్నికలకు నిర్ణయింపబడినదేదీలు.

(1) నామినేషనులు 1-1-1940 (2) పరిశీలన 2-1-40 (3) ఉపసంహరించుకొనుట 5-1-40
(4) స్థిరజాబితా ప్రకటన 6-1-40
(5) ది 21-1-1940 న ఎన్నికలు.

నియోజకవర్గములు	స్థానములు	వివరం
(1) రాయదుర్గం	1.	
(2) ఆలూరు	2.	(ఎమ్మిగనూరు)
(3) ఆకోని తూర్పు	3.	(ఆదవాని హరివాణ, కడుబూరు)
(4) ఆదోని పశ్చిమము	4.	(కోడ్లి, కౌతాళం, తుంబళం)

2. బల్లారిజిల్లా ఆంధ్రప్రాంతీయ కాంగ్రెసు సంఘము ఆదవాని. ప్రతినిధినియోజకవర్గములయందు పోటీలు

సెంబర్లు-నియమము: -(1) గాయకుర్లు (1) కణేకల్లు పోలింగు ఆఫీసు శ్రీ రుద్రయ్య శెట్టిగార్లు. (2) పులుకుర్తి శ్రీ హనుమంతిరెడ్డి గార్లు

(2) ఆలూరు:—
(1) మలిగవల్లి శ్రీ వీరపరెడ్డిగారు.
(2) హాలహర్వి శ్రీ వంకటేశ్వరరావుగారు.
(3) హుళ్ళకొండి శ్రీ డాలి లక్ష్మణగారు.
(4) రామదుర్గం శ్రీ పైభాని రామరెడ్డిగారు.

(3) ఆదోని తూర్పు:—
(1) కడబూరు శ్రీ కోడ్లి రామన్నగారు.
(2) ఎమ్మిగనూరు శ్రీ N. శ్రీపుర్షప్పగారు.
(3) ఆకోని శ్రీ T. G. తిమ్మయ్యశెట్టిగారు.

(4) ఆదోని పశ్చిమము:—
(1) కవుతాళం శ్రీ డాలి వైద్యనాథంగారు.
(2) పాటలకుంట శ్రీనరుబలక్ష్మన్నగారు.
(3) కోడ్లి శ్రీ కోసయ్యగారు
(4) కుంబళూరు శ్రీ మహాదేవగౌడుగారు.

పి. ఎలిజబెత్ అమ్మ,
ఎన్నికోద్యోగి.

తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘము

రామఘర్ కాంగ్రెస్ మహాసభ ప్రతినిధుల ఎన్నికలు

మచిలీపట్టణము, డిశంబరు 23:—

తూర్పు కృష్ణా జిల్లానుండి రామఘర్ కాంగ్రెసుకు ఈ సంవత్సరము 11 మంది ప్రతినిధులను యీ దిగువ పురాహరింపబడిన ప్రకారం ఎన్నుకోవచ్చును.

తూర్పు నడివాడ తాలూకా నియోజకవర్గము = 2 స్థానములు.

పశ్చిమ నడివాడ తాలూకా నియోజకవర్గము 2 (నడివాడ పట్టణంతోసహా)

దివి తాలూకా నియోజకవర్గము = 3 (నడివాడ పట్టణంతోసహా)

కైకలూరు నియోజకవర్గము 2 = నడివాడ పట్టణంతోసహా)

బందరు నియోజకవర్గము = 2 (పట్టణముతోసహా)

వివరములకు యీ ఆఫీసునకు వ్రాసికొనవలెను. పోలింగు స్టేషను 24 12 39 న ప్రకటించబడును పోలింగుల నిర్ణయములపై అఖిలభారత రాష్ట్రకాంగ్రెస్ వారికి 30 12-39 లోగా చేసికొనవలెను. ఈ దిగువ తేదీలప్రకారం యీ ఎన్నిక కార్యక్రమము నిర్వర్తించబడును. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘమువారిచే ప్రకటింపబడిన ఎన్నికల నిబంధనల ప్రకారము ఎన్నికలు జరుపబడును. దరఖాస్తునిర్ణీత నమూనాలో రెండు రూపాయల రుసుముతో సకాలములో యీ ఆఫీసుకు పంపించబడవలెను.

దరఖాస్తులు దాఖలుచేసికొనుటకు 1-1-1940 తేదీసాయంత్రం 5 గంటలలోగా
పరిశీలనప్రకటన 2-1-1940 తేదీ సాయంత్రం 5 గంటలలోగా
ఉపసంహరించుకొనుటకు 5-1-1940 తేదీ సాయంత్రం 5 గంటలలోగా
స్థిరజాబితాల ప్రకటన 6-1-1940
ఎన్నికలు 21-1-1940
లెక్కపెట్టుట 22-1-1940

దుగ్గిరాల బలరామకృష్ణయ్య
ఎన్నికోద్యోగి.

చక్కెర ధరలు

చెన్నపురి, డిసంబరు 26.—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
స్వదేశి కృష్టలో పంచదార	
బాచా రెడి	36 10-9
ప్యూరిస్ "యస్" షుగర్ బస్తా	36-8-9
మాండేయా ఇండియన్ షుగర్	36-10-9
రిపైండు బ్రిటిష్ చక్కెర	38-0-9

ఉత్కళ కాంగ్రెసుకమిటీ సమావేశము

శ్రీమాన్ పండిత నీలకంఠదాసుగారిపై అవిశ్వాస తీర్మానమోడిపోవుట

ద్వాంద్వ రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ ఏర్పాటు

(స్వకీయవిలేఖరి)

జరంపురం, డిసెంబరు 23:—

ఉత్కళ రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ అత్యవసరసమావేశము నిన్నటిదినము అనగా 22-12-39 తేదీన సమల్ హోటేలులో శ్రీ పండిత నీలకంఠదాసుగారి అధ్యక్షతక్రింద జరిగెను. ప్రస్తుతమున కతిసాలు తీర్మానములన్నియు యిందు తిరిగి గ్రహింపబడెను. 1939-40 సాంవత్సరిక రిపోర్టు సమువలసినదని హరికృష్ణమెహతాబ్ నిత్యానందకరంగా మెచ్చలగవారు కోరిరి గాని సంవత్సరము పూర్తికాలేదని, ఎకౌంటన్సు ఆడిట్ జరుగలేదని, కనుక చదువ నవసరము లేదనిరి.

ఒరిస్సారాష్ట్ర అన్నిప్రాంతములనుండి 128 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరుకాబడిరి. శ్రీమాన్ పండిత నీలకంఠదాసుగారిపైన అవిశ్వాస ఆందోళన తీర్మానము లేనందుటవల్ల తాము అధ్యక్షులవహించుటకు వీలుకాని కారణముచే జగన్నాథమిశ్రాగారు అధ్యక్షతవహించిరి. ఈ సభకు అధ్యక్షతవహించుటను గూర్చి నిపరీయమగు చర్చ జరిగెను. మెహతాబ్ గారిపార్టీగారు తమ తాలూకువారిని అధ్యక్షుడుగా నియమించ ప్రయత్నించిరి. కాని ఓటుకు పెట్టగా అందుకు బహుమంది ప్రతినిధులు జగన్నాథమిశ్రాగారే అధ్యక్షులుగా ఎన్నుకొనిరి.

అవిశ్వాస ఆందోళన తీర్మానము తెచ్చిన మూడు నెలలపర్యంతము సెక్షను 25 కాంగ్రెస్ కాన్స్టిట్యూషన్ ప్రకారము అధ్యక్షులిచ్చిన పట్టికతీర్మానము ఆమోదింపబడకూడదని పండిత గోదావరీష్ మిశ్రా (రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి) గారు తెలియజేసిరి.

మరియు అధ్యక్షులైన జగన్నాథమిశ్రాగారు కూడా కాంగ్రెసు కాన్స్టిట్యూషన్ మరొక సెక్షను ప్రకారము, హాజరయిన సభ్యులలో 2/3వంతు యీతీర్మానమును బలపరచినచోగాని ఆ ఆందోళన ఆమోదింపబడదు అని చెప్పిరి.

మెహతాబ్, నవకృష్ణచౌదరిగారలు కార్యదర్శి స్టేటుమెంటును ఖండిస్తూ తీర్మానమే ది ప్రస్తుత చర్చలో కూంశముకాకపోతేదానినిగూర్చి మాట్లాడవలసిన పనిలేదనిరి. గనుకవారు ఎన్. కె దాసుగారిని సభ నిర్వహించవలసినదిగా కోరిరి వారు కాని యీసలహా ఎవరూ అంగీకరించకపోవుటచేతను, 2/3 వంతు సభ్యులు అసమంజస్యయినదానా హాజరుకానందుకు అవిశ్వాస ఆందోళనా తీర్మానము ఆమోదింపబడలేదు.

గనుక ఆ తీర్మానమునకు అనుకూలులైన 78 మంది సభ్యులు సభనిడిచి రావుబహదూర్ టి పట్టాభిరామయ్య పంతులుగారి యింటివద్ద శ్రీ భువనానందదాసుగారి యాజమాన్యమున సమావేశమై ద్వంద్వరాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ స్థాపించిరి.

ప్రెసిడెంటు:—రాధాకృష్ణ విశ్వాస్ రాయ్ M. L. A. జయపూర్ జాయింటు కార్యదర్శులు:—శ్రీ నవకృష్ణచౌదరి శ్రీమతి మాలతీ చౌదరి.

పోతాధికారి:—విశ్వనాథదాసు (మాజీ ఒరిస్సా ప్రధాని)

సభ్యులు:— మహమ్మద్ హనిఫ్ పండిత్ రఘునాథ మిశ్రా బోధారాండూచె రాజకృష్ణబోస్ మొదలగువారు.

తీర్మానములు:—మొదటి సమావేశములో అధ్యక్షులు గావించిన రూలింగు 19 D రూలింగు ప్రకారము నిలువలేనదనియు, పండిత నీలకంఠదాస్ గారిపై అవిశ్వాస ఆందోళన తీర్మానము యీ సభయొక్క అభిప్రాయమనియు తీర్మానము గావించిరి.

శ్రీ కృష్ణాశ్రమము గుంటూరు

(హరిజన పారిశ్రామిక పాఠశాల)

ఈ పాఠశాలను టి. ప్రకాశంపంతులుగారును, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారును యీ నెల 17, 18 తేదీలలో జూచి యీ క్రింది విధముగా ప్రశంసించిరి:—

"యీ పాఠశాలను అఖిలభారత గ్రామ పారిశ్రామిక సంఘమువారి పద్ధతులతో నడుపబడుటను చూచుటకు నాకు చాలా సంతోషముగా నున్నది. యీ సంస్థయొక్క స్థాపకులు మొదట హరిజనులకు కేవలము పతితోద్ధారకులుగా నుండునట్లు దేవ్వరచినదానిని యిప్పుడు గొప్ప పారిశ్రామిక సంస్థగా నూర్చబడుట చూచుటకు చాల ఆశ్చర్యముగా నున్నది. ఇతరులుగూడ యీ సంస్థయొక్క పద్ధతినే అనుసరించెదరని నే నాశించుచున్నాను. శ్రీ మట్టివెంకట రంగయ్య, గొల్లపూడి సీతారామశాస్త్రిగార్లను యీ సంస్థ జయప్రదముగా నడుపుచున్నందుకు నా అభినందనములు.

కడపజిల్లా పారిశ్రామికాభివృద్ధి

అధికారులసభ తీర్మానములు

("ఆంధ్రపత్రికా" విలేఖరి)

కడప, డిశంబరు 22:—

కడపజిల్లా అధికారులసభ జిల్లాకలెక్టరుగారి కార్యాలయములో జిల్లాకలెక్టరుగారైన శ్రీ టి. కవశంకర్, ఐ. సి. యస్. గారి అధ్యక్షతక్రింద సమావేశమై గ్రామసంఘముల నభివృద్ధి చేయు విషయమై చర్చింపబడెను.

భూమి కొంచమైనను లేని వ్యవసాయకూలీలకు పసులుగల్పించు విషయమై కొంత చర్చ జరిగిన తర్వాత తాటిచెట్లనుండి తయారుచేయు పరిశ్రమ ఈ జిల్లాలోవారుగాని, సరిపడ జిల్లాలవారిగాని ఈజిగెవారు రావందున ఆ పరిశ్రమను ఆపుదలచేయ తీర్మానింపబడెను

బోదగడ్డినుండి కాగితమును తయారుచేయు పరిశ్రమను ప్రోత్సహింప తీర్మానింపబడెను. ఈ జిల్లాలో చేతితో తయారుచేయబడు కాగితములను లోకలుబోర్డువారు కొనునటుల ప్రభుత్వమువారు ఉత్తరువు జేయవలెనని కోరబడెను

స్త్రీలకు సాంఘిక సేవలో శిక్షణయొసగుటకై ఈ యధారువందును ప్రాద్దుటూరువందును రెండు ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించుటకై తీర్మానించుటా అందుకనుకుగ్రహ ప్రభుత్వమువారును రాష్ట్రమును సహకార సంఘమువారును భరింపగోరుచూ తీర్మానింపబడెను.

చీరాల పట్టణ కాంగ్రెసు సంఘము

(ఒకవిలేఖరి)

చీరాల పట్టణకాంగ్రెసుసంఘ కార్యవర్గ సమావేశము 20 వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీయుత మంగళాపురపు దక్షిణామూర్తిగారి అధ్యక్షతను యీక్రింది తీర్మానము గావించెను:—

కాంగ్రెసు మహాసభవారు కోరిన ప్రకారము యుద్ధానంతరము హిందూదేశ విషయములో స్వరాజ్యము లిచ్చు విషయమై బ్రిటిషువారి అభిప్రాయమును వ్యక్తపరుపక పోయినందుకు వైస్రాయిగారి చర్యను యీసభవారు గర్హించుచూ అసందర్భమున కాంగ్రెసు మంత్రివర్గము వారు ప్రస్తుతమున తమ పదవులను త్యజించినందుకు వారి నభినందించుచు సుస్థిరమగు కాంగ్రెసువారు ఆదేశించబోవు కార్యక్రమమును అమలు జరుపుటకు యీసభవారు తమ ఆమోదమును తెలియజేయుచున్నారు.

ప్రస్తుత యుద్ధ పరిస్థితుల దృష్ట్యా అన్నితినుబండారములకు జీవనోపాధికి అవసరమగు వస్త్రములు, నూలు, రంగులకు ధరలు, విపరీతముగా హెచ్చింపబడినందున చాలామంది బీద ప్రజలు నష్టకష్టముల పాలగుచున్నారు. అందువలన రంగులకు, వస్త్రములకు, నూలుకు, అన్నితినుబండారములకు యుద్ధమునకు పూర్వము యున్న ధరలమీద నూటికి 10 రూపాయలు పెంచి అమ్ముడగునట్లు కంట్రోలు చేయవలసినదిగా యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించుచున్నారు.

మహమ్మద్ జిన్నాగారు కాంగ్రెసు ప్రభుత్వములమీదను, కాంగ్రెసు హైకమెండు వారిమీదను చేసిన ఆరోపణలు వల్ల భాయి పటేలుగారు పత్రికలలో చేసిన ప్రకటనను పరించి నిరాధారములని నమ్మి అందుకు వారి అనుమతి తెల్పుచూ సదరు ఆరోపణలు, ప్రకటనను రద్దు చేసుకొనవలసినదని తద్వారా హిందూ మహమ్మదీయ సఖ్యతను బలపరచమనియు సత్వర స్వరాజ్యసిద్ధికి తోడ్పడమనియు జిన్నాగారిని ఈసభవారు కోరుచున్నారు.

చీరాల, కారంచేడు, స్వర్ణగ్రామములు రెండేండ్లు వరదలవల్ల నీటమునిగి ప్రజలయొక్క భూములన్ని నీటమయమై యిండ్లు పైతము ధ్వంసమైనవి. యీవరదలవల్ల నష్టపడుటచే నిస్సు పైతము కట్టుట చాల దుర్భరస్థితిగా నున్నది. అందు నిమిత్తమై ప్రభుత్వము వారిని యీసంవత్సరము నష్టపడ్డ బీద రైతులకు నిస్సు రిమిషను యిస్తూ వచ్చు వర్షాకాలము రాకమునుపే వరదలవల్ల బాధ లేకుండా తగిన బందోబస్తు చేయగలందులకు యీసభవారు కోరుచున్నారు.

చెన్నరాష్ట్రీయ ద్వితీయ భారతీయ వైద్యులసమావేశం

చెన్నరాష్ట్రములోని యల్. యం. యస్ పట్టి భారతీయ వైద్యుల స్వదేశీయ సమావేశం. చిత్రాపేట హైస్కూలులో డిశంబరు 30 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగును. శ్రీ స్వామి వెంకటాచలంచెట్టిగారు అధ్యక్షత వహింతురు.

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-12-0

చిన్నసైజు 5 పలులు ఫ్యాన్సీ. సుందరమైన రకము, నదరము లేక నలచదరము ఖరీదు రు 2/12. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వన్నెగలది రు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలో వున్నమాదిరి లేడీవాచ్ రు 6/0 రాళ్లతోహాల్ రోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/. తపాలఖర్చుప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta.

ఆంధ్ర చెన్నపురి జిల్లాకాంగ్రెసు సంఘము

జిల్లా సంఘసభ్యుల సమావేశము

తి. 24-12-39 వ తేదీన ఆదివారం సాయంకాలము 3 గంటలకు మండల సంఘప్రతినిధుల సమావేశము, జిల్లాసంఘ కార్యాలయము (61 గోవిందప్పనాయుని వీధి)లో శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారి అధ్యక్షతను జరిగి యీ దిగువ తీర్మానములు గావింపబడెను.

తీర్మానములు

1. లోగడ 11-12-39 వ తేదీన తమిళనాడు కాంగ్రెసుకమిటీ కార్యనిర్వాహక వర్గమువారు ఆంధ్రచెన్నపురి జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారి ప్రవాదమును గూర్చి చేసిన తీర్మానముపై 14-12-39 న ఆంధ్రచెన్నపురి జిల్లాకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారు చేసిన తీర్మానము యీ సంఘమువారు యేకగ్రీవముగా ఆమోదించవలెనని.

1. సదరు తమిళనాడు కాంగ్రెసుకమిటీవారు చేసిన తీర్మానమునపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు బాపట్లలో 16-12-39 వ తేదీన చేసిన తీర్మానమునకు యీ కమిటీవారు యేకగ్రీవముగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారిని అభినందించుచున్నారు.

3. చెన్నపురిలో ఆంధ్ర జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులుగా, ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికై శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారు చేయుచున్న కృషికి యీకమిటీవారు సంపూర్ణ ఆమోదమును తెల్పుచూ, వారికృషికి చెన్నపురిపౌరులేగాక యావదాంధ్రదేశములోని ఆంధ్రులున్నూ, ఆంధ్రాభిమానులున్నూ సర్వతోముఖముగా తోడ్పడవలయునని యీ కమిటీవారు కోరుచున్నారు.

4 ఆంధ్రచెన్నపురి జిల్లాకాంగ్రెసు సంఘ కార్యాలయమునకు 169 నెంబరు గల గోవిందప్ప నాయుడువీధిలోని గృహమును నెల 1-కి రూ. 40/- (నలభైరూపాయలు) అద్దెకొప్పున తీసుకొనుటకున్నూ, సదరు కార్యాలయమునకు కావలసిన యితర యేర్పాట్లు చేయుటకున్నూ అధ్యక్షులవారికి అధికారమివ్వడమైనది. లోగడ 14-12-39 న కార్యనిర్వాహకవర్గమువారు తెలిపోను పెట్టుటకు చేసినసూచనను అంగీకరించడమయినది. కార్యాలయమునకు వలసిన సిబ్బందిని నియమించుటకు అధ్యక్షులకు అధికార మివ్వడమైనది.

5. 1940 సం॥ జనవరినెల 9, 10 వ తేదీలలో పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరులో జరుగనున్న 18 వ ఆంధ్రరాష్ట్రీయ మహాసభకు శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారిని అధ్యక్షులుగా యీ కమిటీవారు యేకగ్రీవముగా యెన్నుకొనడమైనది.

సదరు 18 వ ఆంధ్రరాష్ట్రీయ మహాసభ చెన్నపురిలో జరుపవలెని, లోగడ తాత్కాలికముగా యేర్పరచిన సమ్మేళనసంఘమును రద్దుపరచుచూ, సదరు సమ్మేళనసంఘము తరఫున తాత్కాలికాధికారిగారిపేర ఓపెన్ చేసినబ్యాంకు అకౌంటును రద్దుపరచి సదరు సమ్మేళనసంఘము వారు యివ్వవలసిన బాకీలను తీర్చుటకు తీర్మానించడమయినది.

కార్యాలయములో యితరవరకు జరిగిన జమాఖర్చు లెక్కలను ఆమోదింపడమయినది.

పల్నాడుతాలూకా గ్రంథాలయసభ

అధ్యక్షులు శ్రీరణు రామస్వామిచౌదరి

పల్నాడుతాలూకా గ్రంథాలయ మహాసభ పల్నాటి వీరక్షేత్రము కారంపూడి పురమున 18-12-39 తేదీన అఖిలభారత కాంగ్రెసుసంఘ సభ్యులను, నందటూరుల్లో గ్రంథాలయ సంస్థాపకులను అగు శ్రీయుత శ్రీరణు రామస్వామి చౌదరీగారి యధ్యక్షతను జరిగెను. జిల్లాబోర్డు అధ్యక్షులను శ్రీయుత కల్లూరి చంద్రమౌళిగారు సభను ప్రారంభించిరి. సభకు తాలూకాలోనున్న అన్నిగ్రంథాలయములనుండియు ప్రతినిధులు లరుదెంచిరి. సభాధ్యక్షులు, ప్రారంభకులు బాహోత్సాహితి, గ్రంథ నేకరణమును, హిందూదేవాలయములలో గ్రంథాలయ నిర్మాణమును, బాధ్యతగల గ్రంథాలయోద్యమ వ్యాప్తిని, ఆనుషంగిక భారతదేశమున గ్రంథాలయోద్యమమును, వయోజనవిద్యకై గ్రంథాలయముల కర్తవ్యమును గూర్చి యుపన్యసించిరి. తరువాత శ్రీయుతులు కోలచెన్నరామకోటేశ్వరరావు, మంతెన వెంకటరాజుగారు రామకోటయ్యగారు గ్రంథాలయోద్యమమునుగూర్చియు, ప్రస్తుత భారతదేశ స్థితినిగూర్చియు యుపన్యసించిరి. తరువాత తీర్మానములిచ్చి గ్రంథాలయోద్యమవ్యాప్తికి తోడ్పడిన జిల్లాబోర్డువారిని అభినందించుచును, ప్రభుత్వమువారు బిరాళము లివ్వవలెననియు మొదలగు తీర్మానములు జేయబడెను. నూతనతాలూకా గ్రంథాలయ సంఘ మేర్పడెను. (స్వ॥వి.)

19వ ఆంధ్రరాష్ట్ర విశ్వబ్రాహ్మణమహాసభ

శ్రీ కల్లోజి గోపాలకృష్ణమాచారిగారు సభాధ్యక్షతవహించుట

విజయనగరం, డిసెంబరు 24:—

నిన్నటిఉదయం 10 గంటలకు 19వ ఆంధ్రరాష్ట్ర విశ్వబ్రాహ్మణమహాసభ డాబాతోటలో కేవపారాయణతో ప్రారంభమయ్యెను. శ్రీపూసపాటి లక్ష్మీనరసింహరాజు యం. యల్. ఏ. గారు ప్రారంభోపన్యాసము చేయుచు, విశ్వబ్రాహ్మణులు ప్రపంచమునకు ముఖ్యజాతివారనియు, మిక్కిలి కళానిధులగుటను పూర్వవృత్తాంతము చెప్పుచు, ఇప్పటికయినా మాంస్పాహారభక్షణము విసర్జించి శాంతస్వభావుతో, మూఢనమ్మకమును కాంగ్రెసును బలపరచి, తమ మనోభావములు ఈడేరునట్లు కృషిచేయవలె ననిరి.

పిమ్మట ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ కాశారామమూర్తిగారు సభ్యుల నాహ్వానించుచు ఉపన్యసించిరి. అందు తమసంఘము శిల్పాభివృద్ధి కెటులకోడ్పడగలదో వివరించుచు, వాగ్దాన విద్యా విధానమును ప్రశంసించిరి.

పిమ్మట సభాధ్యక్షులు శ్రీ కల్లోజి గోపాలకృష్ణమాచారిగారుపన్యసించిరి. కళోన్నతియును గూర్చియు, తమ కిలష్టములు కళలకు దోడ్పడు పనులగూర్చియు నంగు లెల్పిరి. (స్వ॥వి.)



పండ్లను శుభ్రపరచే వస్తువు క్రొత్తరకం కోల్‌గేట్సులో నున్నది

ఈ దేశమందు పదిలో 9 మందికి నోటిదుర్గంధము కలదని ఋజువుచేయబడినది. తెలియకనే నీవు నీమిత్రులను, బంధువులను కష్టపెట్టి వ్యాపారమందు, సంఘమునందు నష్టపడుదున్నావని స్మరించుకుంటివా?

నోటిదుర్గంధమును పోగొట్టుటకొనవచ్చునా. కోల్‌గేట్సు సరుగు-సంస్థసందులలోనికి పోయి క్రిములను చంపి నోటిదుర్గంధమును తొలగించుచున్నది. అది దంతములను తెలుపుచేసి, చిగుళ్లను గట్టిపరచి, నోటిదుర్గంధమును పోగొట్టుచున్నది.

ట్యూబులూపయోగించి, డబ్బాలోనికి నీ వేలతోనే కోల్‌గేట్ పద్ధతి ననుసరించి పండ్లను తోముకొనుము.

కోల్‌గేట్ టూత్ పౌడరు అ. 8/-
కోల్‌గేట్ రిబ్బన్ డెంటల్ క్రీం
రెండింతలు సైజు అ. 14/-
మామూలు సైజు అ. 8/-
చిన్నదిరుగు సైజు అ. 4/-

DOUBLE SIZE As. 14
REGULAR SIZE As. 8
MEDIUM SIZE As. 4

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ డిశంబరు 26 తేది మంగళవారము

ఆంధ్రపత్రికలో
మీ ప్రకటనలను ప్రచురించి
వ్యాపారమును వెంపొందించుకొనుడు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావసరము

అనంతపురం జిల్లా రాజకీయసభా తీర్మానములు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభను ప్రారంభించుట

(స్వకీయ విలేఖరి)

అనంతపురము, డిసెంబరు 2:—

పదియవ అనంతపురం జిల్లా రాజకీయసమావేశము ఈనెల 23, 24 వ తేదీలయందు కల్యాణదుర్గం తాలూకా గంగవరము గ్రామములో జయప్రదముగా జరిగెను. సభ మామూలు నత్రిక మించి పల్లెలో జరుగుటయు మండలవాసియు, యువకుడును నగు శ్రీ యస్. సంజీవరెడ్డిగారి యధ్యక్షతను జరుగుటయు విశేషము. సభా ప్రారంభోత్సవము శ్రీ. అయ్యదేవర కాళేశ్వరరావుగారు గావించుట కంగీకరించియుండిరి గాని అనివార్యముగా వారు రాలేకపోవుటచే ఆ కార్యమును శ్రీ గోపాలరెడ్డిగారే గావించిరి.

గంగవరము పల్లెటూరయినను, ప్రజలతో డాబుటుతో అభ్యుదయసంఘమువారు ప్రతినిధులకు ప్రేక్షకులకు తగిన ఆవాసములను భోజనవసతులను బహుచక్కగా ఏర్పాటు చేసియుండిరి సమావేశస్థలము రామస్వామి ఆలయమువద్ద విశాలమగు డేరా వేయబడియుండెను. గ్రామ మంతయు పచ్చతోరణములు, జాతీయ పతాకములు, స్వాగతవాక్యములతోను చక్కగ అలంకరింపబడియుండెను. ప్రేక్షకులకు, ప్రతినిధులకు స్త్రీలకు ప్రత్యేకస్థలము నిర్మాయింపబడియుండెను ఈయేర్పాట్లకై ఆహ్వానసంఘాధ్యక్షుడగు శ్రీ కృష్ణమూర్తిగారి కృషి ప్రశంసనీయము. సమావేశమునకు జిల్లా అన్నితాలూకాల నుండియు డెలిగేట్లును, మండల కాంగ్రెసు, జిలాబోర్డుసభ్యులును, కల్యాణదుర్గం తాలూకా రాయితులు సుమారు వేయిమందియు వచ్చియుండిరి. గ్రామ మంతయు ఉత్సాహముతో నిండియుండెను.

29 వ తేదీ సాయంకాలము అనంతపురము నుండి శ్రీయుతులు బెజ్ గోపాలరెడ్డిగారును, జి॥ భీ॥ అధ్యక్షుడగు ఎ. రాయప్పగారును, శాసనసభ్యులగు కల్లూరు సుబ్బరావు, యం. వారాయుడురావు, ఆర్. వెంకటనాయుడుగార్లును జి॥ కాంగ్రెసు అధ్యక్షుడు పి. రామాచార్యులుగారును, సమావేశాధ్యక్షులగు యస్. సంజీవరెడ్డిగారును, జి. బి. ఉపాధ్యక్షులగు జి. వెంకటరెడ్డిగారును, కె. యస్. రాఘవాచార్యులు, బి. యస్. శర్మ, హట్టి శంకరరావు మొదలగు పెద్దలంతా ప్రత్యేక మోటారులలో వెళ్లిరి. గ్రామమువద్ద ఆహ్వాన సంఘమువారు స్వాగత మర్పించి బ్యాండు మేళములతో పాఠశాలలో ఏర్పాటు చేసియుండిన బసలకు మెరవణితో తీసికొని వెళ్ళిరి.

రాత్రి భోజనానంతరము విషయనిర్ణయసభ జరిగెను. డెలిగేట్లున్ను, జిల్లా కాంగ్రెసు సభ్యులును వర్షలో పాల్గొని ప్రకృత రాజకీయ స్థితులను గురించి ప్రతిపాదింపబడిన తీర్మానములపై చర్చించి మహాసభకు చిత్తుతీర్మానములు తయారు చేసిరి.

నిన్న ఉదయం ప్రభాతవేళలోనే శ్రీ ఐ. సదాశివన్ గారి నాయకత్వమున ఐచ్ఛిక సేవకులును గ్రామ ప్రజలను ఊరంతయు జాతీయ గీతములతో ప్రభాతభేరి జరిపిరి. పిమ్మట ఎనిమిది గంటలప్పుడు మేళతాళములతో బసల నుండి నాయకులందరు పతాకోత్సవము జరుగుటకు వెళ్లిరి. సభాస్థలమునకు ముందు మైదానము శుభ్రము చేయబడి రంగవల్లులతో అలంకరింపబడియుండెను. మధ్య, శీతవము ప్రతిష్ఠింపబడియుండెను. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పతాకోత్క్రమణ మొనర్చుచు ఇట్లుపన్యసించిరి.

పతాకోత్సవము

"నన్ను కార్యమునకు నియమించి అభిమానించినందుకు ఆహ్వానసంఘమువారికి కృతజ్ఞుడను. ఇతర దేశములవారు దౌర్జన్యపద్ధతుల నవలంబించి దేశాక్రమణలు చేయుచుండగా మన ఉద్యమము సత్యాహింసలపై నాధారపడియున్నది. మన ఉద్యమము సత్యాహింసలపై నాధారపడియున్నది. మనకు ఒక్కరిమీద ద్వేషములేదు. మనపారతంత్ర్యమును, దారిద్ర్యమును, అనారోగ్యమును బాపుకొనుటకై మన ఉద్యమము ఉద్దేశింపబడినది. ఈ ఉద్యమమంతియు ఈ పతాకం క్రిందనే జరుగుచున్నది. అందులో ఎందరో మహాజనులు త్యాగమొనర్చి జయిలుకు నడచినారు. ఈ పతాకముక్రిందనే రెండున్నర సంవత్సరములు ఎనిమిది రాష్ట్రముల ప్రభుత్వములు ప్రజారంజకముగ నాగినవి ప్రభుత్వపాలన వదలుకొని బయటికి వచ్చినప్పుడుగూడ ఈ పతాకము క్రిందనే పని చేయుచున్న ఎట్టిత్యాగమునకైనా సిద్ధపడినాము. మన దేశమున వేర్పడాలనుకొనియున్న వీరికడకును బాగుట్టుటకై మొదటి మెట్టురాట్నము ఈ పతాకముపై అలంకరింపబడినది. కాని ఇతరదేశీయులు వాణిజ్య, సామ్రాజ్యసూనకవిస్తారములను తమకేతనములపై నుంచెదరు. కాన, పతాకము దారిద్ర్యరిచ్చిన్న పతాకము. దీనిని నుపరించి దేశములో దారిద్ర్యమును బాపుకొనవలెనని ప్రార్థిస్తున్నాను. అందలి త్రిరంగముల వెనుక భావములను మనసున నిడికొని మెలగవలెనని కోరుచున్నాను" అని జాతీయ పతాకము నెగురవేసిరి.

తర్వాత నాయకులు ప్రేక్షకులందరును సభామందిరమున సమావేశమై వందేమాతర ప్రార్థనగీతము సుస్వరముగా పాడబడిన తర్వాత ఆహ్వాన సంఘాధ్యక్షుడగు శ్రీ. కరణం కృష్ణమూర్తిగారు స్వాగతోపన్యాసమును చదివిరి. అది నిన్నటిపత్రికలో ప్రచురింపబడినది.

సభా ప్రారంభకులుగా ఎన్నుకొనబడియుండిన శ్రీ. అయ్యదేవర కాళేశ్వరరావుగారు రానందున ప్రారంభోత్సవమును గూడ శ్రీ గోపాలరెడ్డిగారే గావించవలసినదిగా కోరుటచే వారే ఆకార్యమును నెరవేర్చిరి. మహాసభను ప్రారంభించుచు ఇట్లు ఉపన్యసించిరి

ప్రారంభోపన్యాసము

"తలవని తలంపుగ ఈభాగ్యము నాకు చేకూరినది. ఈజిల్లావారి నాకు ఎక్కువ అభిమానం గలదు. ఇచ్చట ఉత్సాహము ఎక్కువగ కనుబడుచున్నది. గడచిన సారి నేను ఇచ్చటికి వచ్చియుండినప్పుడు మద్యనిషేధము కావలెనని కోరియుంటిరి. మీరు ఈ సభలో అట్టితీర్మానమును గావింపరుగాక యని కోరుచున్నాను. క్రొత్తసమ్మతులు వసూలు చేయబడుచున్నవి గనుక యే ప్రభుత్వమున్నను మద్య నిషేధ కార్యక్రమము జరుపవలసియుండును. జనవరినెల మధ్యలో రాష్ట్రఆదాయ వ్యయపట్టీలను ప్రభుత్వమువారు రూపొందించుదురు. కనుక అంతలోపలనే మీరు మీ స్థానికసంస్థలలో తీర్మానించియు, ప్రజాసమూహములలో ప్రత్యేక తీర్మానములు గావించియు ప్రబలమగు ఆంధ్రోద్యమ జరిపి మీ కోరికను చెల్లజేయవలసియున్నది.

కాంగ్రెసువారు ప్రభుత్వమును వహించి పాలించిన రెండు సంవత్సరములలో దేశమున కొంత సౌభాగ్యము కలిగినది. అది ఆరిపోకుండా చూడవలసిన బాధ్యత మనలోనున్నది. ఏకాంతరమో కాంగ్రెసు సభ్యులై ఖద్దరును ధరించుచున్నారు. కాంగ్రెసు కమిటీలు, మంత్రులూ, ప్రచారము చేసియు నూటికొక్కరైనా సభ్యులు గాకుండు శోచనీయమగు సంగతి ఒక్కపావలా చెల్లించి సభ్యులు గాకున్నచో మనము స్వాతంత్ర్యమున కెంతిదూరముంటిమో గమనించవలెను విప్లవమనగా రక్తపాతమే గాదు. త్వరగా ఏకీభావము నడచినను విప్లవమనియే భావించవలెను అట్టివన్నియో సంభవించినవి. పురాతనాచారము లెన్నియో హరిజనోద్ధరణ కార్యక్రమములో దేవాలయప్రవేశముతో పోగొట్టబడి వారి సాంఘికస్థితి బాగుపడుటకు ప్రయత్నింపబడెను. జమీందారీరైతుల హీనస్థితి గమనించి కాంగ్రెసు గవర్నమెంటు ఆ అన్యాయముల తొలగించుటకు పూనుకొనిరి. మీ జిల్లా రైతులకు ఆ బాధ తెలియదు గాని ఆరైతులు గనుపరచిన ఉత్సాహము గమనించినచో ఈ ప్రయత్నముయొక్క మహత్తరమును నూహింపగలరు. ఇంతి రైతులందరిని బాధించునదిబుణభారము. ప్రభుత్వఅందనామేరకే అది 250 కోట్లని లెక్కించియుండగా నిజమునకింకను అదనముగానే యుండును. రైతు అప్పును మోసుకొనియే జన్మించుచుండగా వారి జీవితి మెట్లు సుఖవంతముగా నుండగలదు? జస్టిస్ పార్టీ మంత్రివర్గము రైతులకు మేలుచేయుటకు పాటుపడుచుంటిమని ప్రకటించుకొనిరేగాని ఈ బుణపరిష్కారమును చేయజాలకపోయిరి. 1931 లో ధరలు పడిపోయినవి గాని అప్పటినుండియు వారు ఈ ప్రయత్నమునకు పూనుకొనక కాలహరణ మొనర్చిరి. కాని కాంగ్రెసుప్రభుత్వం వచ్చుటతోడనే ప్రభుత్వ దృష్టి ప్రప్రథమమున రైతుబుణవిమోచనమునకు మరల చేతనైనంత సాయము చేసిరి. ఇటువంటి కార్యములింకా ఎన్నియో చేయవలసియున్నవి. చట్టములో అనేకలోపములుండుటవలన దీతములు తగ్గింపలేకపోతిమి. పాలనానుభవము లేకున్నను, ఈసంకెళ్ల మధ్యమండి జాతిమతభేదములు పాటింపక వారింతి మాత్రము చేయుగలిగినందుకు సంతోషించవలెను. రాజీనామాలిచ్చుట తప్పుగాతలచకూడదు.

ఈనాడు మంత్రివర్గముల రాజీనామాలు ప్రపంచదృష్టి నాకర్షించినవి. మనకోరికలు సైతికముగానున్నవని ఒప్పుకొనకతప్పదు. ప్రజలు మూడ తిమిరోల్లాసిచ్చుటలో తృప్తిపడక ఎక్కువ త్యాగమునకు సిద్ధపడవలెను. మూడుకోట్ల జనసంఖ్యగల పోలెండు ప్రజలస్వాతంత్ర్యరక్షణకై దినదినమూ కోటానుకోట్ల ద్రవ్యము వ్యయపరచి యుద్ధము సాగించుచున్న లిథువేనియా ముప్పదిమూడుకోట్ల ప్రజలు స్వాతంత్ర్యమునకై పర్యవహింపలనమనుసరించి పోరుచున్నను వారిమనసున కాక్షకుండుట ఎంతచోద్యమో గమనించవలసియున్నది. ఇండియా వినహా బ్రిటిషుసామ్రాజ్యము అల్పము. ఇంతమందిప్రజలు గలదేశముతో సంప్రదించకనే యుద్ధములోదిగినారు యుద్ధాలయములను ప్రకటించి అది వారికును అన్వయింపజేసి స్వాతంత్ర్యమును ప్రకటించమని కోరగా జాని కెన్నియో అడ్డములు చెప్పుచున్నారు. మతి సామరస్యము లేదనెదరు. మైనారిటీ సమస్య పరిష్కరింపవలెనని చెప్పుదురు. ఈసమస్యలన్నియు స్వాతంత్ర్య సంపాదనముతో ప్రజాప్రభుత్వస్థాపనతో పరిష్కరింపబడ గలదేగాని వాటిని సాధుగాచూపుట సమంజసముగాలేదు. మైనారిటీలసమస్య తీవ్రముగా యోచించవలెనుగాని సులభముగా విడుపబజాలినదిగాదు.

ప్రజలందరు మహాత్ముడు తెలిపినటు నిరాటంక కార్యక్రమమునకు పూనుకొని శుద్ధగ విస్తరణము, మతిసామరస్యముగ గట్టిగనుట, పరిశ్రమల పెంపొందించుట, హరిజన ఉద్ధరణ ఇత్యాది కార్యములను పూనుకొని వారివారాయకత్వమున నడచుటకు సర్వసిద్ధులుగా నుండవలయునని ప్రార్థించుచున్నాను" అని సుమారు గంటన్నర సేపు ప్రబోధించిరి.

తర్వాత సభాధ్యక్షులగు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, హర్షధ్వనులమధ్య తమ అధ్యక్షోపన్యాసము నొసగిరి. (ఆయనపన్యాసము నిన్న ప్రచురించితిమి).

డాక్టరు పట్టాభి, అనంతశయం, కాళేశ్వరరావు మొదలగు పెద్దలు సభ జయప్రదముగా జరుగునట్లు కోరుచు పంపిన ఆశీస్సులు సుబ్బరావుగారు చదివిరి. అనంతరము అధ్యక్షులు మండలములో ప్రజాసేవ చేసి కీర్తిశేషులైన శ్రీయుతులు గట్టు వెంకటరమణప్ప, ఓబన్న, కొండిదల మల్లప్ప, టి. శివశంకరంపిళ్లై, గార్లదిన్న రామేశ్వరరావుగార్ల మరణములకు సభ వారిసంతాపము తెలుపుచు వారల ఆత్మశాంతికై పరమేశ్వరుని ప్రార్థించవలసినదిగా ఉపపాదించగా అందరును మర్యాదగా లేచి తీర్మానమామోదించిరి.

అంతటితో సభ విరమింపబడెను. భోజనానంతరం విషయనిర్ణయసభవారు ఆంధ్రరాష్ట్ర విషయ తీర్మానమును చర్చించిరి.

మధ్యాహ్నం శ్రీ గోపాలరెడ్డిగారును, శ్రీ ఎ. రాయప్ప, ఆర్. వెంకటనాయుడుగార్లు శ్రీ ప్రకాశంపంతులుగారిని కలుసుకొనుటకై సంతకల్లునకు వెళ్లిరి.

మరల మూడు గంటలకు సమావేశము జరిగి తీర్మానములు గావింపబడెను. ముఖ్యముగా ఆంధ్రరాష్ట్రవిభజన అవసరమనునదియు, బోసు, వారిమేక్ మొదలగు వారిపై అంకుశ తొలగించు అఖిల భారత కాంగ్రెసుసంఘమువారిని కోరు తీర్మానములు ఆమోదింపబడెను. ఈ మండలములో మద్యనిషేధము వచ్చేసంవత్సరమే పెట్టవలెనని తీర్మానింపబడెను. రాజకీయ పరిస్థితులను గురించి శ్రీ విశ్వంగారు రూపొందించిన తీర్మానమును సుబ్బరావుగారు బలపరిచిరి. ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. భారత కాంగ్రెసు సంఘమువారి యుద్ధతీర్మానమునకు ప్రభుత్వమువారు మూకీభావము వహించియుండుట గమనించి గాంధిగారి నాయకత్వమున నిర్మాణకార్యక్రమము జరుపుచు స్వాతంత్ర్య పోరాటమునకు సర్వసిద్ధముగా నుండవలెనని అందలి సారాంశము. సభానంతరమున ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ కె. కృష్ణమూర్తిగారు తమఆహ్వానము లందుకొని చలి బాగుకును, యాసపోకర్యములు లేకయుండినను ఓర్చుకొనవచ్చిన సభికులకు తమ కృతజ్ఞతి వెల్లడించుచు, అడిగినతోడనే విరాళము లొసగి తమ వసతులొనగూర్చుటకు తోడ్పడిన గ్రామీణులకును, కష్టపడి పనిచేసిన వాలంటియర్లకును వందనసమర్పణ మొనరించిరి.

రాత్రి భోజనానంతరం అందరునూ వారివారి గ్రామములకు వెళ్లిపోయిరి.

భారతీయ రాజనీతిశాస్త్ర మహాసభ

లాహోరులో జనవరి 2 వ తేదీ

లాహోరు, డిశంబరు 25:—

భారతీయ రాజనీతి శాస్త్రజ్ఞుల మహాసభ లాహోరులో జనవరి 2 నుండి 4 వ తేదీ వరకు జరుగును. గవర్నరుగారు ప్రారంభోత్సవం జరిపెదరు. డా. పి. ఎన్. బెనర్జీగారు అధ్యక్షత వహించెదరు. వివిధ విశ్వవిద్యాలయముల ప్రతినిధులు వచ్చెదరు. రాజనీతిశాస్త్రమువ మార్పులు, ఇటీవల రాష్ట్రప్రభుత్వముల మార్పులు గూర్చి చర్చలు జరుగును. (అ. ప్రె.)

పండిత నెహూర్రాగారు

లాహోరు, డిశంబరు 25:—

పండిత జవహరిలాలు నెహ్రూగారు, 31 వ తేదీన అమృతసరునకు అ. భా. హిందూస్థానీ బాలధటుల సమావేశమునకు వచ్చెదరు. 31 వ తేదీ లాహోరువత్తురు. వారికాక నమస్కరించి రాష్ట్రకాంగ్రెసు సంఘమువారు కొంతప్రచార కార్యక్రమము నేర్పాటుచేసిరి రెండు నగరాలలో రెండురోజులు రెండు బహిరంగ సభలు జరుగును. (అ. ప్రె.)

జిన్నాగారి 64 వ జన్మదినము

ముస్లిముల అభినందనము

(అ. ప్రె. స్పెషలు)

బొంబాయి, డిశంబరు 25:—

జనాబు యం. ఏ. జిన్నాసాహెబుగారి 64 వ జన్మదినోత్సవము బొంబాయి రాష్ట్రి ముస్లింలీగువారే జరుపబడినది. లీగు ఆధ్వర్యమున ఇవాళ సాయంత్రం జరిగిన గొప్పసభలో వారి నాయకత్వము వారి వైదగ్ధ్యము ప్రశంసింపబడినవి.

సభాధ్యక్షుడు యం. ఎ. జిన్నాగారు (బొంబాయి అసెంబ్లీ ముస్లింలీగుపార్టీ ఉపనాయకుడు) జిన్నాగారి కృషివల్ల ముస్లిములు ఈ దేశంలో నుద్ధరింపదగిన శక్తిగలవారయిరని తెలిపిరి. జిన్నాగారి జీవితమునందలి ముఖ్యఘట్టములను తెలిపి యం. ఎ. జిన్నాగారిట్లనిరి:—"మనము ఒకమాటానుగాని మాట్వినిగాని మన నాయకుడుగా అంగీకరించలేదు. ముస్లిములను రాజకీయమోక్షమార్గమున తీసికొని పోగలరని మనము నమ్ముచున్నాము గాబట్టి మలబారు హిల్లులోని బారిస్టరును మన నాయకుడుగా అంగీకరించినాము."

నేషనలుగార్డుల సందేశము

పాట్నా, డిసెంబరు 25:—

ముస్లిం నేషనలుగార్డులు జిన్నాగారికి తంతి మూలమున అభినందనములు పంపిరి. వారు దీర్ఘాయుష్మంతులగ నుండుగాకయని యందు ప్రార్థింపబడెను.

జిన్నాగారి జన్మదినపు సందర్భమున ఇవాళ మధ్యాహ్నం సభ ఏర్పాటుచేయబడెను. జిన్నాగారిని కోరుయూసుకొని అనుదరిస్తే ముస్లిములకు మోక్షం కలుగుతుందని నవాబ్జాదా లియాకతు అలీఖానుగారు పలికిరి. లక్నో ఒడంబడికను సాధించిన వీరిలో ఒకరైన జిన్నాగారు ఇప్పుడు కాంగ్రెసుకు లీగుకు సమాధానము కుదర్చలేనందుకు తప్పు కాంగ్రెసు వైఖరిమాండుది. వారిప్పుడు రామరాజ్యము గురించి కలగనుచున్నారు అనిలియాకతు అలీఖానుగారనిరి. సత్యనిరతి, ఓర్పు, పట్టుదల, నిష్కాపట్యము జిన్నాగారి గుణములనిరి. జిన్నాగారు దీర్ఘాయుష్మంతులగ నుందురు గాక యను ప్రార్థనతో సభ ముగిసెను.

జిన్నాగారికి తివాసీ పై ప్రీతి

బొంబాయి, డిశంబరు 25:—

జిన్నాగారి 64 వ జన్మదినోత్సవ సందర్భమున ఆయనకు ఆశీక అభినందన తంతి వార్తలు ఇండియా అంతటనుండి, విదేశములనుండి వచ్చాయి. ఆయన ఈ దినము ఇంట్లో నెమ్మదిగా గడిపారు. అనేకమంది మిత్రులు వచ్చి స్వయంగా అభినందనములిచ్చారు.

తన్నుచూడవచ్చిన పత్రికాప్రతినిధులతో మాట్లాడుచూ, జిన్నాగారిట్లనిరి:—"నా ఆభిరుచియా? నాకు తివాసీలంటే అమితప్రీతి ఖర్చియను తివాసీలంటే నాకు ప్రేమ ఒకమంచి తివాసీచూస్తే నేను వట్టలేను. నాకు ఎంతిడబ్బు కసాలగా నున్నను, నేను దానిని కొంటాను"

రాజకీయములగురించి వ్యాఖ్య

దేశంలోని రాజకీయ వ్యవహారముల గురించి వ్యాఖ్యాన మొనర్చుటకు జిన్నాగారు నిరాకరించుచూ, ఇట్లు పలికారు:—

"ఫెడరల్ విధానము తాత్కాలికంగా ఆపబడినదని విన్నవాడు నాజీవితములో చాలా గొప్పదినముగా నుండినది. అది పూర్తిగా పూడ్చిపెట్టబడినదనినింటే ఆ దినము ఇంకా గొప్పదిగా నుండగలదు."

విమోచన దినపాలనము జయప్రదంగా జరిగినందుకు ఆయన తృప్తి తెలిపెను.

"పత్రికలలో వార్తలువినాకువచ్చిన పైచేటు ఉత్తరములు, తంతులు బట్టి ఇండియా అంతట విమోచనము అతి జయప్రదముగా శాంతంగా క్రమశిక్షణతో జరుపబడినది, ఒక గొప్పసంఘటనందుండవలసిన తత్వముప్రకారము జరుపుబడినది. అని నేను సంతోషిస్తున్నాను. దాని విశిష్టతను గమనింపక తప్పదు. ముఖ్యంగా, ఇతర అల్పసంఖ్యాకులు, వారి నాయకులు, కాంగ్రెసేతర హిందువులుకూడా చేరి మనలను బలపరచుటవల్ల ముస్లింలీగు అందరిపట్ల కలిగియున్న న్యాయధర్మవైఖరి స్పష్టంగా రుజువుపరుస్తూన్నది. ఇండియా భవిష్యన్నిర్మాణమునకు బాధ్యులైనవారు ఈ ప్రదర్శన పాఠమును మరచి పోకుందురుగాకయని నేను ఆశించుచున్నాను."

జిన్నా దినమును పాలించుటకు బొంబాయి రాష్ట్రి ముస్లిం లీగు అనేక సభలను ఇవాళరాత్రి ఏర్పాటుచేసినది.

అలహాబాదుసభ

అలహాబాదు, డిశంబరు 25:—

నగర ముస్లింలీగు అధ్యక్షుడగు ఇవాళ సాయంత్రము జిన్నాగారి జన్మదినోత్సవమును పాలించుటకు సభ జరిగినది. జిన్నాగారినిఅభినందించును, వారికి దీర్ఘాయుష్మన్తు కోరుచు తీర్మానము ఏకగ్రీవంగా అంగీకరింపబడినది.

ధరల హెచ్చుదల

నిరోధించుట రైతులకపకారం

ప్రభుత్వమునకు భారతవర్తకమండలి ఫెడరేషను విజ్ఞప్తి

దళారీలలాభాశను నిరోధించవచ్చు

బొంబాయి, డిసెంబరు 26:—

"రైతు పండించు ముఖ్యమైనపంటల ధరలు హెచ్చకుండ నిరోధించుట, భూమిమీద బతుకువారును, నిస్సహాయులును, నోరులేనివారును నైన కోట్లమంది రైతులు తమకష్టమునకు తగిన ప్రతిఫలం పొందకుండ నిరోధించుటే" యనునభిప్రాయమును వ్యక్తీకరించు భారతీయవర్తక పారిశ్రామికమండలి ఫెడరేషనువారు ఇండియా ప్రభుత్వవర్తకశాఖ కార్యదర్శికి ఒక లేఖ వ్రాసినారు. ఆలేఖలో ఇట్లున్నది:—

"వస్తువులకొనువారి కష్టనష్టములను విచారించుట సముచితమేగాని అట్టివిచారణలో భూమి పండించు రైతుయొక్క కష్టనిష్ఠురములను ప్రభుత్వంవారు మరిచిపోరులేమో అను శంకచేత, ధరలను శాసించువిషయమై ఒకనిర్ణయమునకు వచ్చి రాష్ట్రి ప్రభుత్వములకు తాఖీదులు పంపకముందు, ఇండియా ప్రభుత్వంవారి కిందివిషయములు జ్ఞాపకముంచుకొని శ్రద్ధగా విచారించవలెనని విజ్ఞాపించుట అవశ్యకమగుచున్నది:—

గత యుద్ధసమయమునవలె, ఈదేశములోను, ఇతర దేశములలోను అమితలాభాశతో ధరలు పెంచుటయు, తన్మూలముగా జీవన వ్యయము విపరీతముగా పెరుగుటయు జరుగవచ్చునని వస్తువులు కొనువారు భయపడుటలో ఆశ్చర్యమేమియు లేదు వస్తువులు కొనువారి కష్టములపట్ల నిర్లక్ష్యముతో ధరలు పెంచి అమితలాభాశతో ప్రవర్తించుటకును, న్యాయమైన లాభము సంపాదించుటకును మధ్యనున్నభేదమును చాలామంది గుర్తించుటలేదు. అట్లు గుర్తించక ప్రభుత్వంవారును ప్రవర్తించి రైతుల కపకారమొనరించరాదు.

దళారీల లాభాశ

పంట రైతుదగ్గర నుండి కొని అనుభవించు వతనికి చేరులోగా అనేకదళారీలు అనగా మధ్యవర్తులు చేతులనుండ పోవలసియున్నది. వారు కొను వెల కంటె చాలాఎక్కువవెలకు అమ్ముట అమితలాభాశమని పిలువబడును. అట్లు జరుగకుండ తగినచర్యలు తీసుకొనుటకు మాశేలిధమైన అభ్యంతరమును లేదు.

ధరలనిర్ణయం—రైతుకునష్టం

కాని ధర ఇంతకంటె ఎక్కువగా ఉండకూడదని నిర్ణయించి, రయితుయొక్క లాభాశకాశమును పరిమితిపరచుటమాత్రము సంభావ్యం కాదు. ఏలననగా 1929 నుండి వెనుకొన్న ఆర్థిక గుస్థితిమూలముగా ధరలు విపరీతముగా క్షీణరయితులు ఈ పది సంవత్సరములుగా అనుభవించిన కష్టము లిన్నియన్ని కావు. ఈ ఆర్థికదుస్థితి వలన, ముఖ్యమైన పంటలను ముడిజరుగు, ముడిప్రత్తి, గోధుమ మొదలైనవి, వీటివెల సరుకునకు తగ్గిపోయెను. ఈ ఆర్థికదుస్థితినుండి ఇతర దేశములు 1933-34లో కోలుకొని 1937లో యథాపూర్వస్థితికి రాగలిగినను ఇండియా దేశములోని రైతులస్థితిలోమాత్ర మింతవరకును ఎట్టి ఆశాజనకమైన మార్పును కలుగలేదు రైతుయొక్క ఆదాయమును తద్వారా అతని కొనుగోలు శక్తిని ఏవిధముగ వృద్ధిపొందించవలెననుట చాల పెద్దసమస్య యయ్యెను. ఇటీవల యుద్ధము వచ్చుట మూలముగా ముడివస్తువుల కొనుగోలుకు ఆత్రము హెచ్చయ్యెను. మంచి విక్రయావకాశము అనుకొని విధంగా సంప్రాప్తమైనది హెచ్చుధరలకు అమ్మి ఇన్నిఏళ్లు వచ్చిన నష్టమును కొంతమైనను భర్తీ చేసుకొను వీలు కనబడినది. యుద్ధము ప్రారంభమైన మూడు నెలలవుండియే కొంచెము గిట్టుబాటైన ధర లభించు చున్నది. యుద్ధమూలముగా హెచ్చిన ధరలకన్న, ఆర్థిక దుస్థితి కెలకొనుటకు ముందుసంవత్సరములలో అనగా 1928-29 లో ధరలింకను హెచ్చుగానుండెనన్న సంగతిని ప్రభుత్వం వారు మరచిపోరాదు. కాబట్టి ఇప్పటికైనను రైతుల ఆర్థిక దుస్థితికి ముందున్నంతి ధరను పొందగల్గుటలేదు. కనుక యుద్ధపు గిరాకీమూలముగా కలుగుచున్న ధరల హెచ్చుదలను అడ్డుపెట్టకుండ పాగనిచ్చి రైతు తన పూర్వనష్టమును భర్తీచేసుకొని వ్యవసాయమునందు సుస్థిరపరచుటను కల్పించుట విశేషము.

ఎరువులను ప్రోత్సహించవలెను

హెచ్చుధరలు విరకొలముండుట, సంభవము కారు గనుక హెచ్చుధరలున్న సమయము నసే ఈదేశపు పంటలు విదేశములకు కొనుమతియగుటకు ప్రభుత్వంవారు సకలావకాశములు కల్పించి ప్రోత్సాహము చేసినగాని రయితుకు పరిపూర్ణమగు లాభము కలుగదు.

గతం మరచిపోండి భవిష్యత్తుకు తయారుకండు

హుమాయూను కబీరుగారి విజ్ఞప్తి

వైస్రాయిగారి కర్తవ్యము

కలకత్తా, డిశంబరు 25:—

"హిందువులును, ముస్లిములును అతిగా ప్రవర్తించిన సందర్భములు అప్పుడప్పుడు ఉండినవి. కాని వీటినిగురించి పోస్టు మార్టెము ఎంతమాత్రము ఎంతమాత్రము అవసరము లేదు. కాని ఆలాంటివి ఇకముందు జరుగకుండా మార్గాలు అన్వేషించాలి." అని హుమాయూను కబీరు, యం యల్. సి. గారు ఒక ప్రకటనచేశారు.

ఇంగ్లాండుకు, ఇండియాకు మధ్య మంచిభావము లుండవలెనని వైస్రాయిగారు కోరినట్లయితే హిందువులు, ముస్లిములు ఏకమత్యంలో, మైత్రితో నివసించి కలసి పనిచేసి ఇండియా గురించి ఆలోచించేవారి సహకారము వైస్రాయి విధానమును ఏర్పాటు చేయుచున్నారని కబీరుగారు వైస్రాయిగారిని కోరుచున్నారు.

కబీరుగారు ఇట్లనుచున్నారు:—

"గతమును క్షమించి మరచిపోవలెనని సర్ సికందరు హయత్ ఖానుగారు చేసిన విజ్ఞప్తిని సద్బుద్ధిగల భారతీయులందరు బలపరుతారు. హిందువులు ముస్లిములు అప్పుడప్పుడు అతిగా ప్రవర్తించిన సందర్భములు కలవుగాని వాటిని గురించి పోస్టుమార్టెము జరుపుట ఏమాత్ర అవసరం లేదు. గాని ఇకముందు అలాంటివి జరుగకుండా మార్గం ఆలోచించాలి. ఇండియాకు బ్రిటనుకు భవిష్యత్సంబంధమును నిర్ణయించుటకు ప్రాతిపదికగా సాంఘికసమస్యను పరిష్కరించవలెనని తమకు చాలా ఆదుర్దాగా నున్నట్లు వైస్రాయిగారు పలుమారు పల్కియున్నారు. ప్రతివారును పరిపూర్ణంగా ఏకాభిప్రాయము కలిగియుండవలెనని అనుకొనుట జరుగదని ఆయన ఈవరకు నుడివియుండెను. అలాంటి ఏకాభిప్రాయము ఉండాలని ప్రయత్నించినచో, అది సదుద్దేశంతో చేసినదా అన్న సందేహం కలుగకలదు. జిన్నాగారి విమోచన దినమునే దానివిషయంలోను, రాయలుకమిషను కావాలని ఆయన కోరుటలోను ఆయన ముస్లిముల అభిప్రాయం తెలుపుటలేదని నిన్నే, ముస్లిములలోను ముఖ్యభాగములు జిన్నాగారిని నిరాకరించిరనిన్నీ వైస్రాయిగారు ఈ విధముగ నుడివియుండుదురు. ఇండియాకు బ్రిటనుకు మధ్యల సంబంధసమస్యలను పరిష్కరించుటకు ఆలోచనపడి, ఊహించుచున్న సందేహాలు, అనుమానము, భయము స్వేచ్ఛలకు బదులు మంచి భావములను కల్పించుటకుపయోగపడినవైస్రాయి చిత్తగించి గతమును జ్ఞాపకముంచుకొనవలసిన పని లేదన్నిత్తుగో ప్రభువుగారు వాంఛించుచో, వారు మన విధానమును, ముస్లిములు హిందువులు ఏకమత్యంతో మైత్రితో జీవించి పనిచేసి ఇండియా గురించి ఆలోచించేవారి సహకారముపై ఆధారపడినచి, ఇండియాయొక్కయు, ప్రపంచముయొక్కయు అభివృద్ధికి అడ్డంగా తమ స్వలాభమును, పంచితలాభములను ఎదుటుపెట్టే అభివృద్ధినిరోధకులను లెక్కచేయకూడదు." (అ. ప్రె.)

అఖిలభారత కాయస్థ మహిళా సభ

అలహాబాదులో జరుగుట

అలహాబాదు, డిశంబరు 26:—

అఖిలభారత కాయస్థ మహాసభ జుబిలీ ఉత్సవముల సందర్భమున ప్రథమఅఖిలభారత కాయస్థ మహిళా మహాసభ జరిగెను. గోరఖ్‌పూర్‌లో గౌరవ మేజిస్ట్రేటు శ్రీమతి రాధాప్యారీ మనుర్‌గారు అధ్యక్షతవహించిరి. సంఘములోనున్న దురాచారములను రూపుమాపవలసినదని ఆమెగారు తమ అధ్యక్షోపన్యాసమునందు పల్కిరి. అనేక తీర్మానములు చేయబడినవి. ముఖ్య తీర్మానము కన్యసంఘముయొక్క ఆర్థికస్థితికి సంబంధించియుండెను.

సహకార, ఇతర పారిశ్రామికవిద్యప్రారంభించి నిరుద్యోగ స్త్రీలకు ఇండ్లలో తగు చేతిపనులు కల్పించవలెనని కోరబడినది. ఈ తీర్మానమును ఆచరణలో నుంచుటకు మార్గము లన్వేషించుటకు ఒక ఉపసంఘము నియమింపబడెను.

ప్రభుత్వంవారుగాని ప్రజలుగాని, తమ కష్టములను నోరుపెట్టుచు చెప్పువారి కి గమనించుచున్నారుగాని నోరు వాయి లేని రైతుల ఇబ్బందులను గ్రహించుటలేదు. గత పదిఏళ్లలోను రైతు పడరానిపాట్లుపడినను రాష్ట్రప్రభుత్వములు గాని ఇండియా ప్రభుత్వంగాని ఏవిధముగాను అతని కష్టములు కొదవలేదు. కాని ఇటీవల ధరలు హెచ్చుగానే తమ ఇబ్బందులను కొంతంతలు చేసి చెప్పుకొను వాక్శక్తి గలవారు ధరలు తగ్గుటకు చర్యతీసుకొ